VISALAANDHRA Phone 6376

Regd No. H. 203

విశాలాంధ్ర

702440

సంపుటి 16, సంచిక 232] విజయవాడ 15—11—1966 మంగళవారం [6 పేజీలు 10 పై

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	రు. 38 00	రు. 45 00
ఆరు మాసాలు	19 00	22 50
మూడు మాసాలు	9 75	11 25
ఒక మాసం	3 25	3 75

బెంగాల్ దేశంలో అగ్రగణ్యంగా 1932 నుండి అభిమానింప బడుతున్నవి

ఆంధ్ర ప్రదేశానికి పాత ఏజెంట్లు

జి.ఎ.పరశురాం అండ్ కో. 'బెంగాల్ హౌస్' నైలోఫర్ హోటల్ రోడ్, లకిడికాపూల్, హైదరాబాద్-4.

"వియత్నాంనుండి విదేశీ సైన్యాలు తక్షణం వైదొలగాలి"

అది జరిగినప్పుడే జెనీవా ఒప్పందం అమలు సాధ్యమని ప్రపంచ యుద్ధ వ్యతిరేక మహాసభలో శ్రీ కృష్ణమీనన్ ఉద్ఘాటన

ఆసియాలో మరో యుద్ధకూటమి స్థాపనకు అమెరికా కొనసాగిస్తున్న ప్రయత్నంపై సోవియట్ ప్రతినిధి హెచ్చరిక

(విశాలాంధ్ర విలేకరి)

న్యూఢిల్లీ, నవంబరు 13

అమెరికా తన పైశాచిక దమనకాండతో వియత్నాం ప్రజల్ని లొంగదీయజాలదు. వారు అజేయులు. విదేశ సైన్యాలు వుండగా జెనీవా ఒప్పందంమేరకు వియత్నాం సమస్యకు పరిష్కారం లభించదు" అని శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడిక్కడ ప్రారంభమైన అంతర్జాతీయ యుద్ధవ్యతిరేక మహాసభకు అధ్యక్షత వహిస్తూ స్పష్టం చేశారు.

యుద్ధాలకు వ్యతిరేకంగా, సైనిక కూటాలకు అణ్వస్త్రాలను వలసవాదానికి వ్యతిరేకంగా ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని సమీకరించేటందుకోసం ఉద్దేశించిన యీ మహాసభ నేడిక్కడ విజ్ఞానభవనంలో ప్రారంభమైంది. నాలుగురోజులపాటు జరుగనున్న యీ సభలో 60 దేశాలనుండి వచ్చిన 250 మంది ప్రతినిధులు పాల్గొంటున్నారు.

శ్రీమతి అరుణా అసఫ్‌అలీ అధ్యక్షతన ఏర్పడిన ఒక విస్తృత సన్నాహక సంఘం ఆధ్వర్యాన యీమహాసభజరుగుతున్నది. ప్రపంచశాంతిసమితితోపాటు, ప్రపంచశాంతి కోసం కృషి చేస్తున్న అనేక అంతర్జాతీయ సంస్థలు కలిసి ఉమ్మడిగా యీ మహాసభను నిర్వహిస్తున్నవి.

మహాసభ నేటి ప్రారంభ సమావేశం సుమారు నాలుగు గంటలపాటు జరిగింది.

వియత్నాంపై అమెరికా విమాన దాడులనూ, రొడీషియాలో మైనారిటీ శ్వేతజాతి పరిపాలనపట్ల బ్రిటన్ ఉదాసీన విధానాన్ని, ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో నయావలసవాదాన్ని విమర్శిస్తూ, వాటికి వ్యతిరేకంగా ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని సమీకరించడం అవసరమని వక్తలు చెప్పారు.

"ప్రపంచ శాంతికి చిచ్చుపెట్టుతున్న సంఘర్షణల్లో అత్యంత ప్రమాదకరమైంది వియత్నాం సమస్య అని వారు చెప్పారు. ఈ సమస్య ప్రపంచానికి మరో యుద్ధ ప్రమాదం తెచ్చి పెడుతున్నదని చెప్పారు. వియత్నామ్‌పై అమెరికా తన బాంబు దాడులను విరమింపవాలనీ, అమెరికా సైన్యాలు వైదొలగాలనీ, దక్షిణ వియత్నామ్ జాతీయ విముక్తి సంఘటనకు గుర్తింపు యివ్వబడాలనీ వారు డిమాండు చేశారు.

శ్రీ మీనన్ ప్రసంగం

ఈనాడు ప్రపంచప్రజ లందరి మనస్సుల్ని ఆకట్టుకునివున్న సమస్య వియత్నాం అని శ్రీ కృష్ణ మీనన్ తమ ప్రసంగంలో చెప్పారు. వియత్నాం ప్రజలు నిరాయుధులు: లేకా వారు సాయుధులే అనుకున్నా, తమమీద విరుచుకుపడిన అమెరికాతో పోల్చితే వారికున్న ఆయుధ సంపత్తి అతి స్వల్పం. వారు తమ దేశ భవిష్యత్తును తమ యిష్టం వచ్చిన విధంగా తీర్చిదిద్దుకోవాలనే అభిలాషతో పోరాడుతున్నారు. అని ఆయన వివరించారు.

అమెరికా జోక్యం

వియత్నాం అంతరంగిక వ్యవహారంలో అమెరికా జోక్యం కల్పించుకుంటున్నది. అయితే వియత్నాం ప్రజలు లొంగిపోవడం కల్ల. అమెరికా తన పాశవికశక్తిని ఎంతగా ప్రయోగించినా అది జరగదు. విదేశీ బలగాలు వైదొలిగినప్పుడే. జెనీవా ఒప్పందాన్ని అనుసరించి ఆ సమస్యకు పరిష్కారం లభిస్తుంది. అని ఆయన స్పష్టం చేశారు.

సోవియట్ ప్రతినిధి హెచ్చరిక

మహాసభలో పాల్గొంటున్న సోవియట్ ప్రతినిధివర్గం నాయకుడు అకాడమిషియన్ చెలిసెవ్ ప్రసంగిస్తూ, వియత్నాంలో అమెరికా బర్బరత్వం మరో ప్రపంచ యుద్ధ ప్రమాదం తెచ్చిపెడుతున్నది అని హెచ్చరించారు.

ఆసియాలో సంఘర్షణలకు ప్రధాన కారణం వియత్నాంపై అమెరికా దుర్మార్గమే అని ఆయన చెప్పారు.

అమెరికన్ పాలకులు తాము తయారు చేసుకున్న అత్యంత ప్రమాదకరమైన మారణాయుధాలను, విషక్రిమి ఆయుధాల వంటి వాటిని వియత్నాంలో ప్రయోగించి చూస్తున్నారు అని ఆయన అన్నారు.

అమెరికా దుర్మార్గమును త్రిప్పికొట్టేందుకు అవసరమైన సహాయ మంతటినీ

(మిగతా 5 వ పేజీలో)

శ్రీ రాజశేఖరరెడ్డి ప్రభృతుల బెయిల్ పిటిషన్ విచారణ

15 న సబ్ డివిజనల్ మెజిస్ట్రేటు కోర్టులో

విజయవాడ, నవంబరు 14

నవంబరు 2 బంద్ ఉద్యమ సందర్భంగానూ, విశాఖ ఉక్కుఫ్యాక్టరీ ఆందోళనోద్యమం సందర్భంగానూ అరెస్టయిన ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డి ప్రభృతుల బెయిల్ పిటిషన్‌పై విచారణ రేపు యిక్కడ సబ్ డివిజనల్ మెజిస్ట్రేటు కోర్టులో జరుగుతుంది.

ఈ నెల 11 వ తేదీ సాయంత్రం శ్రీ రాజశేఖరరెడ్డి ప్రభృతుల తరఫు న్యాయవాది శ్రీ పాండురంగారావు బెయిల్‌పిటిషన్‌ను దాఖలు చేయగా, సబ్ డివిజనల్ మేజిస్ట్రేటు పిటిషన్ విచారణను 15 వ తేదీ వరకు వాయిదా వేశారు.

శ్రీ రాజశేఖరరెడ్డి ప్రభృతులపై 144 వ సెక్షన్ ధిక్కరణ నేరం ఆరోపించి 151 వ సెక్షన్‌క్రింద కేసులు పెట్టారు.

ఈ ఉద్యమం సందర్భంగా ఈ సెక్షను క్రింద అరెస్టయిన వారిలో జిలా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ దాసరి నాగభూషణరావు, పట్టణ కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ వెల్లంకి సుబ్బారావు, సంయుక్త సోషలిస్టుపార్టీ నాయకులు శ్రీ జొన్నలగడ్డ రామలింగయ్య, కాసనసభ్యులు, పట్టణమార్క్సిస్టు కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ తమ్మిన పోతరాజులు ఉన్నారు. (వి. వి.)

ఢిల్లీలో 15 వేలమంది పోలీసులు నిరశనం

ప్రభుత్వం తలపెట్టిన 'దుష్టశాసనాన్ని' నిరసిస్తూ

న్యూఢిల్లీ, నవంబరు 14

ప్రస్తుత పార్లమెంట్ సమావేశంలో ప్రవేశపెట్టిన పోలీసు బలాల (హక్కుల పరిమితి) బిల్లుకు నిరసనగా ఢిల్లీలో 15,000 మందిపోలీసుకానిస్టేబుల్స్ పోలీస్ ఇన్‌స్పెక్టర్లు నేడు 24 గంటల నిరాహారదీక్ష పూనారు. అయితే వీరంతా తమ విధులను యథా విధిగా నిర్వర్తించారు.

ఈ బిల్లు పోలీసులు ప్రాథమిక హక్కులను హరిస్తున్న 'దుష్ట శాసనం' అని ఢిల్లీ పోలీసుల సంఘ ప్రతినిధి ఒకరు విమర్శించారు.

ఈ బిల్లును ఓడించడంలో ప్రజలు పార్లమెంటు సభ్యులు తమకు తోడ్పడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

14 పాన్లు బరువు కోల్పోయిన శ్రీ పత్తి శేషయ్య

హైదరాబాద్, నవంబరు 13

విశాఖలో ఉక్కుఫ్యాక్టరీ నిర్మించాలనికోరుతూ రాష్ట్రసచివాలయం ముందు 12 రోజులక్రితం నిరాహారదీక్ష ప్రారంభించిన శ్రీ పత్తి శేషయ్య నేటికి 14 పాన్లు బరువును కోల్పోయారు అయితే ఆయన ఆరోగ్యం బాగానేవుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య డాక్టర్ రాజభహదూర్‌గౌడ్, శ్రీయుతులు వై. పి. కృష్ణారావు, యస్. ప్రసాదరావులు యీ రోజు శేషయ్యను పరామర్శించి వచ్చారు. శ్రీ శేషయ్య సతి, ఆయన తల్లి ఆక్కడనే వుంటున్నారు.

కోరం లేక లోకసభ అరగంట వాయిదా

న్యూఢిల్లీ, నవంబరు 14

కోరం లేక లోక్ సభ నేడు అరగంట సేపు వాయిదాపడింది.

కంపెనీల (సవరణ) చట్టంపై చర్చ జరుగుతున్న సందర్భంలో, సభ పల్చబడింది. కోరం కోసం రెండు సార్లు గంట కొట్టారు. అయినప్పటికి తగినంతమంది సభ్యులు సభలోకి రాలేదు. దానిపై సభను అరగంట సేపు వాయిదా వేశారు.

విజయపురిలో 144 సెక్షన్

విజయపురి, నవంబరు 13

విజయపురిలో నేటినుండి 144 సెక్షన్ క్రింద నిషేధాజ్ఞలను విధించారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు కార్మికుల తొంగించుటకు వ్యతిరేకంగా, అధిక వరదలకు విరసనగా, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకై శాంతియుతంగా ఆందోళన సాగించాలని ఎంప్లాయీస్ లేబర్ యూనియన్, వర్కుషాప్ యూనియన్ మున్నగు కార్మిక సంఘాలూ, కమ్యూనిస్టుపార్టీ కలిసి సమిష్టిగా కార్యక్రమం నిర్ణయించుకొన్నాయి. శాంతియుతంగా జరిగే ఈ ఆందోళనోద్యమాన్ని అణచడానికి అధికారులు ఇక్కడ నిషేధాజ్ఞలను విధించారు.

విజయవాడలో 144 సెక్షన్ పొడిగిస్తూ ఉత్తర్వు

విజయవాడ, నవంబరు 14

విజయవాడలో 144 సెక్షన్‌ను మరో 7 రోజులపాటు అంటే 21 వ తేదీ వరకు పొడిగిస్తూ అధికార్లు నేడొక ప్రకటన చేశారు.

ఉక్కుఫ్యాక్టరీ ఆందోళన సందర్భంలో 1 వ తేదీన పట్టణంలో 144 సెక్షన్ క్రింద ప్రభుత్వాదికార్లు నిషేధ ఉత్తర్వులు జారీ చేసిన సంగతి విశాలాంధ్ర పాఠకులకు విదితమే.

విజయవాడలో విద్యార్థుల సమ్మె తాత్కాలిక విరమణ

విజయవాడ, నవంబరు 13

విజయవాడ పట్టణంలోని వివిధ కళాశాలల విద్యార్థి యూనియన్ ప్రతినిధులు నేడిక్కడ సమావేశమై విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ఆందోళనోద్యమం సందర్భంగా ప్రస్తుతం సాగుతున్న విద్యార్థి సమ్మెను తాత్కాలికంగా విరమించాలని, అదే సమయంలో విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ సాధనకు దీర్ఘకాలిక ఆందోళనోద్యమాన్ని ప్రారంభించేందుకు సన్నాహాలు ప్రారంభించాలని నిర్ణయించారు.

సమావేశం స్థానిక ప్రభుత్వ కళాశాల విద్యార్థి యూనియన్ అధ్యక్షులు శ్రీ పి. ఎస్. సింగ్ అధ్యక్షతన జరిగింది.

సమావేశంలో చర్చల అనంతరం వివిధ కళాశాలల విద్యార్థి యూనియన్ ప్రతినిధులు ఈ క్రింది పద్ధతిని తీర్మానాన్ని ఆమోదించి పత్రికలకు విడుదల చేయటానికి నిర్ణయించుకున్నారు.

"రాష్ట్రంలోని వివిధకళాశాలల విద్యార్థులు ఆందోళనా పోరాటాన్ని సమన్వయం చేసి ఉద్యమాన్ని ముందుకు తీసికొనిపోవాలనివున్నదని సమావేశం అభిప్రాయపడుతున్నది.

"రాష్ట్రంలోని నాలు విశ్వ విద్యాలయాల విద్యార్థి ప్రతినిధులు త్వరలో సమావేశమై భవిష్యత్ కార్యక్రమాన్ని రూపొందించాలని సమావేశం కోరుతున్నది.

"రైలుప్రమాదాల మంత్రి" పాటిల్‌ను తొలగించండి!

పార్లమెంటులో పలువురి డిమాండ్

న్యూఢిల్లీ, నవంబరు 14

రైలు ప్రమాదాలు నానాట అధికమవుతున్నదృష్ట్యా రైల్వే మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్‌ను తొలగించాలని నేడు పార్లమెంటు ఉభయ సభలలోను పలువురు డిమాండ్ చేశారు.

శ్రీ పాటిల్ రైల్వేమంత్రి పదవిని స్వీకరించినప్పిమ్మట ఘోరమైన రైలు ప్రమాదాలు వరుసగా సంభవిస్తున్నవి. తాజాగా నిలిచిరి ప్రమాదంలో 14 మంది సైనికులు దుర్మరణం పాలయ్యారని లోక్‌సభ సభ్యులు పేర్కొన్నారు. శ్రీ పాటిల్‌ను తొలగించాలని కొందరు, ఆయన రాజీనామా చేయాలని మరికొందరు డిమాండ్ చేశారు.

పాటిల్ రాజీనామాకు నిలిగురి రైలు ప్రమాదానికి సంబంధం లేదని స్పీకరు అన్నారు.

అంతకుముందు శ్రీ మధులిమాయే ప్రతిపాదించిన వాయిదా తీర్మానానికి సభలో 25 మంది మాత్రమే తమ అనుకూలాన్ని తెలపడంవల్ల, దానిని సభలో చర్చించడానికి వీలులేకపోయింది. అది చర్చకు రావాలంటే కనీసం యాభై మంది సభ్యులైనా ఆ తీర్మానాన్ని సమర్థించవలసి వుంది.

శ్రీ భూపేష్‌గుప్తా డిమాండ్

రాజ్యసభలో కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ భూపేష్‌గుప్తా మాట్లాడుతూ ఒక్క రైలు ప్రమాదం జరిగిన వెంటనే శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి తన మంత్రి పదవికి రాజీనామా యిచ్చారని, కాని శ్రీ పాటిల్ మాత్రం వరుసగా ఎన్ని ప్రమాదాలు వాటిల్లుతున్నప్పటికీ, ప్రకటనలు చేస్తూ, పరిపాలనలోని లోపాలను కప్పిపుచ్చుతూ చూస్తున్నాడని విమర్శించాడు. కేంద్ర హోం మంత్రి శ్రీ నందా చేత ఢిల్లీ పుదనల అనంతరం రాజీనామా ఇప్పించడంలో ప్రధాన భూమిక వహించిన శ్రీ పాటిల్ తన బాధ్యతల నిర్వహణలోని వైఫల్యాలకు తక్షణం మంత్రి పదవినుంచి వైదొలగాలని శ్రీ భూపేష్ డిమాండ్ చేశారు.

ప్రమాదాల నివారణ బాధ్యత ప్రజలదట

కలకత్తా, నవంబరు 14

రైల్వే ప్రమాదాలు సంభవించకుండా నివారించ వలసిన బాధ్యత ప్రజలదంటూ రైల్వే మంత్రి శ్రీ పాటిల్ నేడిక్కడ సెలవిచ్చారు.

58 వేల కిలో మీటర్ల రైలుమార్గాల భద్రతను కాపాడడంలో రైల్వే పోలీసుకంగాని, సైన్యానికిగాని సాధ్యంకాదని, రైలు మార్గాల భద్రతను చూడవలసింది ప్రజానీకం అని ఆయన అన్నారు.

ఇటీవల రైలు ప్రమాదాల సంఖ్య పెరిగిన మాట నిజమేనని, విధ్వంసక చర్యలే దీనికి కారణమని ఆయన ఇక్కడ "రైల్వే పరికరాల షోహం"ను ప్రారంభిస్తూ పేర్కొన్నారు.

రైలు ప్రమాదం జరగగానే రైల్వే మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేయడం కొందరికి పరిపాటి అయిందని, ఈ డిమాండ్‌ను తాత్కాలికమాత్రం సహించవలసిందే అని శ్రీ పాటిల్ వెదిరించారు.

హైదరాబాద్‌లో జనసంఘీయుల అరెస్టు

హైదరాబాద్, నవంబరు 14

జనసంఘం రేపు దేశవ్యాప్తంగా తలపెట్టినగోవధవ్యతిరేక ప్రదర్శనసందర్భంలో ముందు జాగ్రత్త కోసం పోలీసులు నేడిక్కడ 5 గురు జనసంఘ సభ్యులను అరెస్టు చేశారు.

ప్రజాతంత్ర వ్యతిరేక చర్య

రాజధానిలో పూరేగింపు నిషేధంపై విమర్శ

న్యూఢిల్లీ, నవంబరు 13

న్యూఢిల్లీలో, ఊరేగింపులను నిషేధిస్తూ ప్రభుత్వం కావించిన చర్య, నిరంకుశమనీ, ప్రజాతంత్ర విరుద్ధమని, నవంబర్ 18 న విద్యార్థి ప్రదర్శన జరుపాలని, నిశ్చయించిన సన్నాహక కమిటీ నేడు తీవ్రంగా విమర్శించింది పై కమిటీసభ్యులలో ఒకరు, శ్రీ విమల్ దాసు నేడిక్కడ మాట్లాడుతూ, నవంబరు 18న జరిగే ప్రదర్శనపై నిషేధం ఎత్తివేయవలసిందిగా ఒప్పించడానికి చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయని అన్నారు. నిషేధాజ్ఞలు వున్నా విద్యార్థి ప్రదర్శన జరపవలసి వస్తున్నదని ఆయన అన్నారు.

గౌహతిలో అగ్నిప్రమాదం

50 లక్షల ఆస్తినష్టం

గౌహతి, నవంబరు 13

అస్సాంలోని గౌహతిలోని చౌక్‌బజారులో అగ్ని ప్రమాదం సంభవించి దాదాపు 60 దుకాణాలు కాలిపోయినవనీ, దాదాపు 50 లక్షల ఆస్తి నష్టపడిందని ఈ రోజు ఇక్కడ అధికారయుతంగా తెలిసింది.

మునిసిపల్ కూరగాయల మార్కెట్టు పూర్తిగా దెబ్బతిన్నది. అగ్నిమాపక దళాలు 4 గంటలపాటు శ్రమించి మంటలను అదుపులోనికి తీసుకొచ్చాయి. ఎట్టిప్రాణహాని సంభవించలేదు. అగ్ని ప్రమాదానికి గల కారణాలపై పోలీసుశాఖ దర్యాప్తు చేస్తున్నది.

29 పరిశ్రమలకు స్వేచ్ఛ ప్రదానం

న్యూఢిల్లీ, నవంబరు 14

మర నీటి పంపులు, స్ప్రేయర్లు, నాన్ మెటాలిక్ మినరల్ ఇంటర్మీడియట్ కంపోజిషన్ ఇంజను మున్నగునాటిని ఉత్పత్తిచేసే సుమారు 29 పరిశ్రమలను లైసెన్సింగ్ పరిధి నుంచి తప్పిస్తూ కేంద్ర ప్రభుత్వం నేడు నిర్ణయించింది.

కలకత్తా శివార్లల్లో కాల్పులు

ఇద్దరు ప్రదర్శకుల మృతి : అనంతరం కర్ఫ్యూ ప్రకటన

కలకత్తా నవంబరు 14

కలకత్తా శివార్లల్లో 24 పరగణాల జిల్లాలోని "మేతియాబుర్జు" పోలీస్‌స్టేషన్ ప్రాంతంలో నేటి ఉదయాన పోలీసులుప్రదర్శకులపై కాల్పులు జరిపి, రెండు నిండు ప్రాణాలు బలిగొన్నారు.

అనంతరం ఆ ప్రాంతంలో కర్ఫ్యూ ప్రకటించారు.

రెండువర్గాలమధ్య చెలరేగిన కలహాలు ఈపరిణామాలకు కారణమని అధికారులు ప్రకటించారు.

ఉదయపూర్‌లో కర్ఫ్యూ

జైపూర్, నవంబరు 14

ఉదయపూర్‌లో గతరాత్రి ఇద్దరు వ్యక్తుల మధ్యగల వ్యక్తిగత కక్షలవల్ల గలాటా ప్రారంభమైనదని. దానితో పట్టణంలోని కొంత ప్రాంతంలో కర్ఫ్యూ విధించారని నే డిక్కడ అధికారవర్గాలవారు వెల్లడించారు.

ఉదయాన కర్ఫ్యూ తొలగించారు. కాని, మధ్యాహ్నం 2.30 గంటలకు మళ్ళీ కర్ఫ్యూ విధించారు. పరిస్థితి ఉద్రిక్తంగావుంది.

పోలీసు కాల్పులు ఇద్దరు మృతి

ఉదయపూర్‌లో నేటి మధ్యాహ్నం పోలీసులు కాల్పులు జరిపారు.

అంతకు ముందుఒక వ్యక్తిని ఎవరో కత్తితో పొడిచి చంపారట.

పోలీసు కాల్పులలో ఇద్దరు మృతి చెందారు.

పోలీసులు సుమారు 60 మందిని అరెస్టు చేశారు.

ఒరిస్సా విద్యార్థుల ఆందోళన

భువనేశ్వర్, నవంబరు 13

తమ న్యాయమైన డిమాండ్లను సాధించుకోవడానికి, రాష్ట్రవ్యాపితంగా, ఐక్యంగా, శాంతియుతంగా, ఆందోళన ప్రారంభించాలని, ఒరిస్సా విద్యార్థులు నేడు పిలుపునిచ్చారు.

భువనేశ్వర్‌లో వెయ్యిమంది విద్యార్థులతో నేడు సభ జరిగింది. ఈ సభలో విద్యార్థులు యీ పిలుపు నిచ్చారు. అయితే ఆందోళనను ప్రారంభించే తేదీ తెలియపరచలేదు.

బారిపాడాలో ఇటీవల జరిగిన విద్యార్థి ఆందోళనా సందర్భంగా, అరెస్టయిన విద్యార్థులను విడుదలచేయాలనీ, వారిపై బనాయించిన కేసులన్నీ ఉపసంహరించాలనీ, తదితర విషయాలపై డిమాండ్ చేస్తున్నారు.

రాష్ట్రంలో విద్యా సమస్యలను పరిష్కరింపలేనందుకు రాష్ట్ర విద్యామంత్రి, ఒరిస్సానుండి యితర రాష్ట్రాలకు విద్యుత్ సరఫరా చేస్తున్నందుకు రాష్ట్ర రవాణా మంత్రి రాజీనామాలు యివ్వాలని విద్యార్థులు యీ సభలో డిమాండ్ చేశారు.

బరంపూర్‌లో మామూలు పరిస్థితి

కటక్, నవంబరు 13

బరంపూర్‌లో నేటి మామూలు పరిస్థితి నెలకొల్పడింది. అయితే, అవినీతిపరులు మంచు ఉగ్రత్తల కొరకు, సంఘస్థితి రేకశక్తులను నిర్మాణంలోనికి తీసుకొంటున్నారని, ఒరిస్సా ప్రభుత్వం విడుదలచేసిన ప్రకటనలో తెలిపారు.

విశాఖలో అపారంగా ధరల పెరుగుదల

ఒక్క నెలలో 11 పాయింట్లు పెరిగిన వినిమయ వస్తు ధరల సూచీ

['విశాలాంధ్ర' విలేకరి]

హైదరాబాద్, నవంబరు 13

ఈ సంవత్సరం ఆగస్టు మాసంలో విశాఖపట్నంలో వినిమయ వస్తు ధరల సూచీ 11 పాయింట్లు పెరిగింది జులైలో వినిమయ ధరల సూచీ 636 పాయింట్లు వుంటే ఆగస్టులో 647కి పెరిగింది.

గత ఏడాది ఇదే కాలంలోవున్న ధరల సూచీతోపోల్చితే యిది 59 పాయింట్లుఅధికం.

ఆహార సరకుల ధరలసూచీ జూలై-ఆగస్టుల మధ్య 18 పాయింట్లు పెరిగింది.

చింతపండు, వెల్లుల్లి, వేరుసెనగనూనె, బెల్లం, తేయాకు ధరలు బాగాపెరిగాయి.

వంట చెరకు ధరలు బాగా పెరిగాయి.

ఈ పెరుగుదల 15 పాయింట్ల వరకు ఉంది.

ముస్లింలీగ్‌లో తిరుగుబాటు

కేరళలో కొత్త సంస్థఅవతరణ

కాలికట్, నవంబరు 13

7 ప్రతిపక్షాల ఐక్యసంఘటనతో లీగ్ చేరినందుకు నిరసనగా, కేరళ ముస్లింలీగ్ నాయకులు కొందరు నేడిక్కడ ఒక సమావేశం జరిపి "సమస్త కేరళ ముస్లింలీగ్" అనే ఒక పోటీ సంఘాన్ని ఆవిష్కరించారు.

30 మంది సభ్యులున్న యీ కొత్త సంస్థ పాలక సమితికి శ్రీ ఏ. ఎమ్. ఎ. తంగల్ సమావేశకర్తగా ఎన్నికైనారు.

కమ్యూనిస్టులతో లీగ్ పొత్తు తమకు యితరాయి యిష్టంలేదని యీ సంస్థ వారు ప్రకటించారు.

కార్మిక న్యాయస్థానానికి ఆల్విన్ మెటల్ పర్యవసాదం నివేదన

హైదరాబాద్, నవంబరు 14

హైదరాబాద్‌లోని ఆల్విన్ మెటల్‌పర్యవసంబంధి కార్మిక వివాదాన్ని రాష్ట్రప్రభుత్వం హైదరాబాద్ కార్మిక న్యాయస్థానానికి నివేదించింది.

16 వందలమంది అమెరికన్ల వధ

సైగాన్‌పై జరిగిన సంకులసమరంలో వీత్‌కాంగ్ విజయం

హాంకాంగ్, నవంబరు 13

దక్షిణ వియత్నాంలో సైగాన్ రాష్ట్రంలో ఈ నెల మూడవ తేదీన జరిగిన సంకుల సమరంలో వియత్‌కాంగ్ గెరిల్లాలు 16 వందల మంది అమెరికన్ సైనికుల్ని మట్టుపెట్టడమే కాకుండా గొప్పవిజయం సాధించారని తీవ్రంగా గాయపడినవారు తెలిపారు.

దక్షిణ వియత్నాం జాతీయ విముక్తి సంఘటనకు చెందిన వార్తాసంస్థ నేడిక్కడ సమావేశాన్ని పెట్టింది.

రేడియోలో ఎన్నికల ప్రచారానికి కాంగ్రెస్ అవరోధం

రాజ్యసభలో ప్రతిపక్ష సభ్యుల విమర్శ

న్యూఢిల్లీ, నవంబరు 14

ఆలిండియా రేడియోద్వారా రాజకీయపార్టీలు ఎన్నికల ప్రచారం చేసుకోవటానికి అనువైన వప్పందాన్ని కుదరనీయకుండా కాంగ్రెస్‌పార్టీ లేనిపోని అవరోధాలు కల్పిస్తున్నదని, రాజ్యసభలో ఈ రోజు ప్రతిపక్షపార్టీల సభ్యులు విమర్శించారు.

ఏకైక పార్టీలతో హడావిడిగా ఎన్నికల కమిషన్ రేడియోద్వారా ఎన్నికల ప్రచారం ఏకపక్షమైనదని ఇంతవరకు అంగీకారం ఏదీ సవరణ లేదని ప్రభుత్వానికి తెలిపినదని న్యాయశాఖ మంత్రి శ్రీ జి. యస్. పాఠక్ అన్నారు. యీ విషయమై జరిగిన చర్చలు పైవ్యాపికి కాంగ్రెసు దాట్యులు కావని ఆయన అన్నారు.

ఎన్నికల కమిషన్‌తో ఏకైక పార్టీలు జరిపిన సంప్రతింపుల వివరాలను సభ ముందుంచుతానని న్యాయశాఖ మంత్రి చెప్పారు.

అన్ని పార్టీలకు రేడియోద్వారా ఎన్నికల ప్రచారం చేసుకోవటానికి అవకాశం యివ్వాలని చర్చల సందర్భంలో సూచనలు అంగీకారం కుదిరిన సంగతి యథార్థమేనా? అని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్‌గుప్తా ప్రశ్నించారు.

తమ పార్టీ అభిప్రాయాలను తర్వాత చెబుతానని కాంగ్రెస్‌పార్టీ ప్రతినిధి అనలేదా? అని భూపేష్ ప్రశ్నించారు.

రేడియో ద్వారా ఎన్నికల ప్రచార విషయమై ఏకైక రాజకీయ పార్టీల నుండి అంగీకారం కుదిరితే, ఆ దిశగా అన్ని ఎన్నికల కమిషన్ ప్రభుత్వానికి పంపితే, వున్న వ్యవధిలోపల అన్ని పార్టీలకు అవకాశం యిచ్చాలనేది ప్రభుత్వ అభిమతమని న్యాయశాఖ మంత్రి చెప్పారు.

ఆయా రాజకీయ పార్టీలు ఇరువరలో వచ్చిన ఓట్లనుబట్టి రేడియోలో ప్రచారానికి వ్యవధి యివ్వాలని ప్రభుత్వం ఎలక్షన్ కమిషన్‌కు సూచించిందా? అని శ్రీ యల్. మిశ్రా ప్రశ్నించారు.

అసలు ఎటువంటి ప్రతిపాదన తన మంత్రిత్వ శాఖ పరిశీలనలో లేదని పాఠక్ అన్నారు. ఏ పార్టీకి ఎంత వ్యవధి యివ్వాలనే విషయాన్ని నిర్ణయించవలసింది కేంద్ర సమాచార, రేడియో శాఖ అని చెప్పారు.

1967 ఎన్నికల్లో పాల్గొనే పార్టీలన్నింటికీ సమంగా ఏందుకు వ్యవధిని ప్రభుత్వం యివ్వదని యస్. యస్. పి. సభ్యుడు శ్రీ రాజనారాయణ్ అడిగారు.

ఎన్నికల కమిషన్‌తో సంప్రతింపులు యిప్పటికే నని మంత్రి అన్నారు.

అన్ని పార్టీలమధ్య అంగీకారం కుదిరిన తర్వాత కాంగ్రెసుకు ఎందుకు వీటో అధికారం వుండాలని భూపేష్‌గుప్తా ప్రశ్నించారు.

ఏ నిర్ణయంచేసినా న్యాయశాఖ కాదని, సమాచారశాఖ అని మంత్రి జవాబుచెప్పారు.

హోచిమిన్ పుట్టిన రోజు

హనోయ్, నవంబరు 14

వియత్నాం ప్రధాన మంత్రి శ్రీ హోచిమిన్ పుట్టిన రోజు సందర్భంగా ఆయనకు అభినందనలు తెలుపుతూ ఉత్తర వియత్నాం ప్రధాన మంత్రి శ్రీ ఫామ్ వాన్ డాంగ్ ఆయనకు టెలిగ్రామ్ పంపారు.

విశాలాంధ్ర

బాధ్యతను నిర్వహించే తీరు ఇదేనా?

భద్రతా సంఘ సభ్యురాలుగా భారత దేశం ఎన్నికైంది. 1950-51 సంవత్సరాల తర్వాత తిరిగి భారతదేశానికి ఈ అవకాశం నేడు లభించింది.

అంతర్జాతీయ రాజకీయాలలో శాంతి శక్తులవైపు తన బలాన్ని మోపటానికి భారత ప్రభుత్వం నిశ్చయించుకున్నట్లయితే, ఇదొక సదవకాశం. ఈ అవకాశాన్ని ప్రపంచ శాంతి స్థాపనకు, ఇతోధిక గౌరవను ప్రదర్శించటంద్వారా వినియోగించగలమని ప్రధాని ఇందిరాగాంధి ఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ యుద్ధ వ్యతిరేక మహాసభలో ప్రసంగిస్తూ తెలియజేశారుకూడా.

అలా జరగాలనే శాంతికాముక భారతప్రజ యావన్మందీ వాంఛిస్తున్నారు.

కాని భారత ప్రభుత్వం అట్టి చొరవను ప్రదర్శించే సూచనలున్నాయా?

ఇటీవలనే ఒక ఘటన జరిగింది. ఢిల్లీలోని ఉత్తరవియత్నాం దౌత్యకార్యాలయంవారు తమ దేశంపై అమెరికా జరుపుతున్న అమానుష హత్యాకాండను విపరిస్తూ కొన్ని కరపత్రాలకు విడుదల చేశారు. ఆ పత్రాలను భారత దేశంలో విడుదల చేయరాదని భారత ప్రభుత్వం నిషేధించింది. అలాచేస్తే ఒక "మిత్ర దేశానికి వ్యతిరేకంగా ప్రచారం చేసినట్ల"వుతుందట.

అమెరికా మిత్రదేశమై ఉత్తర వియత్నాం పరాయిదేశమైందా?

భారతదేశంలోని అమెరికా రాయబార కార్యాలయం, వియత్నాంకు వ్యతిరేకంగా, ఇతర ఆసియా దేశాలకు వ్యతిరేకంగా, భారతదేశానికి వ్యతిరేకంగా శత సహస్రాధికంగా కరపత్రాలు వెదజల్లుతూంటే నోరు మెదపని భారత ప్రభుత్వం, ఉత్తర వియత్నాం ప్రచురణలకు అభ్యంతరం చెప్పటమా?

నిజానికి వియత్నాంపట్ల మనం సౌహార్దత వెలిబుచ్చటానికి మొదటిచర్య, ఆ దేశంపై అమెరికా సాగించే దుష్ప్రచారాన్ని మనదేశంలో నిషేధించటం. అలా కాసపుడు, ప్రచార స్వాతంత్ర్యం రెండు దేశాలకు ఇవ్వడం కనీస చర్య. అపనికూడా చేయక. దారుణ దురాక్రమణకు గురవుతున్న వియత్నాం దేశం, వాస్తవ విషయాలను భారత ప్రజలకు తెలియచేయకుండా నిషేధించటం, మరొక వైపున అమెరికా దుష్ప్రచారాన్ని మాత్రం అనుమతిస్తుంటం పూర్తిగా దారుణం.

ఇదే ధోరణి కొనసాగితే, భద్రతా సంఘ సభ్యురాలుగా అదనంగా వచ్చిన బాధ్యతలను భారత దేశం సద్వినియోగంచేసుకోకపోగా దుర్వినియోగం చేసినట్లవుతుంది.

యుద్ధ నిరోధానికి అమెరికా ఎంతటి బద్ధ వ్యతిరేకత ప్రదర్శిస్తున్నదో ఇటీవలనే జరిగిన ఉదంతం ద్వారా వెల్లడైంది.

అణ్వస్త్ర రాజ్యాలు, అణ్వస్త్ర రహిత రాజ్యాలపై తాము దాడి చేయబోమని హామీ ఇవ్వవలసిందిగా ఐరాస రాజకీయ కమిటీలో భారతదేశం మరికొన్ని దేశాలతో కలిసి ఒక తీర్మానం ప్రతిపాదించింది. అణునిల్లలు తమ భూభాగంలో కలిగివున్న అణ్వస్త్రరహిత రాజ్యాలను ఇందులో సుండి మినహాయించటం కూడా జరిగింది.

ఈ తీర్మానాన్ని అధిక సంఖ్యాక ఓట్లతో, ఐరాస రాజకీయ కమిటీ ఆమోదించింది. సోవియట్ యూనియన్ ఈ తీర్మానానికి పూర్తి తోడ్పాటు ఇచ్చింది. అమెరికా, తీర్మానంలోని కార్యాచరణకు సంబంధించిన భాగంపై ప్రత్యేకంగా వోటింగ్ కావాలనికోరి, ఆ సమయంలో గైర్‌హాజరైంది.

అమెరికా నిజస్వరూపం తెలుసుకునేందుకు ఇంతకంటె మరొక ఉదాహరణ అక్కరలేదు.

వియత్నాం అంతర్జాతీయ కమిషన్‌కు 1954 నుండి భారతదేశం అధ్యక్షురాలుగా ఉంది. కాని ఆ బాధ్యతలను వియత్నాంలో శాంతి స్థాపనకు వినియోగించక పోగా, పెక్కు సందర్భాలలో అమెరికా పట్ల అనుకూల్యం ప్రదర్శిస్తూ వియత్నాం పోరాటానికి అపచారం చేసింది.

వియత్నాం యుద్ధంపట్ల భారత దేశం అవలంబించేవైఖరి మొత్తం భారత ప్రభుత్వ శాంతి విధానానికి నేడు గీటురాయి. శాంతి స్థాపనే మా లక్ష్యమని అస్పష్ట ప్రకటనలు చేయటంవల్ల ప్రయోజనం లేదు. ప్రత్యక్షంగా వియత్నాంలో నేడు శాంతికి భంగకరంగా ప్రవర్తిస్తున్న అమెరికా ధోరణిని శక్తివంతంగా భారత ప్రభుత్వం వ్యతిరేకించగలగాలి.

అలాజరిగిననప్పుడేభద్రతాసంఘ సభ్యురాలుగా అదనంగా సంక్రమించిన బాధ్యతలను భారత ప్రభుత్వం జయప్రదంగా నిర్వహించి నట్లు కాగలదు. అట్టి చొరవను భారత ప్రభుత్వం ప్రదర్శించాలంటే మున్ముందుగా, వియత్నాం దౌత్య కార్యాలయ ప్రచురణలపై విధించిన అవమానకరమైన నిషేధాలను తొలగించాలి. అదే భారత ప్రభుత్వ నిజాయితీకి పరీక్ష.

పశ్చిమ గోదావరిజిల్లా

బలానికిమించి సీట్లను కోరిన మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ అనుచిత వైఖరి

సంప్రతింపుల వైఫల్యానికి మూలకారణమని జిల్లా కార్యదర్శివర్గం స్పష్టీకరణ

తమ బలానికిమించిన సీట్లనుకోరి, ఎన్నికల సంప్రతింపులను భగ్నంచేయటమేకాక, పశ్చిమగోదావరిజిల్లా మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ నాయకులు, చర్చలవైఫల్యానికి కమ్యూనిస్టుపార్టీ వైఖరే కారణమైనట్లు తమపార్టీపత్రిక "జనశక్తిలో" దుష్ప్రచారం చేయ ప్రారంభించారు. అయితే సమాధానంగా, వాస్తవపరిస్థితులను వివరిస్తూ పశ్చిమ గోదావరిజిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శివర్గం ఈ క్రింది ప్రకటనను విడుదలచేసింది.

ఆ ప్రకటనలో ఇలా ఉంది:

కాంగ్రెసు పరిపాలనలో ప్రజలపై అతి ప్రమాదంగా ఆవసరమైన తిండి, గుడ్డా నానాటికి కరువైపోతున్నాయి. సామాన్య ప్రజలు నరక యాతనలను అనుభవిస్తున్నారు.

కాంగ్రెస్ పరిపాలనపై మనువెన్నడూ లేనంత తీవ్ర వ్యతిరేకత ప్రబలియున్నది. అందుచే రానున్న జనరల్ ఎన్నికలలో కాంగ్రెసును ఓడించడం ప్రతిపక్షం ప్రధాన కర్తవ్యం. ఈ కర్తవ్య నిర్వహణకు పూనుకోగా॥ జిల్లాలో ఉభయ కమ్యూనిస్టుపార్టీలు, ఎన్నికల సర్దుబాట్లు చేసుకొని,ఇందుకు కలిసి వచ్చే అన్నిశక్తులను కూడగట్టుకొనిఐక్యంగా పోరాడవలసిన అవసరంవున్నది. అందుచేత ఉభయ కమ్యూనిస్టు పార్టీలమధ్య ఐక్యత అతి ప్రధానమైన అంశంగా గుర్తిస్తూ ప్రజా వాంఛన పరమావధిగా వుంచుకొని సహృదయంతో పనిగా॥ జిల్లాకమ్యూనిస్టు సమితిప్రతినిధులు మార్క్సిస్టుపార్టీతో సంప్రదింపురూప ఉపక్రమించారు. దూర దృష్టితో సవరైన ప్రతిపాదనలనూ, డక్కటి సూచనలనూ చేశారు.వాటిని మార్క్సిస్టుపార్టీ వారు నిండు హృదయంతో పరిశీలించకుండా ఐక్యతకు ఎన్నికల సర్దుబాట్లకు విఘాతం కలిగించారు. పైగా అసత్యాలతో, అభూతకల్పనలతో, అసందర్భాలతో ఆ పార్టీ శెక్రటరీయైన శ్రీ నెక్కంటిపూడి రామారావు గారు తమ పార్టీ పత్రిక శెక్కారు.

మార్క్సిస్టుపార్టీ పేరాశ!

1962 జనరల్ ఎన్నికలలో కమ్యూనిస్టుపార్టీ రెండు పార్లమెంటు స్థానాలకు, పది అసెంబ్లీ స్థానాలకు పోటీచేసి ఒక పార్లమెంటు స్థానంలోను,అయిదు అసెంబ్లిస్థానాలలోను విజయంసాధించారు.వీటిలోఅత్తిలినియోజకవర్గంలో నెగ్గిన శ్రీ యస్. ఆర్. దాట్ల ఒక్కరు మాత్రమే మార్క్సిస్టుపార్టీ నిర్మాణం కాగానే అందులో చేరారు. పార్లమెంటు సభ్యురాలైన శ్రీమతి విమలాదేవి, నలుగురు శాసనసభ్యులు మాతృసంస్థలోనే యున్నారు.

జనరల్ ఎన్నికల సర్దుబాట్ల చర్చలు తొలిపాదిగా రాష్ట్రస్థాయిలో హైద్రాబాద్‌లో ప్రారంభమైనవి, సంప్రదింపులు ప్రారంభం కాగానే ఆ పార్టీ ప్రతినిధిగా హాజరైన శ్రీ నందూరు ప్రసాదరావు ఈ జిల్లాలో వారి పార్టీ వారిచ్చిన సమాచారాన్ని పురస్కరించుకొని భారత కమ్యూనిస్టుపార్టీకి రెండు సీట్లు వదలుతామనీ, (పోలవరం, పెనుగొండ) మిగతా ఎనిమిది స్థానాలకు తామేపోటీ చేయాలనుకుంటున్నామని ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనను పునాది, ఆధారం ఏమిటో తెలుసా? వారికి ఈ జిల్లాలో బాగా బలం కలదట!

ఆ తరువాత ఎన్నికల సర్దుబాట్ల విషయం జిల్లా స్థాయిలో కాకినాడలోగూడెంలో చర్చించడం జరిగింది. దీనికి కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధులుగా శ్రీయుతులు కవర్తి, యిందూరి సుబ్బరాజు, వంకా సత్యనారాయణగారలు, ఆ పార్టీ ప్రతినిధులుగా శ్రీయుతులు నెక్కంటిపూడి రామారావు, అన్నె వెంకటేశ్వరరావు. అల్లూరి సత్యనారాయణరాజుగారలు హాజరైనారు. ఈ సందర్భంలో, రాష్ట్ర స్థాయిలో జరిగిన సంభాషణలో సందూరి ప్రసాదరావుగారు పోలవరం పెనుగొండ స్థానాలను మాత్రమే కమ్యూనిస్టుపార్టీకి యిస్తామన్నారని ప్రశ్నించడం జరిగింది. దానిమీద శ్రీ నెక్కంటిపూడి ఆ సమాచారంరాష్ట్రంనుంచారికి శ్రీఉద్దరాజు రామంగారు స్వంతంగా యిచ్చిన సమాచారమని అప్పటికి తాము ఎన్నికల విషయం చర్చించనే లేదని అన్నారు. కాని విచిత్రమేమంటే శ్రీ రామం పాడిన పాటనే (తాము ఎనిమిది స్థానాల్లో పోటీ చేయాలనుకోవడం భారత కమ్యూనిస్టుపార్టీకి రెండు స్థానాలు వదలడం) తిరిగి శ్రీ నెక్కంటిపూడి పాడారు, తమ పార్టీ అభ్యర్థులే ఎక్కువ ఎలుపుపడి కలిగిన వారౌతారట! తమకే దండిగా బలం వుందట!!

ఏది సత్యం - ఏది అసత్యం

భారతకమ్యూనిస్టుపార్టీవి చీల్చి పోటీపార్టీని ఏర్పాటు చేసినాటికి జిల్లా సమితి సభ్యులసంఖ్య 65. మాతృసంస్థమైన కమ్యూనిస్టుపార్టీలో 41 మందివుండగా ఆ పార్టీలో 24 గురు మాత్రమే చేరారు. జిల్లాసమితి కార్యవర్గ సభ్యులైన 23 మందిలో పార్టీతో వున్నవారు 14 కాగా, మార్క్సిస్టుపార్టీకివెళ్ళిన వారు 9మంది మాత్రమే.అలా గేకార్యవర్గిలో గలఅయిదుగురిలో యిద్దరే అవతలపార్టీకి వెళ్లారు, పార్టీసభ్యుల్లో మూడింటరెండు వంతులు మా పార్టీలోవుండగా, మూడవ వంతు మాత్రమే ఆ పార్టీలో వున్నారు. నలుగురు శాసనసభ్యులూ, ఒక పార్లమెంటు సభ్యులూ యిటు వుండగా ఒక్కరు మాత్రమే అటు వున్నారు. 1962 ఎన్నికల్లో పోటీ చేసిన 10 మంది అభ్యర్థులలో ఆరుగురు మాతో వున్నారు. ముగ్గురు వారితో వున్నారు. ఒకరు ఎటూ చేరకుండా వున్నారు. జిల్లా పదవుల్లోను, ఇంచుమించు అన్ని పంచాయితీ సమితుల్లోనూ, జిల్లా రాజకీయ రంగంలోనూ ప్రధానంగా నిర్ణాయకపాత్ర నిర్వహిస్తూ వున్నది కమ్యూనిస్టు పార్టీయేనని, ఆ పార్టీ మాత్రం కాదని జగమెరిగిన సత్యమే గదా! బలాబలాలు ఇలా వుండడం ప్రత్యక్షంగా ప్రతి వారికీ కానవస్తూ వుంటే, ఆ వాస్తవాలు దాచాయింపు చెల్లుతుందా? ఆ పార్టీవారి వైఖరి ఐక్యతకు తోడ్పడుతుందా? ప్రతి పక్షమధ్య సర్దుబాట్లకై అనువైన వాతావరణాన్ని సృష్టిస్తుందా? మన జిల్లాలో కాంగ్రెసుపార్టీని ఓడించాలనే ప్రజానీకపు కోర్కెను తీర్చగలుగుతామా? ఈ విషయం కొన్నిసార్లు ఉభయపార్టీల మిత్రులూ ఈ వ్యవహారాన్ని వాస్తవికదృష్టితో పరిశీలించి ఆ పార్టీ వారవలంబించిన వైఖరి సవ్యంగా లేదనియు, ఐక్యతకు తోడ్పడదనియూ, 8 సీట్లు పోటీచేస్తానినడం విడ్డూరంగా వుందనియూ సలహాలు లేదని వారికి హితవు చెప్పారు.

కమ్యూనిస్టుపార్టీ చేసిన సముచిత ప్రతిపాదనలు

ఈసందర్భంలో కమ్యూనిస్టుపార్టీ చేసిన ప్రతిపాదనలు ఎంత న్యాయంగా, సవ్యంగా, ప్రజాభీష్టాన్ని తీర్చేవిగా, ఐక్యతను సాధించేవిగా, జిల్లాలో కాంగ్రెసును ఓడించేందుకు ఉపయుక్తంగా వున్నవో పరిశీలించదగిన మా బలానికి అనుగుణంగా రావలసిన సీట్లనైన కోరకుండా, 10 సీట్లలో 6 సీట్లు కమ్యూనిస్టుపార్టీ 4 సీట్లు మార్క్సిస్టుపార్టీవారు పోటీ చేస్తే బాగుంటుందని ప్రతిపాదించాము.

అలాపోటీ చేసే చట్టాలు ఏర్పాడితే చెందిన శాసన సభ్యులు ఆనియోజక వర్గంలోనే తిరిగి అభ్యర్థిగా పోటీచేస్తే బాగానే వుంటుంది కాని కాపేడ్ శ్యామసుందర్రావు గెలిచిన ఆవంట నియోజక వర్గంలో ప్రస్తుతం మార్క్సిస్టుపార్టీకే పెద్దకాటీవుంది. అలాగే ఆ పార్టీ శాసన సభ్యుడైన శ్రీ యస్. ఆర్. దాట్ల గెలిచిన అత్తిలి నియోజక వర్గంలో కమ్యూనిస్టు పార్టీకే అత్యధిక బలంవున్నది. అందుచేత అత్తిలి నియోజకవర్గంలో కమ్యూనిస్టుపార్టీ, ఆపంటలోమార్క్సిస్టుపార్టీతమతమ అభ్యర్థులను నిలిపితే కాంగ్రెసును ఓడించటకు సౌలభ్యంగా వుంటుందని తలిస్తే అవిధంగా గాని, లేక ఆవంటలో కమ్యూనిస్టు పార్టీ, అత్తిలిలో శ్రీ దాట్ల సూర్యనారాయణరాజు పోటీచేసిన చూసి అంగీకారమేనని అని అన్నాం. పాలకొల్లు నియోజకవర్గంలో కమ్యూనిస్టు పార్టీకి పోటీచేయగల బలం వున్నప్పటికీ కొన్ని సందర్భాలలో మార్క్సిస్టు పార్టీవారు అక్కడపోటీచేయడానికినిచ్చమత్తిస్తామని అన్నాం. పార్లమెంటు సీట్లు చెరియొకటీ పోటీ చేయవచ్చునని చెప్పడం జరిగింది. ఈ ప్రతిపాదనల్లో గల సమంజసత్వాన్నీ సత్యంగా ఆలోచించేవారు ఎవ్వరూ కాదనలేరు.

కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధులు పైన వివరించిన సవ్యమైన సూచనలు చేసినప్పటికీ మార్క్సిస్టుపార్టీవారు వారి ప్రతిపాదనలలో కమ్యూనిస్టుపార్టీకి పోలవరం, పెనుగొండ నియోజకవర్గములుమినహాపరేవీయివ్వడానికి అంగీకరించలేదు. పైగా కమ్యూనిస్టు పార్టీకి అత్యధిక బలమున్న అత్తిలి, ఏలూరు అసెంబ్లీ నియోజక వర్గములుకూడా తమకే యివ్వాలని వాదించారు. దానిపై ఈ వైఖరి జిల్లాలో కాంగ్రెసునే గెల్పించుటకు తోడ్పడుతుంది తప్ప వేరుకాదని స్పష్టపరిచాం.

ఈ దశలో అనాటి సంభాషణలు వాయిదా పడ్డాయి, కాని సంభాషణలు వాయిదా పడిన మరుక్షణం నుండి ఉభయపార్టీల మధ్య ఏలూరు, అత్తిలి స్థానాల పంచకం వద్దనే పేచీ వుందని మిగిలిన సీట్ల విషయంలో అంగీకారం కుదిరినట్లుగాను ఆ పార్టీవారు విస్తృత ప్రచారం మొదలుపెట్టారు. యీ విధమైన ప్రచారవత్తిడి ద్వారా తమ పార్టీకి బలంలేక పోయినప్పటికి. కమ్యూనిస్టు పార్టీ బలంతో నెగ్గే మరికొన్ని సీట్లు సంపాదించాలనే ఎత్తుగడ తప్ప మరొకటి కాదు.

ఈ సంభాషణల అనంతరం మరొకసారి జిల్లాలో ఉభయపార్టీల మధ్యన 30-10-1966 వ తేదీని చర్చలు జరిగాయి మార్క్సిస్టుపార్టీ ప్రతినిధులు మరొక వింతప్రతిపాదనచేశారు. కమ్యూనిస్టుపార్టీ ఐక్యంగా వున్నప్పుడు నెగ్గిన అయిదుసీట్లు ఒక తరాటాలిగా యెంచాలనీ, వాటిలో ఎవరికెన్నిపుండాలో తేల్చువాళ్ళ వశం తమభావంఅనీ అన్నారు. ఆ 5 సీట్లలో ప్రస్తుతం 4 సీట్లు కమ్యూనిస్టుపార్టివి. ఒకటి మాత్రం అవతలి పార్టీది. గతంలో తాము కోరినట్లు ఆవంట, అత్తిలి, ఏలూరు సీట్లు మూడింటిలోనూ తమకే హెచ్చుబలం వున్నదనే, ఐక్యతకోసం రెండే కోరుతున్నామనీ (ఆవంట, అత్తిలి,) ఏలూరు త్యాగం చేస్తున్నామని వాదించారు. ఇందులో త్యాగమూ లేదు సబబూలేదు, గెలిచిన సీట్లలో ఐక్యసీటుగలిగియున్న మార్క్సిస్టుపార్టీవారు ఏవిధంగా మరొకసీటును సంపాదించదానికై పడే తాపత్రయం అతి స్పష్టంగా కనిపిస్తూంది. లేదా అంతా అత్తిలి, ఏలూరు సీట్ల విషయంలోనేనని చెప్పి, యిద్దరికీ చెరియొకటి అని తునిగగపుడైతే ఎదురుచూచారు. తద్వారా గెలిచిన సీట్లలో తమకు ఆవంటతో దాటు మరొకటి లభిస్తుందిగదా (అత్తిలిగాని ఏలూరుగాని) అని ఆశించారు. కాని ఆమెత్తు పారలేదు.

అందుచేత గెలిచిన సీట్లు 5 ఒక తరహాగా చర్చించాలని, అందులో కమ్యూనిస్టు పార్టీకి మూడు, తమకు రెండు అనడం ద్వారా ఒకే సీటుగల తమకు మరొక సీటు లభించకపోతుందా యని మరొక వింత వాదన చేశారు. మూడు సీట్లలో బలమున్న రెండే కోరుతున్నామన్నారు. ఇది సతర్కం తప్ప మరొకటికాదు, అందుకే ఈ విధమైన వక్రీకరణ తప్పని, 10 సీట్లనుగురించి ఆయా సీట్లలో బలాబలాలు, ప్రజలతో గల సంబంధాలు పోటీచేయతగిన పలుకుబడికలిగి కాంగ్రెసులు ఓడించే అభ్యర్థులను దృష్టిలో పెటుకొని చర్చించాలన్న కమ్యూనిస్టు వాక్ప్రతిపాదనను త్రోసిపుచ్చారు. గెలిచిన 5 సీట్లలో తమకు రెండు సీటు లభిస్తేనే మిగతా సీట్లను గూర్చి చర్చలు సాధ్యమవుతాయనే వరకు పెట్టారు. ఈ పరిస్థితిలో వంకా సత్యనారాయణగారు వివాదాస్పదమైన అత్తిలి స్థానం విడిచిపెట్టి గతంలో పోటీచేసి ఓడిపోయిన ఆయిదు (పాలకొల్లు, నరసాపురం, భీమవరం, గోపాలపురం, చింతలపూడి) స్థానాలగురించి చర్చిద్దామని ప్రతిపాదన పెట్టారు, దీనికికూడా మార్క్సిస్టుపార్టీ వారు తిరస్కరించి అత్తిలిసీటు యివ్వడానికి అంగీకరిస్తేనే తరువాత మిగిలినఆయిదింటిని గురించి చర్చిస్తామని లేదిపోతూ అత్తిలి యిచ్చేదేమయినావుంటే మరునాడు 31 వ తేదీన తెలియజేయమన్నారు.

అత్తిలి సీటుకు బలాబలాల ప్రదర్శన

మొదటి సంభాషణల తరువాత ఆ పార్టీవారు అత్తిలిసీటులో బలాబలాల ప్రదర్శనను జరిపారు. 1962 ఎన్నికల అనంతరం ఎన్నుకోగాని నియోజకవర్గంలో ప్రవేశించని దాట్ల సూర్యనారాయణరాజు ఈ మధ్యలో కొంత కాలం అక్కడే మకాంపెట్టి ఊరూరా తిరిగి తన అనారోగ్య కారణంగా నియోజక వర్గ సేవ చేయలేక పోయానని దానే అక్కడ తిరిగి పోటీ చేస్తానని, గతాన్ని మనసులో వుంచుకోవద్దని ప్రతిమిత్రాదీ అత్తిలిలో ఒక జనరల్‌బాడీ ఏర్పాటు చేశారు

(మిగతా 6 వ పేజీలో)

పి. యస్. పి. చే 150 లోక్‌సభ స్థానాలకు పోటీ

సిమ్లా, నవంబరు 14

రానున్న సాధారణ ఎన్నికలలో ప్రజా సోషలిస్టుపార్టీ మొత్తం 150 లోక్‌సభ స్థానాలకు, 1,100 శాసనసభా స్థానాలకు పోటీ చేయనున్నది.

తమ పార్టీ ఏఇతర పార్టీతోను ఎన్నికల సర్దుబాట్లను చేసుకొనదని పి. యస్. పి. ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రేమ్‌దాసిన్ నిన్న పత్రికల వారికి చెప్పాడు.

పి. యస్. పి. పార్లమెంటరీ బోర్డు నవంబరు 19, 20తేదీలలో పాట్నాలో సమావేశమై అస్సాం, పశ్చిమ బెంగాల్, ఒరిస్సా, బీహారు రాష్ట్రాల అసెంబ్లీ, పార్లమెంటు అభ్యర్థుల జాబితాలను తుదిరూపం ఇస్తామని ఆయన అన్నాడు.

పంజాబ్‌లో ఈ నెల 20 న విచారదినం

విస్తృత మంత్రివర్గానికి వ్యతిరేకంగా జనుపడానికి ప్రతిపక్షాల నిర్ణయం

అమృతసర్, నవంబరు 14

ఎక్కువపంది సభ్యులతో పంజాబ్ సంప్రదర్శాన్ని యేర్పాటు చేసినందుకు నిరసనగా నవంబర్ 20 న 'విచారదినాన్ని' పాటించడానికి పంజాబ్‌లోని ప్రతిపక్ష పార్టీల ప్రతినిధులు, నిన్న నిశ్చయించారు. ఈ రోజు రాష్ట్ర వ్యాపితంగా ప్రదర్శనలు జరుపుతారు.

ప్రతిపక్ష పార్టీల ప్రతినిధుల సమావేశానికి, కర్నల్ ఆత్మాసింగ్, అధ్యక్షత వహించాడు.

రాష్ట్ర పర్యటనకు కేంద్ర, రాష్ట్ర మంత్రులు ఎవరు వచ్చినా, నల్లజెండాలు ప్రదర్శించాలని, విశ్చయించారు.

అలియార్ వరదలో కొట్టుకుపోయిన మరో శవం

బయటపడినట్లు కలెక్టరు వెల్లడి

కోయంబత్తూరు, నవంబరు 13

కోయంబత్తూరు జిల్లాలోని అలియార్ నదిలో యీ నెల 10 వ తేదీన సంభవించిన వరదలలో కొట్టుకు పోయిన మరొక పాత శవాన్ని నేటి పాయంత్రం పోలీసులు వెలికి తీశారని, దీంతో యింతవరకు ఐదు శవాలు దొరికాయనీ జిల్లా కలెక్టరు శ్రీ యస్. సి. ఆంథ్రోస్ తెలియజేశారు.

అలియార్ వరదలో 17 మంది పిల్లలతో సహా 23 మంది కొట్టుకుపోయారు.

మిగతా శవాలకోసంకూడా గాలింపుకొనసాగుతోందనీ, కాని అవి అలియార్ డాం వద్దకు కొట్టుకొనిపోయి వుంటాయనీ వ్యక్తం చేశారు.

పై వరద ప్రమాదంవల్ల నవలారై ప్రాంతంలో సుమారు 80 కుటుంబాలకు తలదాచుకోడానికి కొంపలేక, సుమారు 40 గుడిసెలు వరదలకు కొట్టుకుపోయాయి.

అలియార్‌నది ప్రాంతంలో భారీ వర్షాలు కురియడంవల్ల వరదలు తీవ్రంగా వచ్చాయనీ, అందువల్ల అలియార్ రిజర్వాయర్ నుండి ఎక్కువగా నీటిని వదలాల్సివచ్చిందనీ అలియార్ ప్రాజెక్టులోకి వంపవలసి వుంటుందని కలెక్టరు చెప్పారు.

తుఫాను వస్తుందని మద్రాసు నుండి తమకు హెచ్చరిక వచ్చిందని కూడా ఆయన తెలియజేశారు.

చెయ్యూరు, వండివాష్ తాలూకాల్లో నవంబరు 3 న కురిసిన వర్షాలకు 27 చెరువులకు గట్టు తెగిపోయాయని, పి. డబ్ల్యు. డి. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ టి. వి. నారాయణమూర్తి తెలియజేశారు.

పై చెరువుల మరమ్మత్తుకు సహాయ పర్యటనికి మద్రాసునుండి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ కుప్పుస్వామి పంపించారని ఆయన తెలియజేశారు, ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుతో సహా ఐదుగురు అసిస్టెంటు ఇంజనీర్లు, జూనియరు ఇంజనీర్లు చెరువులగట్లు కొట్టుకు పోయినచోట్ల మరమ్మత్తు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారనికూడా ఆయన చెప్పారు.

కేంద్రంలో జాతీయ ప్రభుత్వం

ప్రజాస్వామ్య రక్షణకు అవసరమని ప్రకాశ్ వీరశాస్త్రి

డెహ్రాడూన్, నవంబరు 14

దేశంలో నానాటికి దిగజారి పోతున్న పరిస్థితులను అదుపులోకి తీసుకువచ్చి, ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి వీలుగా కేంద్రంలో సమర్థవంతమైన జాతీయ సంయుక్త ప్రభుత్వాన్ని నెలకొల్పవలసిందిగా పార్లమెంటు సభ్యులు శ్రీ ప్రకాశ్ వీరశాస్త్రి సూచించారు.

నిర్బంధపర్యాలు శాంతిని నెలకొల్పలేవనీ దేశంలో ప్రజాస్వామిక జీవన విధానాన్ని బలపరచవలసనీ నిన్న యిక్కడ జరిగిన వక్తృత్వ గోష్ఠిలో ఆయన తెలియచేశారు.

కేంద్రంలోను, రాష్ట్రాల్లోను కాంగ్రెసు పార్టీలో పటుతగ్గడం దేశ ప్రతిష్ఠను నాశనంచేశాయనీ, ప్రజాస్వామికశక్తులను బలహీనపరచాయనీ ఆయన చెప్పాడు. దానికి పరిష్కారమార్గం జాతీయ ప్రభుత్వ స్థాపన కాగలదని అన్నాడు.

ఢిల్లీలో గోవధ వ్యతిరేక ప్రదర్శనపై జరిగిన కాల్పులపై న్యాయవిచారణ జరపాలని కోరారు.

సుహార్తోకు సుకర్నో దాసోహం?

జకార్తా, నవంబరు 13

ప్రస్తుతం ఇండోనీషియాను పరిపాలిస్తున్న సుహార్తో ముందు సుకర్నో పూర్తిగా దాసోహమయినట్లు భావింపబడుతున్నది.

గత అక్టోబరులో జరిగిన "కమ్యూనిస్టు తిరుగుబాటు"ను సైనిక బలగాలు సమర్థవంతంగా అణచివేసినందుకు ప్రశంసిస్తూ అధ్యక్షుడు సుకర్నో ప్రకటించాడు.

ఇలాంటి ప్రకటన చేయించేందుకై సుహార్తో ముందు గత కొద్ది మాసాలుగా సుకర్నోపై ఒత్తిడి తెస్తున్న విషయం పాఠకులకు విదితమే.

గత రాత్రి ఇక్కడ "రక్షణ భద్రతలు" అన్న అంశంపై జరిగిన సైనిక గోష్ఠిలో సుకర్నో లిఖితపూర్వకమైన సందేశం సంపుటా "తిరుగుబాటు ప్రయత్నాన్ని అణచడం ద్వారా సాయుధ బలగాలు దేశాన్ని రక్షించినందుకు నేను గర్విస్తున్నాను" అని పేర్కొన్నాడు.

ఈ తిరుగుబాటుకు ప్రోపలికిన ఘటనలను గురించి, ప్రస్తుత ఆర్థిక ఇబ్బందులను గురించి సుకర్నో పూర్తి వివరాలు తెలపాలని సైనిక విశ్వవిద్యాలయ విద్యార్థి కార్యాచరణసంఘం 'కామ్' నేడు డిమాండ్ చేసింది.

ఈ కార్యాచరణ సంఘం ఛైర్మన్ జాంబోనీ సెడిక్కడ మాట్లాడుతూ అధ్యక్షుడు ఈ వివరాలు తెలపడానికి నిరాకరిస్తే అతను ప్రజా సహనోద్యమసభ నిర్ణయాలను ఉల్లంఘించినట్లేనని అన్నాడు.

మరొక సైనికాధికారిపై విచారణ

గత సంవత్సరం అక్టోబరులో జరిగిన తిరుగుబాటుతో సంబంధం ఉన్నదని అరోపిస్తూ సైనికాధికారి మేజర్ ముల్యోనోసు సురణకి పరిపాలనాధికారి ప్రాసిక్యూషన్ విభాగం డిమాండ్ చేశారు.

ఇతనిపై సెంట్రల్ జావాలో విచారణ జకార్తా విచారణ కొనసాగుతున్నది.

సుకర్నోపై విమర్శ

వ్యవస్థాయ మంత్రి మేజర్ జనరల్ సూచిప్తో గతరాత్రి ఇక్కడి విశ్వవిద్యాలయ విద్యార్థుల సభలో ప్రసంగిస్తూ ఇండోనేషియాలో అత్యున్నత అధికార సంస్థ అయిన ప్రజాసమాలోచనా సభను రద్దు చేయడానికి సుకర్నో చేసిన ప్రయత్నాన్ని సాయుధ బలగాలు భగ్నం చేశాయన్నారు.

తూర్పు జావాలోని మలాంగ్‌నగర మేయరు సాయుధ కమ్యూనిస్టులు ఎత్తుక పోయారని ఇండోనేషియా సైనిక పత్రిక ప్రకటించింది.

గత వారాంతంలో యీ మేయర్ కాదులో ఇంటికి వస్తుండగా కమ్యూనిస్టులు అడుగనను వెంటాడి గాయపరిచి ఎత్తుక పోయినట్లు తుత్రిక ఆరోపించింది. గతంలోగూడు కమ్యూనిస్టులకోసం సాయుధ సైనికులు గాలిస్తున్నారని పేర్కొన్నది.

పద్రాసు, నవంబరు 12

మదురైలోని వాయిగాడు నదీప్రవాహంలో కొట్టుకొని పోయిన 60 ఏండ్లమనిషి అల్పుత విక్టర్ బ్రిడ్జి దగ్గర అత్యవసర దశలోవున్నవానిని ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చాడు. కాని అతను మరణించాడు.

భారీవర్షాలవల్ల ఏర్పడిన ఈ నది వరదల్లో కొట్టుకొని పోయిన పరిస్థితుల్లో అన్ని హానికర దశలు వాయిగామ్ నది నుండి రక్షించారు. వారిలో 4 సంవత్సరాల బాలుడు కూడా వున్నాడు.

కేరళ ఐక్యసంఘటన ఒప్పందం బెంగాల్‌లో ప్రతిపక్షాల వైఫల్యం

వ్యాఖ్యలు-విమర్శలు

రాబోయే సాధారణ ఎన్నికలలో కాంగ్రెసుపార్టీని ఓడించేందుకు కేరళలో ప్రతిపక్షాలు 7 ఐక్యసంఘటనగా ఏర్పడి యిదివరకే ఉమ్మడి ఎన్నికల ప్రణాళికను ప్రకటించాయి. 133 శాసనసభా స్థానాలకు అభ్యర్థుల కేటాయింపుపై వివిధ పార్టీల మధ్య ఒప్పందం కుదిరిందని కాలికట్‌లో జరిగిన సమావేశానంతరం ప్రకటన తెలుపుతోంది.

ఈవిధంగా కాంగ్రెసును ఎన్నికలో ఓడించేందుకు కాంగ్రెసేతర పార్టీలు ఏకగ్రీవాభిప్రాయానికి రావడం హర్షణీయం. తద్వారా ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకులైనందుకు కేరళ ఐక్యసంఘటన మిత్రులందరూ అభినందనీయులు.

ప్రస్తుత ఒప్పందం ప్రకారం కేరళ శాసన సభ 133 నియోజక వర్గాలను ఐక్యసంఘటనలోని వివిధ పార్టీలు క్రింది విధంగా పంచుకున్నాయి:

మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్ట

కొఠారి కమిషన్ సిఫార్సుల నమలు జరిపించుకొనుటకై ఉపాధ్యాయుల ఆయత్తం

అవసరమని ఉపాధ్యాయులకు సంయుక్త కార్యాచరణ సమితి విజ్ఞప్తి

హైద్రాబాద్, నవంబరు 11

కొఠారికమిషన్ సిఫార్సులను అమలు జరిపించుకొనుటకై ఉపాధ్యాయులు ఆయత్తం కావలసివుందని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి - ఆంధ్రప్రదేశ్ టీచర్సు యూనియన్ - ప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్, హైద్రాబాద్ స్టేట్ టీచర్సు యూనియన్, తెలంగాణా ఎయిడెడ్ టీచర్సు గిల్డు - ఒక ప్రకటనను జారీచేసింది.

అందులో యిలా వుంది:

"1964 జూలైలో కేంద్ర ప్రభుత్వముచే నియమింపబడిన విద్యాకమిషన్ తమ నివేదికను సమర్పించింది. 1966 డిశంబరు 18, 19 తేదీలందు ఢిల్లీలో రాష్ట్ర విద్యామంత్రులు దాని అమలును గురించి పరిశీలించేందుకు సమావేశంకాబోతున్నారు. రాబోవు 20 సంవత్సరాలలో జరుగు విద్యాభివృద్ధిని గురించి ప్రస్తావిస్తున్నది గనుక ఈ నివేదిక ఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రులకు అత్యంత ప్రాముఖ్యమైనదనుటనిస్సందేహం.

జాతీయ లక్ష్యములు:

ఈ కమిషన్ విద్యయొక్క జాతీయ లక్ష్యాలను ప్రప్రథమంగా నిర్వచించింది. వానిలోకొన్ని:-

(1) ఉత్పత్తి పెంపుదల (2) సాంఘిక జాతీయ సమైక్యతా సాధన (3) నవ్యతను పెంపొందించుట (4) సాంఘిక, నైతిక, ఆధ్యాత్మిక విలువలను అలవరచుట,

పై లక్ష్యాల సాధనకై యీ క్రింది సిఫార్సులు చేయబడ్డాయి.

(అ) కార్యీయ విద్యకు ప్రాధాన్యత వుండాలి.

(ఆ) కరికిక్యులంలో పని అనుభవానికి అవకాశం వుండాలి,

(ఇ) ఉన్నత విద్య వివిధ స్థాయిలలో వృత్తిమయం కావాలి.

(ఈ) విద్యావిధానంలో కామన్ స్కూలు సిద్ధాంత అమలుజరపాలి.

(ఉ) అన్నిస్థాయిలలో సాంఘిక, జాతీయ సేవ నిర్బంధంచెయ్యాలి.

భాషా విధానం

అన్ని దశల్లో ప్రాంతీయ భాష ద్వారానే విద్యాబోధన జరగాలి. ప్రాథమిక విద్యాదశలో (1 నుంచి 4 తరగతులు) విద్య మాతృభాష మాత్రమే నేర్చుకోవాలి. అనుసంధాన భాషగా హిందీ, రైత్రరీ భాషగా ఇంగ్లీషు 5, 6 తరగతులలో ప్రవేశపెట్టాలి.

ఉపాధ్యాయుల ప్రతిపత్తి

కమిషన్ సమానత్వ సిద్ధాంతాన్ని అంగీకరించింది. యితర ప్రభుత్వోద్యోగులతోసమానంగా ఉపాధ్యాయులకు కడుపుభత్యం తదితర ఎలవెన్సును పొందాలి. ప్రతి ఐదు సంవత్సరములకు ఉపాధ్యాయుల వేతనముల పునర్నిర్ణయము జీవనవ్యయం ప్రమాణ సూచిక కనుగుణంగా జరగాలి. ప్రస్తుత వేతనాలు, వృత్తి నిబంధనలు అసంతృప్తికరంగా వున్నాయని కమిషన్ అంగీకరిస్తూ యీ క్రింది వేతనాలు సిఫారసు చేసింది.

ఉపాధ్యాయులు	వేతనము
1. మెట్రిక్యులేషన్ పూర్తి చేసి 2 సం॥లు శిక్షణ పొందిన ఉపాధ్యాయులు.	కనిష్ఠ పొందిన వారి కనీస వేతనం రు 150. 20 సం॥లలో గరిష్ఠ వేతనం రు 250 లు పొందాలి. 15%. రు 250-300 సెలక్షన్ గ్రేడువుండాలి.
2. ఒక సంవత్సరం శిక్షణ పొందిన పట్టభద్రులు.	కనీసం వేతనం రు 220 లు 20 సం॥లలో గరిష్ఠ వేతనం రు 400 లు పొందాలి. 15%. రు 400-500 లు సెలక్షన్ గ్రేడు వుండాలి.
3. ఉన్నత పాఠశాలలలో పనిచేస్తున్న పోస్టు గ్రాడ్యుయేట్ అర్హతలుగల ఉపాధ్యాయులు.	రు 300-600 లు.
4. ఉన్నతపాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాఠశాలల సైజు, స్వభావము, అర్హతలను బట్టి వేతనాలు పొందాలి.	అనుబంధ కళాశాలకు సిఫారసు చేయబడిన దిగువ స్కేల్సు.
5. అనుబంధ కళాశాలలోని అధ్యాపకుల వేతనాలు (ఇంతకు క్రితం కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది.)	జూనియర్ లెక్చరర్ స్కేలు: రు 300-25-600. సీనియర్ లెక్చరర్ స్కేలు: రు 400—30—640—40—900. సీనియర్ లెక్చరర్ లేక రీడరు స్కేలు: రు 700—40—1100. ప్రిన్సిపాల్: I 700—40—1100. II 800—50—1250. III 1000—50—1500

కమిషను వారు ఉపహరించిన లెక్కల ననుసరించితే పై స్కేల్సు అమలు జరిపిన తర్వాతకూడా, ఉపాధ్యాయుల - నిజవేతనం 1958 స్థాయికన్నా తక్కువగావుండనుట గమనార్హం. పై వేతనాలలో కడుపుభత్యం కూడా యిమిడివుందను వివరణ మొత్తం సిఫారసుల ఆశయాన్నే తుడిచిపెట్టుతోంది. ఉపాధ్యాయుల ప్రతిపత్తికై కమిషను సిఫార్సులను మెరుగుపర్చాలని మనం కొన్నిసిద్ధాంత ప్రతిపాదనలు చేస్తున్నాం.

ఉపాధ్యాయ సంఘాలు

ఉపాధ్యాయ సంఘాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాలి. ఉపాధ్యాయ సంఘాలు, విద్యా శాఖ ప్రతినిధులతోకూడిన సంయుక్త ఉపాధ్యాయ కౌన్సిలులను విధిగా నిర్మించాలి, అందులో ఉపాధ్యాయుల వేతనాలు, పని, వృత్తి నిబంధనలు, సంక్షేమ పథకాలు మొదలైన అన్ని విషయాలను చర్చించాలి.

విరమణ సౌకర్యాలు

సామ్య సిద్ధాంతాన్ననుసరించి కేంద్ర ప్రభుత్వోద్యోగులు పొందే విరమణ సౌకర్యాలు రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు పొందాలని అంగీకరిస్తూనే ప్రభుత్వేతర పాఠశాలలో పాధ్యాయులకు త్రివిధ సౌకర్యాల పథకాన్ని మాత్రమే కమిషను సిఫారసు చేయటం సమంగా లేదు.

పౌర హక్కులు

పౌరహక్కులు రక్షణావశ్యకతను గురించి ప్రవర్తన, క్రమశిక్షణల నిబంధనావళిని ప్రత్యేకంగా రూపొందించి విద్యా స్వాతంత్ర్యాన్ని గ్యారంటీ చేయాలని కమిషను బాగా నొక్కిచెప్పింది.

విద్యాపాలన

నిరక్షరాస్యతా నిర్మూలన, సమాన విద్యావకాశాలు కలిగించుట ద్వారా వయోజనులను విద్యలను పాఠశాలలో చేర్చించే జాతీయ పథకాన్ని కమిషను సిఫారసు చేసింది. రాష్ట్రాలలో విద్యా పథకాలను రూపొందించి పాలనా నిబంధనలకు దృఢబద్ధమైన న్యాయం యివ్వవలసిన అవశ్యకతను గురించి నొక్కి చెప్పింది

ఉపాధ్యాయ సంఘాల పాత్రను ప్రోత్సహించుట, సమాన విద్యావకాశాలను కలిగించుట తదితర ఆర్థిక సంబంధమైన సిఫారసులు అమలు జరుపుటలాంటివన్నీమూడు గండంగానే వుందని మన గత అనుభవం చాటిచెప్తుతోంది. ఇప్పుడు యీ ప్రతిపాదనల సంయ నివేదిక బుట్టదాఖలు కావచ్చు. రాష్ట్ర మంత్రివర్గం యీ నివేదికలోని కొన్ని సిఫారసులను అంగీకరించిందని, వేతనాల అమలుకు సంబంధించిన వివరాల సేకరణలో జాప్యం జరగవచ్చునని వత్తిళ్లలో వార్తలు వచ్చాయి. ఈ విషయం మనల నాందోళన పరుస్తున్నది.

సమ్మెలు ప్రజా పార్టీ విజయవాడశాఖ జోహార్లు

విజయవాడ, నవంబరు 10

ఆంధ్ర ప్రజాపార్టీ విజయవాడ పట్టణ కమిటీ సమావేశము డా॥ప్రకాశంప్రదేశపతి అధ్యక్షతన సమావేశమై విశాఖ ఉక్కు కర్మాగార స్థాపన విషయమును చర్చించిన నిదవ ప్రజలను పశువులకన్నా, పశులకన్నా హీనంగాకాల్చివేయుటద్వారా ప్రజాద్రోహనను అణగద్రొక్క సంకల్పించుట పరమకిరాతక కృత్యమనీ, అట్టి ప్రభుత్వాలు పాలనకు అర్హమైనవి గావనీ అభిప్రాయ పడ్డారు. కేంద్రప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిపాలించుట కర్హమైనవిగానంపున తక్షణమే వాటిని రద్దు చర్చునని రాష్ట్రపతిని కోరుతూ తీర్మానించారు.

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ స్థాపనకై హైద్రాబాద్‌లో ప్రాయోపవేశం చేస్తున్న ప్రజా పార్టీ నాయకులు శ్రీ వత్తి శేషయ్యగారిని అభినందించారు.

ప్రభుత్వ దమన నీతికి అహుతైన వ్యక్తుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతాన్ని తెల్పారు.

మంత్రులు, శాసనసభ్యుల రాజీనామాలకై నూజివీడు సమితి ఏకగ్రీవ తీర్మానం

నూజివీడు, నవంబరు 10

కృష్ణాజిల్లా నూజివీడు పంచాయితీ సమితి అధ్యక్షులైన శ్రీ అళ్ళ అప్పారావు అధ్యక్షతను నవంబరు 8న బాపులపాడు రహదారి బంగళాలో సమావేశమై విశాఖలో 5వ ఉక్కు కర్మాగారము స్థాపించుట గురించి ఆంధ్ర ప్రజా వుద్యమములో వీరమరణము పొందిన వారికి జోహారులర్పించారు.

విశాఖపట్టణములో 5 వ ఉక్కు కర్మాగారము స్థాపించుటకు కేంద్ర ప్రభుత్వము ఏర్పాట్లు జేయవలసినదిగా చే యు చు న్న ఆంధ్ర ప్రజాఉద్యమమును విజయవంతము జేయు సందర్భములో ఆంధ్ర కేంద్ర, మంత్రులు, ఆంధ్ర మంత్రివర్గము, ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ, పార్లమెంటు సభ్యులు మూకుమ్మడిగా రాజీనామా జేయవలసినదిగా ఏకగ్రీవముగా కోరారు.

స్వతంత్ర యూత్‌ఫోరం డిమాండ్

విజయవాడ, అక్టోబరు 11

ఉక్కుఫ్యాక్టరీ ఉద్యమ సందర్భంలో దీనాల, నరసారావుపేట, మొదలగు ప్రాంతాలలో యూత్‌ఫోరం కార్యకర్తలను, నాయకులను పోలీసులు అరెస్టుచేయడం శోచనీయమనీ, వీరిని వెంటనే విడుదలచేసి వీరిపై కేసులను ఉపసంహరించుకోవాలనిడిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ స్వతంత్ర యూత్‌ఫోరం కార్యదర్శి శ్రీ నిన్నమనేని ఘనశ్యాయులు నేడొక ప్రకటన చేశారు.

లీగల్ అసోసియేషన్ తీర్మానం

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీపై ఆంధ్ర ప్రజాసీకం సాగిస్తున్న పోరాటాన్ని అభినందిస్తూ తమ లక్ష్యసాధనకై ప్రజలు శాంతియుత పద్ధతులలో తమ పోరాటాన్ని ఉధృతంచేయాలని విజయవాడ లీగల్ అసోసియేషన్ తీర్మానించింది.

ఉక్కు ఫ్యాక్టరీపై ఆందోళన

కేంద్రం వైఖరికి టెలిగ్రాఫ్ సిబ్బంది నిరసన

విజయవాడ, నవంబరు 4

అయివవఉక్కుఫ్యాక్టరీనివిశాఖపట్టణంలో స్థాపించాలనే ఆంధ్ర ప్రజానీకం కోర్కెను బలపరుస్తూ, ఈ విషయంలో కేంద్రప్రభుత్వం లోగడ ఆంధ్ర ప్రజలకు చేసిన వాగ్దానాన్ని భంగపరివినందుకు ఆంధ్ర సర్కిల్ టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ ఉద్యోగుల (3,4తరగతులు) యూనియన్ల కార్యవర్గం కేంద్ర ప్రభుత్వాన్ని ఖండించింది.

ఈనెల 6 వ తేదీన ఇక్కడ జరిగిన పై యూనియన్ల సంయుక్త సమావేశం ఉక్కుఫ్యాక్టరీకై సాగిన ఉద్యమంలో ప్రాణాలర్పించిన వారికి జోహారులర్పించింది,

ఉస్మానియా విశ్వవిద్యాలయానికి స్వయం ప్రతిపత్తి వుండాలనే విద్యార్థుల, అధ్యాపకుల కోర్కెను బలపరుస్తూ సమావేశం తీర్మానించింది.

రాజీనామాలకై వేమూరు పంచాయతీ డిమాండ్

వేమూరు, నవంబరు 10

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణ సందర్భములో కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరికి తెనాలి తాలూకా వేమూరు పంచాయతీ వారు తమ నిరసనను తెలియ జేయుచూ ఆంధ్ర ప్రదేశ్ పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు అత్యవసరంగా సమావేశమై తగిన చర్యతీసుకొని ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణమునకు తగిన హామీ పొందవలసినదిగాను ఆ టుల కేంద్రప్రభుత్వము నుండి హామీ రాని చో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మంత్రివర్గము శాసన మండలి సభ్యులు, శాసనసభ్యులు, ఆంధ్ర పార్లమెంటు సభ్యులు కేంద్రములోని ఆంధ్ర మంత్రులు రాజీనామా చేయాలని తీర్మానించారు.

ఈ తీర్మానమును రాష్ట్రపతికి, ప్రధానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి పంపారు.

మృతులకు ప్రజా పార్టీ విజయవాడశాఖ జోహార్లు

విజయవాడ, నవంబరు 10

ఆంధ్ర ప్రజాపార్టీ విజయవాడ పట్టణ కమిటీ సమావేశము డా॥ప్రకాశంప్రదేశపతి అధ్యక్షతన సమావేశమై విశాఖ ఉక్కు కర్మాగార స్థాపన విషయమును చర్చించిన నిదవ ప్రజలను పశువులకన్నా, పశులకన్నా హీనంగాకాల్చివేయుటద్వారా ప్రజాద్రోహనను అణగద్రొక్క సంకల్పించుట పరమకిరాతక కృత్యమనీ, అట్టి ప్రభుత్వాలు పాలనకు అర్హమైనవి గావనీ అభిప్రాయ పడ్డారు. కేంద్రప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిపాలించుట కర్హమైనవిగానంపున తక్షణమే వాటిని రద్దు చర్చునని రాష్ట్రపతిని కోరుతూ తీర్మానించారు.

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ స్థాపనకై హైద్రాబాద్‌లో ప్రాయోపవేశం చేస్తున్న ప్రజా పార్టీ నాయకులు శ్రీ వత్తి శేషయ్యగారిని అభినందించారు.

ప్రభుత్వ దమన నీతికి అహుతైన వ్యక్తుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతాన్ని తెల్పారు.

మంత్రులు, శాసనసభ్యుల రాజీనామాలకై నూజివీడు సమితి ఏకగ్రీవ తీర్మానం

నూజివీడు, నవంబరు 10

కృష్ణాజిల్లా నూజివీడు పంచాయితీ సమితి అధ్యక్షులైన శ్రీ అళ్ళ అప్పారావు అధ్యక్షతను నవంబరు 8న బాపులపాడు రహదారి బంగళాలో సమావేశమై విశాఖలో 5వ ఉక్కు కర్మాగారము స్థాపించుట గురించి ఆంధ్ర ప్రజా వుద్యమములో వీరమరణము పొందిన వారికి జోహారులర్పించారు.

విశాఖపట్టణములో 5 వ ఉక్కు కర్మాగారము స్థాపించుటకు కేంద్ర ప్రభుత్వము ఏర్పాట్లు జేయవలసినదిగా చే యు చు న్న ఆంధ్ర ప్రజాఉద్యమమును విజయవంతము జేయు సందర్భములో ఆంధ్ర కేంద్ర, మంత్రులు, ఆంధ్ర మంత్రివర్గము, ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ, పార్లమెంటు సభ్యులు మూకుమ్మడిగా రాజీనామా జేయవలసినదిగా ఏకగ్రీవముగా కోరారు.

స్వతంత్ర యూత్‌ఫోరం డిమాండ్

విజయవాడ, అక్టోబరు 11

ఉక్కుఫ్యాక్టరీ ఉద్యమ సందర్భంలో దీనాల, నరసారావుపేట, మొదలగు ప్రాంతాలలో యూత్‌ఫోరం కార్యకర్తలను, నాయకులను పోలీసులు అరెస్టుచేయడం శోచనీయమనీ, వీరిని వెంటనే విడుదలచేసి వీరిపై కేసులను ఉపసంహరించుకోవాలనిడిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ స్వతంత్ర యూత్‌ఫోరం కార్యదర్శి శ్రీ నిన్నమనేని ఘనశ్యాయులు నేడొక ప్రకటన చేశారు.

లీగల్ అసోసియేషన్ తీర్మానం

విజయవాడ, నవంబరు 10

ఆంధ్ర ప్రజానీకం సాగిస్తున్న పోరాటాన్ని అభినందిస్తూ తమ లక్ష్యసాధనకై ప్రజలు శాంతియుత పద్ధతులలో తమ పోరాటాన్ని ఉధృతంచేయాలని విజయవాడ లీగల్ అసోసియేషన్ తీర్మానించింది.

ఆదోనినుండి కమ్యూనిస్టు అభ్యర్థి పోటీకి నిర్ణయం

ఆదోని, నవంబరు 9

కర్నూలుజిల్లా ఆదోని పట్టణ కమ్యూనిస్టు పార్టీ సభ్యులు, సానుభూతిపరుల సమావేశం శ్రీ పై. స్వామిరెడ్డి అధ్యక్షతను జరిగింది. సమావేశమునకు 80 మంది సభ్యులు, సానుభూతిపరులు హాజరైనారు. రాబోవు జనరల్ ఎన్నికలపై చర్చించారు. ఎన్నికల్లో ఆదోనిఅసెంబ్లినియోజకవర్గానికి పార్టీ అభ్యర్థి పోటీ చేయుటకు తీర్మానించారు. సభ్యులు, సానుభూతిపరులు ఉత్సాహంతో ఎన్నికల్లో పోటీ చేయాలని, పార్టీ అభ్యర్థికి ఆర్థికంగా సహాయము చేయడానికి నిర్ణయం చేశారు. చర్చలలో శ్రీ స్వామిరెడ్డి, శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి, కె. ఆంజనేయులు, శ్రీ కె. రామయ్య, శ్రీ నీలకంఠప్ప, శ్రీ నారాయణ, పట్టణసమితి కార్యదర్శి శ్రీ ఎన్. రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. (వి. వి.)

శాంతిఖనిలో కప్పు కూలిపోగా కార్మికుని మృతి

బెల్లంపల్లి, నవంబరు 10

సింగరేణి బొగ్గు గనులకు చెందిన శాంతిఖనిలో అక్టోబరు 30 వ తేదీన రెండవ షిఫ్టులో మెయిన్ డిప్ 25 లెవెల్‌లో పనిచేస్తుండగా, రాత్రి 9-30 గంటలప్పుడు పైకప్పు కూలి శ్రీ గంధం పోషం అను లాడీసు కార్మికుడు వెంటనే మరణించారు. 30 దవరపుటడుగుల పెద్దది, 3 అడుగుల మందంగల కప్పుబండ క్రిందపడి ప్రమాదానికి గురియై మరణించిన ఈ కార్మికుని శవాన్ని, బండను బయటకు తీయుటకు ఈ ఘోర ప్రమాదానికి పూర్తి బాధ్యత మేనేజిమెంటు వారిదేనని కార్మికులు భావిస్తున్నారు. పరిజీలించిన కార్మికునివల్ల, కుటుంబపట్ల గౌరవాసూచకంగా సంతాపాన్ని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రకటిస్తున్నది.

నర్సాపురంలో చేనేత సంఘం

తాడేపల్లి, నవంబరు 11

అనంతపురంజిల్లా తాడిపత్రి తాలూకా నర్సాపురం గ్రామంలో ఇటీవల శ్రీ పూడుగండ్ల చిన్నప్ప అధ్యక్షతన చేనేత కార్మికులు 35 మంది సమావేశమయినారు. ఈ సమావేశంలో తొలుత తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ పి. అళ్ళత్త నారాయణరెడ్డి, చేనేత కార్మికులుపడుతున్న దురవస్థల గురించి, అనేకచోట్ల చేనేత కార్మికులుసంఘటిత శక్తికో మెలా ముందుకువచ్చి తమ సమస్యలమీద ఆందోళన కొనసాగిస్తున్నదీ వివరించారు.

తాలూకా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ పి. వెంకటనాయుడు, గ్రామ చేనేత సంఘాన్ని స్థాపించుకోవలసిన అవసరం తెలిపారు. తాలూకాలో యితర గ్రామాలలో చేనేత కార్మికులువున్న కేంద్రాలకు పోయి వారిసమస్యలమీద మాట్లాడి అక్కడి కూడా గ్రామసంఘాలనుయేర్పరచి, తర్వాత తాలూకా సంఘాన్ని యేర్పరచాలని ఈరోగా స్థానికంగావున్న యిబ్బందులను తొలగించుకొనడానికి ప్రయత్నించాలని చెప్పారు. ఉదాహరణకు చేనేత కార్మికులు ఎక్కువగావున్న కేంద్రాలలో చౌక డిపోలద్వారా ఎక్కువగా ధాన్యంయిచ్చి సరసమైన ధరలకు అమ్మించే టందుకు కృషి చేయాలని చెప్పారు

అధ్యక్షులుగా శ్రీ వి. పెద్ద నరసింహులు, కార్యదర్శిగా పల్లా పెద్ద నారాయణ, సభ్యులుగా శ్రీయుతులు సిద్దారెడ్డి పలయ్య, మిద్దెరంగప్ప కండ్లపల్లె రంగప్ప, మాదన హనుమంతు చింతాచిన్నబాలయ్య, పూడుగండ్ల కస్తూరి, పుట్లూరు నారప్ప ఎన్నికయ్యారు. (వి.వి.)

శ్రీకాకుళంలో ఏటి కాల్వల ఆయకట్టుకు పారుదల సౌకర్యాలు

శ్రీ లచ్చన్న డిమాండ్

హైదరాబాద్, నవంబరు 10

శ్రీకాకుళంలో వంశధార, నాగావళి, మహేంద్రతనయ మొదలగు నదుల కాల్వల కింద, ఇతర చిన్న చిన్న ఏటి కాల్వల కింద పున్న ఆయకట్టులకు నీరందించే ఏర్పాట్లు ప్రభుత్వమే చేయాలనికోరుతూ ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ గౌతు లచ్చన్న పత్రికా ప్రకటన చేశారు.

ఆయన ప్రకటనలో ఇలా వుంది:

"రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో వర్షాభావం వల్ల కడుపు పరిస్థితులు ఏర్పడినట్లు మా పార్టీ కార్యాలయానికి వార్తలందాయి. ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లా పరిస్థితులు మరీ అధ్వాన్నంగా వున్నాయి.

శ్రీకాకుళం జిల్లాలో వంశధార, నాగావళి, మహేంద్రతనయ మొదలగు నదులలోను, ఇతర చిన్నఏర్లు, వాగులలోను గల కొద్ది పాటి నీటిని తమ పొలాలకు ఉపయోగానదానికి ఈ ఏటి కాల్వల కిందవున్న వేలాది రైతాంగం ఆహోరాత్రులు పని చేస్తున్నారు. ఈ కాల్వలనీటిని మళ్ళించిఆయకట్టులకునీటిపారుదల సౌకర్యాలుకలుగజేసే బాధ్యతనుతీసుకోవడానికి నిరాకరిస్తున్న ప్రభుత్వ వైఖరిని ఖండిస్తున్నారు. ఈ విషయమై రైతాంగం ఏడేటా ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేస్తూనే వుంది. ప్రభుత్వం కృష్ణా, గోదావరి తదితర ఆనకట్టలక్రింద గల ఆయకట్టుదారుపై ఏ శిస్తు రేట్లు విధిస్తున్నదో ఆ రేట్లే ఈ ఏటి కాల్వలక్రింది రైతాంగంపై విధిస్తున్నది.

కాబట్టి ప్రభుత్వం ఈ జిల్లాలో మామూలు ఏటి కాల్వలక్రింద ఆయకట్టులకు నీరు మళ్ళించే బాధ్యతను ప్రభుత్వమే నిర్వహించాలనీ, ఇందుకు తగినవిధంగా జీ.వో.ను సవరించాలనీ కోరుకున్నాను. ఈ విషయంలో మునుపటి సి. డబ్ల్యుపంత్రి చేసిన వాగ్దానాన్ని ప్రభుత్వం దృష్టికి తెస్తున్నాను."

ఘనపురం బ్లాక్‌లో వర్షాభావం, పంటలకు దెబ్బ; శిస్తు రెమిషన్‌కు అభ్యర్థన

ఘనపురం, నవంబరు 11

వరంగల్ జిల్లా ఘనపురం బ్లాకులో వర్షాభావంవల్ల పంట పోయినందున శిస్తురెమిషన్‌ను ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరుతూ, బ్లాక్ కమ్యూనిస్టు సమితి తీర్మానించింది.

వరంగల్‌జిల్లా ఘనపురం బ్లాకు కమ్యూనిస్టు సమితి సమావేశం ముప్పారం గ్రామములో నవంబర్ 6 వ తేదీన జరిగింది. ఆంధ్రప్రదేశ్ మొత్తంమీద జరిగిన బంద్ కార్యక్రమంలో విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ఉద్యమంలో పోలీసు కాల్పులకు గురియైన విద్యార్థుల, పౌరులపట్ల విచార సూచకంగా రెండు నిషాలు సమితి సభ్యులు లేచి నిలుచుండ్డారు. తదనంతరం పార్టీ కార్యదర్శి శ్రీ వి. అబ్రహాము వ్రాత పూర్వకమైన నివేదికను చదివారు. సభ్యులు చర్చించి ఈ క్రింది నిర్ణయాలు తీసుకున్నారు.

ఘనపురం నియోజకవర్గములో పార్టీ అభ్యర్థినిపెట్టి పోటీచేయాలనీ, పార్టీ అభ్యర్థి విజయానికి పార్టీచేతిలోగల పార్టీ యూనిట్లను చురుకుగా కదిలించి రైతు కూలి ఉద్యమాలను విరివిగా నిర్మించి పాటుపడాలనీ అభిప్రాయపడింది. క్రొత్త గ్రామాలలో పార్టీ శాఖలను ఏర్పరచాలనీ కూడా తీర్మానించబడింది.

ఈ ప్రాంతంలో తొలకరి వర్షాలు లేనందున అనేక ప్రాంతాల్లో పైరులూ వరి సాగు లేకుండా పోయినవి. దీని మూలంగా ఈ ప్రాంతాలు కడుపుతో కటకట లాడుతున్నవి. ఇందుకుగాను ప్రభుత్వం కదిలి తగు సహాయంగా కడుపు నివారణ పనులు ప్రారంభించి శిస్తురెమిషన్ యిస్పించాలని, తక్షుల ధరలకు బియ్యం, మిర్చి, జొన్నలూ మొదలగు వస్తువులు అమ్మించాలనీ కోరుతూ తీర్మానించారు.

విశాఖ ఉక్కుఫ్యాక్టరీ ఉద్యమములో పాల్గొని జైలుకు వెళ్ళిన శ్రీయుతులు మోహనరావు ఎం. ఎల్. ఏ. రాజనారాయణ, మంగయ్య, సదాశివరావు, భగవాన్ దాసు, వెంకటస్వామిరెడ్డి, (అడ్వకేటు) సురబోళి (అడ్వకేటు) మొదలగు వారందను వెంటనే విడుదల చేయాలని కోరారు.

ఎలమంచిలి తాలూకాలో కరువు

ఎలమంచిలి, నవంబరు 8

విశాఖపట్నంజిల్లా ఎలమంచిలి మరి అనేక గ్రామాలలో వర్షాభావంవల్ల రైతులు దిక్కుతోచని స్థితిలో వున్నారు. కొన్ని గ్రామాలలో నాట్లుకూడా జరగలేదు. నాట్లుపనిని పైరులు ఎండిపోతున్నాయి పరితాపంగా తాలూకాలో కరువు ఏర్పడింది.

సకాలంలో వర్షాలువాక తాలూకాలో కరువు ఏర్పడడం ఇదిమూడవ సంవత్సరం.

తాలూకాలో తక్షణమే ప్రభుత్వం శిస్తు రిమిషన్ ఇవ్వాలనీ, కరువు నివారణ కార్యక్రమం చేపట్టాలని శ్రీ సూరిశెట్టి నారాయణ వ్రాస్తున్నారు.

పెదరావూరు గ్రామ వ్యవసాయ కార్మిక సంఘ నిర్మాణం

పెదరావూరు, నవంబరు 9

గుంటూరుజిల్లా తెనాలి తాలూకా పెదరావూరు వ్యవసాయ కార్మిక సంఘ నర్వసభ్య సమావేశం రావూరు దేవదానం అధ్యక్షతన జరిగింది. సమావేశానికి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు శ్రీ బొగ్గు కృష్ణానందం హాజరై రాష్ట్ర మహాసభను జయప్రదం చేయుటను గురించి మాట్లాడారు.

వరికోతల తదితర పనులలో ప్రస్తుత కూలికంటె అదనపుకూలి కొరకు అతిత్వరలో ముక్తా మేస్త్రీల సంఘ కార్యకర్తల సమావేశంచేసి కూలిరేట్లు గురించి చర్చించుటకు నిర్ణయించడమైనది.

ప్రదేశ్ మహాసభకు ఒక బస్తాబియ్యం రు. 25/-లు వసూలు చేయుటకు నిర్ణయించారు.

గ్రామసభ్యత్వ ప్రాతిపదికపై ప్రదేశ్ మహాసభకు ఎనిమిది మందిని ప్రతినిధులుగా పంపుటకు నిర్ణయించడమైనది.

గ్రామ వ్యవసాయ కార్మిక సంఘ కమిటీని శ్రీ షేక్ మహమ్మద్ హనీఫ్ అధ్యక్షులుగా ఎన్నుకొన్నారు.

గ్రామ సంఘ అవసరాన్ని బట్టి మరొక ముగ్గురిని కో ఆప్ట్ చేసుకొనుటకు పై సభ్యులకు అధికార మివ్వడమైనది.

పోలీస్ కవ్వింపులే దౌర్జన్యాలకు కారణం

యస్. యస్. పి. నాయకుని ప్రకటన

గుంటూరు, నవంబరు 10

పోలీసులు ప్రజలను రెచ్చగొట్టి వర్యలకు దిగడమే ఇటీవల జరిగిన కొన్ని దౌర్జన్యదర్యలకు కారణమని పలువురితో ప్రజోద్యమాలను ఆణచడానికి ప్రభుత్వం పూనుకొంటే ప్రజలు ఊరికే పడిపుండరని ఆంధ్రప్రదేశ్ సంయుక్త సోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ తుమ్మల చౌదరి నేడు ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు.

ఆయన తన ప్రకటనలో ఇలా అన్నారు.

"విజయవాడలోను, పరిసరాల్లో కేంద్రాలలోను ఎన్నాళ్ళని ఎందుకు పెట్టారో నాకు అర్థం కావడంలేదు. పైనిక విన్యాసాలద్వారా బలప్రదర్శనద్వారా ప్రభుత్వం ప్రజోద్యమాలను ఆణచబూనుకుంటే ప్రజలు ఊరికే పడిపుండరని ప్రభుత్వానికి హెచ్చరిక చేయదలచాను.

గుంటూరుజిల్లాలో ఆంధ్రబంద్ జరిగిన రోజు ముఖ్యమంత్రి సమా వాలు భారతీయ జనసంఘ పేరుతో కొందరు రౌడీలు ప్రజలను బెదరించడం తీవ్రమైన విషయం."

శ్రీ సంబారి సుబ్బారావు ప్రకటన

గుంటూరులో ఇటీవల జరిగిన దహన కాండకు వామపక్ష పార్టీల నాయకులు కారణమని గుంటూరు జనసంఘ నాయకుడు శ్రీ జె. వై. నారాయణ చేసిన ఆరోపణను ఖండిస్తూ గుంటూరు జిల్లా యస్.యస్.పి. కార్యదర్శి శ్రీ సంబారి సుబ్బారావు ఒక ప్రకటన చేశారు.

"నవంబరు 2 న ఆంధ్రబంద్ ఉద్యమాన్ని విచ్ఛిన్నం చేయడానికి కర్రలూ కటారులతో వీధులో ప్రదర్శన చేసిన కాంగ్రెస్ జనసంఘ నాయకులు అక్టోబరు 31 న కమ్యూనిస్టుపార్టీ కార్యాలయం తగలబెట్టబడుతూన్నప్పుడుకేకలేయించినారు. ఇది వారికి. వారి మిత్రులైన దుర్యోధనులు లాంటివాయకంగా పుంతలపేసిన కారణం?"

శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తి స్మారక సంచిక తమ భారతీ సమితి తరఫున ప్రచురించబడుచు కనుక వ్యాసములను వచ్చునట్లు భారతీ సమితి కార్యదర్శి, పామర్రు (పోస్టు) నడివాడ తాలూకా, కృష్ణాజిల్లాకు పంపించాలని కోరుకున్నారు.

శ్రీకాకుళంలో ఏటి కాల్వల ఆయకట్టుకు పారుదల సౌకర్యాలు

శ్రీ లచ్చన్న డిమాండ్

హైదరాబాద్, నవంబరు 10

శ్రీకాకుళంలో వంశధార, నాగావళి, మహేంద్రతనయ మొదలగు నదుల కాల్వల కింద, ఇతర చిన్న చిన్న ఏటి కాల్వల కింద పున్న ఆయకట్టులకు నీరందించే ఏర్పాట్లు ప్రభుత్వమే చేయాలనికోరుతూ ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ గౌతు లచ్చన్న పత్రికా ప్రకటన చేశారు.

ఆయన ప్రకటనలో ఇలా వుంది:

"రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో వర్షాభావం వల్ల కడుపు పరిస్థితులు ఏర్పడినట్లు మా పార్ట

భూసంస్కరణలకు పంగనామాలు దిద్ది, రైస్ మిల్లర్లకు 'ఆహార కార్పొరేషన్'చే ఉపకారంచేయిస్తే అధికోత్పత్తి ఎలా సాధ్యం?

అర్థనాదు దేశంలో ఏ మూల చూచినా ఆకాశ ప్రజలకు ఆహార ధాన్యాల కొరత. అధికధరలు, చాలీ చాలని వేతనాలు, అంతులేని నిరుద్యోగం నృత్యంచుచున్న ప్రభుత్వ అసమర్థ ఆర్థిక విధానాలే ప్రధాన కారణం. దేశం స్వాతంత్ర్యం పొంది 20 వ సంవత్సరంలో ప్రవేశించిన, మూడు పంచవర్ష ప్రణాళికలు ముగిసి నాల్గవ ప్రణాళిక రూపొందించుకొంటున్న యీ తరుణంలో బాడా దేశంలో ఆహార పరిస్థితిగురించి ఆలోచించుకుంటే చాలా బాధ కలుగుచున్నది. దేశంలో ఉత్పత్తి అయిన ఆహార ధాన్యాలు దేశజనాభాకు చాలని పరిస్థితిలో విదేశాలనుండి దిగుమతి చేసుకొనుట తప్పనిసరి. కాని దేశంలో వున్న కొరతను ఎల్లకాలం పిచ్చే ధాన్యాల దిగుమతులపై ఆధారపడే విధంగా ప్రణాళికలను రూపొందించుట ప్రమాదకరం, విదేశాలనుండి దిగుమతి చేసుకొనకుండా దేశంలో మనకు సరిపడు ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేసుకొనలేమా?

నిజంగా మనకు ఇంతకొరత వుందా?

మనకు నిజంగానే యింత కొరత రావటం తప్పదా అని ఆలోచించవలసి వస్తుంది. మన ప్రణాళికలను వ్యవసాయాభివృద్ధికి తగినంత ప్రాముఖ్యత యిచ్చి తగిన వసతులు చేకూర్చితే మనదైనవసరాలకు సరిపడు ధాన్యం పండించుట అసాధ్యమైన విషయంకాదు. ఇప్పుడు మనం విదేశాల నుండి దిగుమతి చేసుకొంటున్న ఆహార ధాన్యాలు 60 లక్షల టన్నులమాత్రమే. దీనికి ప్రతి సంవత్సరం మనం ఖర్చు చేయుచున్న సొమ్ము సుమారు 260 కోట్ల రూపాయలు. అనగా, సంవత్సరం దిగుమతులకు ఖర్చుచేసిన సొమ్ముతో 2 నాగార్జునసాగర్ ప్రాజెక్టులు కట్టుటకు దరిదాపు సరిపోతుం దన్నమాట. ఇటువంటి పరిస్థితిలో దేశంలో ఇప్పటికే నిర్మాణంలో వున్న ప్రాజెక్టులను ఎట్టి రాలయినా చేయక సత్వరమే పని పూర్తి అయ్యేటట్లుచేసి ఆ ప్రాజెక్టులవల్ల నాగులోనికిపచ్చు లక్షలాది ఎకరాలను సస్యశ్యామలమైన పంట పొలాలుగా మార్చుటకు అవసరత చూపుట, ఇంకా దేశంలో అవసరము, సాధ్యము అయిన చిన్న పెద ప్రాజెక్టులను క్రమానుగతంగా ప్రణాళికలో చేర్చి కొట్టుకొంటి పీనుగా పడివున్న భూములకు వృథాగా సముద్ర గర్భంలో కలిసిపోతున్న వన జీవనదుల నీటిని మళ్లించి బంగారు పంటలు పండించుటకు మంచిది అవసరమూ కాదా? ఏనాడో పూర్తి కావలసిన నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణం కుంటినడుచుట మన ఆహార ధాన్యాల ఉత్పత్తికి, జాతీయసంపదకు కలిగిన నష్టాన్ని ప్రభుత్వ గమనంలో తీసుకొంటుందా? తీసుకొంటే ప్రభుత్వం యిటువంటి ఉపేక్షపై ఖరీ అవలంబించుట సాధ్యంకాదు. మనమూడవ ప్రణాళికలక్ష్యం ఆహారధాన్యాల ఉత్పత్తి మొత్తం 1000 లక్షల టన్నులుకాగా ఉత్పత్తి అయిన మొత్తంధాన్యం 884 లక్షల టన్నులు మాత్రమే. అంటే మనం పెట్టుకొన్న అతి సాధారణమైన లక్ష్యంకూడా చేరలేక 116 లక్షల టన్నులు తక్కువ పండించుకొన్నాము. అంటే మనం దురాశకు పోయి శక్తికి మించిన అంచనాలు వేసుకొని పై లక్ష్యం పెట్టుకొన్నామా? లేక మన లక్ష్యాన్ని చేరుకొనుటకు అవసరమైన వసతులు అందచేయుటలో లోపమా?

పరిశీలించితే పై లక్ష్యం మనకు ఏమంత పెద్దదికాదు. సాధ్యంకానిదీకాదు. ఎలాచెప్పి మన ప్రభుత్వం మన వ్యవసాయాభివృద్ధికి తగిన ప్రోత్సాహం, అవసరమైన వసతులు సమాహర్చలేకపోవుటయే ప్రధానకారణం. ఈనాడు రైతుకు సరాలంలో ఎరువులు లభించుటలేదు. వాతావరణంపై ఆధారపడే మన రైతులు యీనాటికి ప్రధానంగా వంటలు పండించవలసివస్తుంది. నీటివసతులు పెరుగు పర్చుటకు, ఋణసౌకర్యం కష్టం నుండి సస్యరక్షణ చేయుట రసాయనికపు పెరుపులు ఏ రకం భూములకు ఏ వంటలకు ఏది ఎంత అవసరమో ఆ ప్రకారం సకాలంలో అందచేయుట. వ్యవసాయపు పెట్టుబడులకుగాను రైతులకు పరపతి సౌకర్యం కలిగించి తక్కువ వడ్డీలకు ఋణములు విరివిగా మంజూరు చేయుట ప్రభుత్వ కనీసబాధ్యతగా గుర్తించాలి. ఈనాడు కూడా పేరుకి కొన్ని సౌకర్యాలు రైతుకు కలుగచేసినట్లు ప్రభుత్వం చెప్పకొనవచ్చు. కాని యిప్పుడు ప్రభుత్వం వారు యిచ్చే ఏ రకపు సహకారంకూడా రైతులు సక్రమంగా ఉపయోగపడుటలేదనుట నిస్సందేహము.

కలవారిచేతుల్లోపడుతున్న వ్యవసాయాభివృద్ధి అప్పులు

ఉదాహరణకు సమితులలో యిచ్చే వ్యవసాయాభివృద్ధి ఋణాలు రైతుల అవసరములకు పరిమాత్రం సరిపోవు. కాబట్టి వచ్చిన మేరకు పలుకుబడి గలిగిన పెద్దలకు ప్రభుత్వం అనుయాయులకు మాత్రమే ఉపయోగపడుచున్నదని అందరు గుర్తించుచున్న నిజమేయే, అనడంలో వ్యవసాయ శాఖాధికారు అధికోత్పత్తికి అవసరమైనంత సలహా అయాచితంగా యిస్తూవుంటారు. కాని అందుకు అవసరమైన ఎరువులు లభించుటలేదు. వాటికొరకు ఉద్దేశించి చెప్పుతూ దానికి అందచేయుటలోనే ఆశ్రమలుపుచున్నారు. ఒక్క బస్తా వేయవలసినదానికి రెండు కిలోలు పంపకం చేస్తున్నారు. 34 రూపాయలు అమ్మవలసిన ఎరువుల బస్తా 130 రూపాయలుబ్లాక్ మార్కెట్టులో అమ్ముచున్నది. మురుగునకు కాల్వలు మరమ్మత్తులకు ప్రభుత్వం యిచ్చే సొమ్ము నూటికి 25 వంతులు కూడా సక్రమంగా ఉపయోగపడుటలేదు.

రికార్డుల్లోమాత్రం కావలసినంత 'అభివృద్ధి'

అవినీతిపరులైన కంట్రాక్టర్లు, లంచగొండి ఉద్యోగులు యీ సొమ్ము నంతా దిగమ్రింగుచూ రికార్డులలో మాత్రం పనులు జరుగుచున్నట్లు చూపుటలో సమర్థులైవున్నారు. ఈ పరిస్థితులలో రైతుకు నిరాశా నిస్పృహలు చెంది అధికోత్పత్తి ఏమిచేయగలదని మన మాశించగలం? కాబట్టి ఇటువంటి పరిస్థితు లన్ని పోవాలి.

ఈనాడు దేశం మొత్తంపై సాగవుచున్న భూమి 34 కోట్ల 30 లక్షల ఎకరాలుమాత్రమే కాని యింకా సాగుకి లాయకైన భూమి 12 కోట్ల 40 లక్షల యకరాలు. ఎట్టి పంట పండించకుండా మిగిలివున్నట్లు ప్రభుత్వలెక్కలు తెలుపుచున్నవి. మన ఒక్క ఆంధ్ర రాష్ట్రంలోనే 41,19,437 యకరాల బంజరుభూమి వున్నట్లు తెలుస్తున్నది. ఈ భూమి నంతా భూమి లేని పేద రైతాంగానికి, వ్యవసాయ కూలీలకు పంచి వ్యవసాయపు పెట్టుబడులకు గాను, దీర్ఘకాల ఋణములు అందచేస్తేనూ, నీటి వసతులు కల్పించుటను ముఖ్యమైన ప్రాజెక్టులు అన్ని పీలయినంత త్వరగా నిర్మించుటకు పూనుకొనగలిగితేనూ అధికోత్పత్తి ఎందుకు సాధ్యంకాదు. భూమిపై

శ్రీ రెడ్డికొండలరావు

ఆం॥ గో॥ జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యుడు

గుత్తాదారులను తొలగించి భూసంస్కరణలు సక్రమంగా అమలు జరుపుట అత్యవసరమని మన ప్రణాళికా సంఘమువారు, వివిధ పార్టీల, ప్రజాసంఘాల నాయకులు ఆందోళన చేస్తున్నా యింతవరకు భూసంస్కరణలను ఎందువల్ల అమలు జరపలేకపోయారు?

భూసంస్కరణలకు పంగనామాలు

ఈప్రభుత్వందానికి ఒకేకారణంపేర్కొనవచ్చు. ఈ ప్రభుత్వం ప్రధానంగా భూస్వాములు, భాగ్యవంతుల ప్రభావంతో వారి అంతదండలతో అధికారంలోకి వస్తూ వారి ప్రతినిధులతో నిండివున్న ప్రభుత్వం. కాబట్టి భూసంస్కరణలను బుటదాఖలాచేసి భూసంస్కరణలు అన్నమాటకే విపరీతార్థం కల్పించుకున్నదీ ప్రభుత్వం. ఈ ప్రభుత్వ ధర్మమా అంటూ భూసంస్కరణలు చేయుటకు భూమి ఎక్కడ మిగిలి యున్నదని కొందరు ప్రశ్నించుచున్నారు. నిజమే భూమి భూస్వాముల చేతులనుండి హరించివేయబడి పాలపరకు అన్యాక్రాంతం జరిగిపోయిననూట వాస్తవమే కాని భూమి అంతా మొత్తంగా పంపకానికి మిగలకుండా పోలేదు. కొంత భూమి పోయినా యింకా అనేక వేల ఎకరాల భూమి పంపకానికి వచ్చే మార్గాలు లేకపోలేదు. గతంలో ఒక్క భూస్వామి పేరుతో మాత్రమేవుండే భూమి, భూసంస్కరణల పట్టం వస్తుందనే ప్రచార భయంతో యిప్పుడు మొత్తం కుటుంబ సభ్యులు అందరి పేర్లతో అక్రమ పంపకాలు జరిగిన అదేవస్తి ఒక్కరి పేరుతోకాకుండా తన యింట్లోవారి అందరి పేర్లతోను అదే మొత్తం ఆస్తిపై యాజమాన్యం గలిగి ఇప్పటికి హక్కుకలిగి అనుభవించుచుండుట మనకు తెలిసిన భూస్వాముల భూమిని పటుంబ పరిమితిపై పట్టుచేసి భూసంస్కరణలు అమలుజరిపినచోట భూమి, పంపకానికి నిస్సందేహముగా మిగులుతుంది.

భూస్వామ్యవర్గం కుంటి వాదనలు

ఇప్పుడు భూస్వాములు సాధారణంగావేసే ప్రశ్న ఒకటి వుంది. భూసంస్కరణలుచేసి పేదవానికి భూమి పంచితే తింటానికే తిండి లేనివాడు భూమి ఎట్లు సాగుచేయగలడు అని. భూమి చిన్న చిన్న క్షేత్రాలుగా విభజించేకంటే ఒకే యజమాని చేతిలోవుంటే ట్రాక్టర్లు మొదలైన ఆధునిక యంత్రసహాయంతో సమర్థవంతమైన పద్ధతులు ఎన్నుకుని అధికదిగుబడి సాధించగలరు అని కూడా ప్రశ్నించుట కద్దు. ఈవాదన ప్రస్తుత ప్రభుత్వ విధానాల ఫలితంగా వాస్తవంగానే కన్పించవచ్చు. అధికోత్పత్తి చేయాలనే వ్యాపార దృక్పథంతో భూస్వామి పెట్టుబడి పెట్టుటలో సమర్థుడు అయితే కావచ్చు. కాని కష్టపడి పనిచేయుటలోను, తన సస్యాలను రక్షించుకొనుటలోను ఎంతమంది జీతగాండ్రను, కూలీలను పెట్టి పోషించినా, అహర్నిశలు కష్టించి స్వయంగా కృషిచేసే పేద రైతుకృషికి దీటుకాదు. చిన్నరైతులుమాదా తగిన పెట్టుబడి అవసరమైన సమయాలు కలుగచేసిన ఎడల ఏ భూస్వామికి తీసిపోనంత సాగుబడి వుత్పత్తి చేయగలరనుటలో సందేహంలేదు. రైతుకు వ్యవసాయం జీవనాధారం. అయితే భూస్వామికి వ్యాపారాభివృద్ధికాదు జీవనాధారానికిగాను వ్యవసాయానికి రైతుయిచ్చే ప్రాముఖ్యత, శ్రద్ధ భూస్వామికి సహజంగా లోపిస్తాయి. కాబట్టి భూ సమస్య పరిష్కారంకావాలి. రైతుకు పనికి తెలిసిన భూస్వాముల భూమిని పటుంబ పరిమితిపై పట్టుచేసి భూసంస్కరణలు అమలుజరిపినచోట భూమి, పంపకానికి నిస్సందేహముగా మిగులుతుంది.

రాజకీయ బాధితులకు పేదల సాగులోని బంజరు భూముల కేటాయింపు

మానుకోట, నవంబరు 9

వరంగల్ జిల్లా మానుకోట తాలూకాలో పీదలు సేద్యంచేస్తున్న ప్రభుత్వభూములపైకి రాజకీయ బాధితులను ఉసికొల్పుతున్నారు. కష్టపడి పేదలు సాగును తెచ్చిన భూములను రాజకీయ బాధితులకు కేటాయించు చున్నారు.

లోగడ కందాలపల్లి గ్రామంలో పేదలు సేద్యం చేస్తున్న అడివి బంజర్లను మానుకోటపట్టణంలోని శ్రీ లప్పె వెంకటరాజయ్య మున్నగువారికి 30 ఎకరాలు యిచ్చారు. పేదలు తమ భూముల నుండి పేదలు కాటంకా నిల్చుచున్నారు. రాజకీయ బాధితుల పేర యిచ్చిన పట్టాలో ఈ పేదల కష్టార్జితాలే భూములున్నవి.

ఈమధ్యనే కొనల్లదేవిపల్లెలో సర్వే నెంబరు 121 మింజుములె సుమారు 24 ఎకరాలు బంధరాయి అగ్రాస హరిజనులు కాయస్తుచేసుకొన్నారు. 8-9 సంవత్సరములు అయినవి. బాపులు త్రవ్వుకొన్నారు. పరిపాలాలు కూడా చేశారు.

ఈ భూమినే మానుకోట తహశీల్దారుండి యం. రాజేశ్వర్‌వర్మకు సుమారు 10 ఎకరాలు రాజకీయ బాధితుడుగా పట్టాయిచ్చుటకు ఆర్డరు యిచ్చారు. హరిజనులు తాము కష్టించి సాగును తెచ్చుకొన్న భూములను వదలమని కొనక ప్రాణాలైనా వదలుతామని పట్టుదలతో వున్నారు. వరంగల్ కలెక్టరు మానుకోటకు వచ్చిన సందర్భంగా అక్టోబరు 25 తేదీ నాడు తమను బేదఖలు చేయవద్దని యం. రాజేశ్వర్‌రావు యిచ్చిన పట్టాలను క్యాన్సల్ చేయమని దరఖాస్తు యిచ్చారు. అది పరిశీలనకు తహస్సీల్దారుకే ఎంపినట్లు తెల్సినది. హరిజనులు ఈ భూముల పట్టాలకై ఎన్నో దరఖాస్తులిచ్చారు.

ఇదే తాలూకాలోని బొజ్జన్నపేట గ్రామములో హరిజన వెంకటి నుండి సేద్యం చేస్తున్న బంధరాయిభూమిని మానుకోట పట్టణంలోని గుండవీరయ్య, లక్ష్మీనారాయణలను రాజకీయ బాధితులను తలా 10యకరాల చొ॥ పట్టా యిచ్చుటకు ఆర్డర్ యిచ్చారు. దీనిపై హరిజనులు పేరకైన పాలిట వ్యవసాయ హరీలు, పాల ఆందోళన జెందుచున్నారు. తాము జీవనము లేకుండా ఈ భూముల పట్టాలను లోగడనే ఇచ్చిన దరఖాస్తులను ఖాతరు చేయాలని తాము సేద్యం చేస్తున్న భూములపైకి రాజకీయ బాధితుల కేటాయింపు రద్దు చేయాలని కోరుచున్నారు. (వి. వి.)

ఆర్.ఎ.ఎం.పి. లకు సర్టిఫికెట్లు జారీ చేసే అధికారం కలుగజేయాలని ప్రదేశ్ ఆర్.ఎ.ఎం.పి. సభ తీర్మానం

తెనాలి, నవంబరు 13

రిజిష్టర్ పొందిన వైద్యులెల్లరకు తమవద్ద చికిత్సపొందిన రోగులకు సర్టిఫికెట్స్ యిచ్చే అధికారమును కలుగచేయవలసిందిగా ఆయుర్వేద బోర్డును ప్రభుత్వము వారిని కోరుచూ ఆంధ్రప్రదేశ్ రిజిష్టరు ఆయుర్వేదిక్ మెడికల్ ప్రాక్టిషనర్స్ మహాసభలో తీర్మానించారు.

నవంబరు 9 న తెనాలిలో డాక్టర్ వనువు లేటి కృష్ణమూర్తి అధ్యక్షతన ఈ మహాసభ జరిగింది. సభలో యీ దిగువ తీర్మానములు నామోదించారు.

వెన్యూలు ఫీజులు తీసివేయవలసినదిగాను, అట్లు తీసివేయుటను వీలులేని యెడల 10 రు. నుండి ఒక రూపాయి 50 పైసలుగా మార్చవలసినదిగా ఆయుర్వేద బోర్డు వారిని ప్రభుత్వము వారిని కోరారు.

సంఘ సామాన్య సభత్యము 2 రు. లుగా నిర్ణయించవలసినది.

ఈ సంఘమును ఆంధ్రప్రదేశ్ రిజిష్టరు ఆయుర్వేదిక్ మెడికల్ ప్రాక్టిషనర్స్ అసోసియేషన్" అను పేరుతో రిజిష్టర్ చేయుటకు తీర్మానింపవలసినది.

రిజిష్టరైన ఆయుర్వేద వైద్యులెల్లరకు సుందుల తయారీలో పనికివచ్చు సాదకసము ఇంగితీకము మొ॥ కంట్రోల్ వస్తువుల సందచేయవలసినదిగా ప్రభుత్వము దాన్ని కోరుచూ తీర్మానించారు.

ఆయుర్వేద ఫార్మసీల రిజిస్ట్రేషన్‌కు నిర్ణయించిన ఫీజును 151 రూపాయల 50 పైసలుగా హెచ్చవలసినదిగా ఆయుర్వేద బోర్డు వారిని ప్రభుత్వమువారిని కోరుచూ తీర్మానింపవలసినది.

1967 సంవత్సరమున నామినేట్ చేసిన సెంట్రల్ బోర్డును కొనసాగించుట అక్రమమని ఈ సభవారు అభిప్రాయపడుచూ ఆ బోర్డును రద్దు చేసి, సెంట్రల్ ఎన్నికలను వెంటనే జరుపవలసినదిగా ఈ సభవారు కోరుచూ తీర్మానించారు.

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లాలలోను ఈ సంఘ అనుబంధ శాఖలను స్థాపించుటకు నిర్ణయిస్తూ తీర్మానింపవలసినది.

ఈ క్రింద వార్షిక ఈ సంఘ కార్యవర్గ ఎన్నికయినట్లు ఎన్నుకోవలసినది.

అధ్యక్షులు శ్రీ మచుపులేటి కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు శ్రీ ఘాతిపాక సీతారామశాస్త్రి, శ్రీ గోగినేని వెంకట సుబ్బయ్యచౌదరి, శ్రీ బొగ్గారపాటి వెంకటేశ్వరరావు, శ్రీ మాచి సుంట రాధాకృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శులు శ్రీ జి.జి. శ్రీనివాసరావు సహాయ కార్యదర్శులు శ్రీ ఎస్. వెంకటాచార్యులు, శ్రీ పెద్దింటి వెంకటాచార్యులు, శ్రీ కె. రాఘవాచార్యులు, శ్రీ సూరూరు మనమ్మరాయ ఇంకా 19 మంది కార్యవర్గ సభ్యులు.

బంగోలులో సాంస్కృతికోత్సవాలు

ఒంగోలు, నవంబరు 10

ఒంగోలు (ప్రస్తు) ఆకాశవాణి వారిచే ప్రసారా సాంస్కృతికోత్సవాలుగా నాటిక, ఏకపాత్రాభినయం పోటీలు నిర్వహించబడినవి. యస్. యస్. యూనియన్ ఒంగోలు వారిచే "పదర్శింపబడిన" మంచితెర" అను నాటికను ప్రథమ బహుమతి యిస్తుపడినది. ద్వితీయ బహుమతి "నాటికలోని పుత్తడి హాస్యనటుడు నటరాజకళా సమితి పెదమిట్టుపాలెం పిచిలివారికి యిస్తుపడినది. ఏకపాత్ర రంగహాల్ రౌడీ" పాత్రధారునికి బహుమతి యివ్వబడినది.

నాగార్జున సాగర్‌కు అవసరమైన నిధుల కేటాయింపు తక్షణమే జరగాలని కమ్యూనిస్టుశాఖ డిమాండ్

విజయపురి, నవంబరు 9

నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన నిధులను వెంటనే కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరుచూ నాగార్జున సాగర్ కమ్యూనిస్టుశాఖ డిమాండ్ చేసింది.

భారత కమ్యూనిస్టుపార్టీ నాగార్జునసాగర్ శాఖ నవంబరు 6 న సమావేశమై సమర సమితి యిచ్చిన పిలుపును అనుసరించి 2 వ తేదీన జరిగిన సాగర్ బంద్ విషయాలను పర్యించారు కుక్కఫ్యాక్టరీ ఉద్యమం సందర్భంలో కేంద్రం తీవ్ర పరిణామాలను ఎదుర్కొనవలసి వస్తుందని, మే నెలలో కాకినాడలో జరిగిన కాంగ్రెస్ రాజకీయ మహాసభలలో శ్రీ భక్తవత్సలం రామమూర్తి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని, కేంద్ర మంత్రులు ఆంధ్ర ముఖ్యమంత్రిగల మహాసభలో ఏకగ్రీవంగా ఆమోదించిన విషయాన్ని, ఈ నాడు కాంగ్రెస్‌నాయకులు మరచిపోయినట్లున్నారు. ఆంధ్ర అంతటా పెద్ద ఎత్తున ఆందోళనలుజరుగుతున్నా, రాసున్నవి ఎన్నిక లయినా, కాంగ్రెస్‌వాదులకు, కనువిప్పు కలుగలేదంటే ప్రతి ఒక్కరూ ఆశ్చర్యపోతున్నారు.

ప్రధాని ఒక కమిటీని వేశారనీ, ఆ కమిటీ విశాఖలోనే నిర్మించాలని సిఫార్సు చేసిందనీ, పార్లమెంటులో ఈ సంగతిపై ప్రధాని ప్రకటన చేస్తారని, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నచ్చచెప్పినంతమాత్రాన, ఏ అభ్యంతరమైన హామీని పొందకుండా తన 20 రోజుల దీక్షను బూడిదలో పోసిన పన్నీరుగా చేసుకున్నారు శ్రీ అమృతరావు.

అసలు శ్రీ అమృతరావు నిరాహారదీక్ష ప్రారంభించకపోతే విద్యార్థుల ఆందోళనే ఉండేదికాదు. సమస్య సవరీకృతంకాకుండా, ఎంతోమంది అమాయక విద్యార్థులు ప్రాణాలు అర్పించినసంగతి అయినాగు రిందట, కేవలం విద్యార్థులను రొంపిలోకిదోసి తాను రాజీనామాచేసినవారికి ఆ రాజీనామాలు ఆమోదించి తన 20 రోజుల దీక్షను బూడిదలో పోసిన పన్నీరుగా చేసుకున్నారు శ్రీ అమృతరావు.

శ్రీ అమృతరావు నిరాహారదీక్ష విరమించినా, ఆంధ్రావనిలోని కళాశాలలు, పాఠశాలల విద్యార్థులు మాత్రం ప్రధాని నిర్దిష్ట ప్రకటన వెలువడేవరకూ తమ నిరాహార దీక్షలు, ఆందోళన విరమించేదిలేదని ప్రకటించి నిరవధికంగా కొనసాగిస్తున్నారు.

ప్రధాని పార్లమెంటులో చేసిన ప్రకటన విన్న ప్రతి ఒక్క ఆంధ్రుడు ఆశ్చర్యపోయారు. ఆంధ్రప్రజానీకం ఆశించిన ఆశలన్నీ అడియాసలయ్యాయి. అందుకే కాబోలు శ్రీ అమృతరావు దీక్ష విరమించినా, విద్యార్థులు మాత్రం ప్రధాని ప్రకటన విన్నతరువాతనే తమ దీక్షలు విరమించేదీ లేనిదీ యోచిస్తామని ప్రకటించారు. కొనసాగిస్తున్నారు. ఆ తర్వాత దాన్ని.

"ఆర్థిక పనరుడ లభ్యమయినప్పుడే 5 వ ఫ్యాక్టరీ విశాఖలోనే నిర్మిస్తామని ప్రధాని ప్రకటన చేస్తే బాగుండేది.

కమిటీని నియమించి వారి సిఫార్సులను ఆమోదించని, గౌరవించని కేంద్ర ప్రభుత్వ వర్య ప్రజామన్నలను పొందడం లేదు.

వెంటనే కేంద్రంలోని ఆంధ్ర మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రకటనకు నిరసనగా రాజీనామా లిచ్చి ప్రకా విశ్వాసాన్ని పొందాలి.

ఇట్లు
కూచి గోపాలకృష్ణారావు,
అంబాజీపేట.

కప్పలదొడ్డి చేనేత సొసైటీలో అక్రమాలు

కప్పలదొడ్డి (కృష్ణాజిల్లా), నవంబరు 4

కృష్ణాజిల్లా కప్పలదొడ్డి చేనేత సొసైటీలో 1959-60 60-61 సంవత్సరాలలో నష్టంవచ్చినట్లు దైరెక్టరు చూపారనీ, అదే సంవత్సరాలలో పరిసర ప్రాంతాలలోనుండే చేనేత సొసైటీలు పెద్దలాభంగా గడించగా ఈ సొసైటీకి నష్టం రావడానికి కారణమేమో వివరణ జరిపించవలసిందిగా సొసైటీకి సందర్శించిన కొందరు బందరు సహకార సంస్థల డిప్యూటీ రిజిస్ట్రారుకు విజ్ఞప్తి పత్రం సమర్పించారు.

గుంటూరు వైద్యోద్యోగ సంఘ తీర్మానాలు

గుంటూరు, నవంబరు 11

ఆంధ్రబంద్ సందర్భంగా నిర్బంధంలో ఉంచబడిన కార్మిక నాయకులను, కార్యకర్తలను విడుదలచేయుట ద్వారా, ప్రభుత్వం తన ఉదార స్వభావాన్ని వ్యక్తంచేయాలని కోరుచూ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ గుంటూరు నిటి బ్రాంచి కార్యవర్గం సమావేశం ఈ నెల 6 న ఒక తీర్మానం చేసింది. శ్రీ జి. సుబ్బారావు అధ్యక్షత వహించారు.

ఉక్కు ఫ్యాక్టరీ ఆందోళనలో అమాయకులు బానిస వారికి జోహారులర్పిస్తూతీర్మానించారు.

ఇటీవల గుంటూరులో జరిగిన అఖిల భారత, ఆంధ్రరాష్ట్ర వైద్య ఆరోగ్య సంస్థల ఉద్యోగుల మహాసభలను విజయవంతం చేసేందుకై అనేక విధాల సహకారమిచ్చి తోడ్పడిన వారందరికీ కార్యకర్తలకూ అభినందనాలందజేస్తూ పురోతీర్మానించారు.

గుంటూరు నిటిబ్రాంచి వార్షిక జనరల్ బాడీ సమావేశం ఈనెల 26 న జరపాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గం ఎన్నుకోబడుతుంది.

తపాలు

ఉక్కు ఫ్యాక్టరీ స్థాపనపై కాకినాడ రాజకీయ మహాసభ తీర్మానం ఏమైనట్లు?

మహాశయా,

విశాఖపట్నంలో సమగ్రమైన ఉక్కు ఫ్యాక్టరీ స్థాపన విషయమై, త్వరలోనే అనగా, మూడునెలల లోపలనే నిర్దిష్ట ప్రకటన జరగాలని, అలా జరగని పక్షంలో కేంద్రం తీవ్ర పరిణామాలను ఎదుర్కొనవలసి వస్తుందని, మే నెలలో కాకినాడలో జరిగిన కాంగ్రెస్ రాజకీయ మహాసభలలో శ్రీ భక్తవత్సలం రామమూర్తి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని, కేంద్ర మంత్రులు ఆంధ్ర ముఖ్యమంత్రిగల మహాసభలో ఏకగ్రీవంగా ఆమోదించిన విషయాన్ని, ఈ నాడు కాంగ్రెస్‌నాయకులు మరచిపోయినట్లున్నారు. ఆంధ్ర అంతటా పెద్ద ఎత్తున ఆందోళనలుజరుగుతున్నా, రాసున్నవి ఎన్నిక లయినా, కాంగ్రెస్‌వాదులకు, కనువిప్పు కలుగలేదంటే ప్రతి ఒక్కరూ ఆశ్చర్యపోతున్నారు.

ప్రధాని ఒక కమిటీని వేశారనీ, ఆ కమిటీ విశాఖలోనే నిర్మించాలని సిఫార్సు చేసిందనీ, పార్లమెంటులో ఈ సంగతిపై ప్రధాని ప్రకటన చేస్తారని, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నచ్చచెప్పినంతమాత్రాన, ఏ అభ్యంతరమైన హామీని పొందకుండా తన 20 రోజుల దీక్షను బూడిదలో పోసిన పన్నీరుగా చేసుకున్నారు శ్రీ అమృతరావు.

అసలు శ్రీ అమృతరావు నిరాహారదీక్ష ప్రారంభించకపోతే విద్యార్థుల ఆందోళనే ఉండేదికాదు. సమస్య సవరీకృతంకాకుండా, ఎంతోమంది అమాయక విద్యార్థులు ప్రాణాలు అర్పించినసంగతి అయినాగు రిందట, కేవలం విద్యార్థులను రొంపిలోకిదోసి తాను రాజీనామాచేసినవారికి ఆ రాజీనామాలు ఆమోదించి తన 20 రోజుల దీక్షను బూడిదలో పోసిన పన్నీరుగా చేసుకున్నారు శ్రీ అమృతరావు.

శ్రీ అమృతరావు నిరాహారదీక్ష విరమించినా, ఆంధ్రావనిలోని కళాశాలలు, పాఠశాలల విద్యార్థులు మాత్రం ప్రధాని నిర్దిష్ట ప్రకటన వెలువడేవరకూ తమ నిరాహార దీక్షలు, ఆందోళన విరమించేదిలేదని ప్రకటించి నిరవధికంగా కొనసాగిస్తున్నారు.

ప్రధాని పార్లమెంటులో చేసిన ప్రకటన విన్న ప్రతి ఒక్క ఆంధ్రుడు ఆశ్చర్యపోయారు. ఆంధ్రప్రజానీకం ఆశించిన ఆశలన్నీ అడియాసలయ్యాయి. అందుకే కాబోలు శ్రీ అమృతరావు దీక్ష విరమించినా, విద్యార్థులు మాత్రం ప్రధాని ప్రకటన విన్నతరువాతనే తమ దీక్షలు విరమించేదీ లేనిదీ యోచిస్తామని ప్రకటించారు. కొనసాగిస్తున్నారు. ఆ తర్వాత దాన్ని.

"ఆర్థిక పనరుడ లభ్యమయినప్పుడే 5 వ ఫ్యాక్టరీ విశాఖలోనే నిర్మిస్తామని ప్రధాని ప్రకటన చేస్తే బాగుండేది.

కమిటీని నియమించి వారి సిఫార్సులను ఆమోదించని, గౌరవించని కేంద్ర ప్రభుత్వ వర్య ప్రజామన్నలను పొందడం లేదు.

వెంటనే కేంద్రంలోని ఆంధ్ర మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రకటనకు నిరసనగా రాజీనామా లిచ్చి ప్రకా విశ్వాసాన్ని పొందాలి.

ఇట్లు
మచుపులేటి కృష్ణమూర్తి,
ప్రధాన కార్యదర్శి,
ఆంధ్రప్రదేశ్ స్వాతంత్ర్య సమరయోధుల సంఘము, తెనాలి.

తెనాలి ఆర్. టి. సి. డిపో; కొన్ని వాస్తవ విషయాలు

మహాశయా,

8-11-66 వ తేదీన "జనశక్తి" లో "అధ్వాన్నముగా యున్న గుంటూరు జిల్లా ఆర్. టి. సి. పరిస్థితి-యూనియన్ కార్యకర్తలపై అమానుష చర్యలు" అను ఒక వ్యాసం పడింది.

అందులో ముఖ్యముగా ప్రాంతంలో డిపో మేనేజరు రాజకీయములకు, కులతత్వమునకు లోనైనారని. ఆర్. టి. సి బస్సులలో కేవలము వారి మనుష్యులే ప్రయాణము చేయుచున్నారనీ, యూనియన్ కార్యకర్తలను వర్కర్లను నిష్కారణముగా హింసించుచున్నారనీ అనేక బురదజల్లే యున్నారనీ, డిపో మేనేజరు కండక్టర్లతో లాలూచి పడి మామూళ్లు ఏర్పరచుకొనుట వలన డిపో ఆదాయము తగ్గిపోయినదని వ్రాశారు. వారికి గుంటూరు డివిజనల్ కంట్రోలర్ గుమస్తు అని కూడా అన్నారు. గీరావులు రెచ్చగొట్టి కార్మికులను బదిలీ చేయుటమే వారిఉద్దేశమని తెలియపర్చినారు. ఈ వైవిధ్యములన్నీ యదార్థదూరము. ఎంప్లాయిస్ యూనియన్ శ్రేయస్సు దృష్ట్యా వ్రాసినదే అయినా ఈ ప్రకటన మూలంగా కార్మికులకు లాభము చేకూరకపోగా వారికి నష్టమే ఎక్కువ చేకూరుతుంది.

ఇకముందు ఇట్టి సత్యదూరమైనవాటిని ప్రచురించవద్దనీ. ఒకవేళ అట్టివి చేరినయెడల డిపో కన్వీనర్ నావంటి వారికి తెలియపర్చకుండ ప్రచురించవద్దని 'జనశక్తి'ని అర్థించుచున్నాను.

తెనాలి డిపో మేనేజరు వచ్చిన తరువాత సర్వీసులు తగినప్పటికీ అదాయము హెచ్చు స్థాయినందుకొన్నది. మరియు కిలు చాలదయా పూరితముగా కార్మికులకు న్యాయము చేకూర్చినవైయున్నవని తెలియజరచుచున్నాను.

ఇట్లు
కె. కోటేశ్వరశర్మ
డిపోకన్వీనర్
ఆర్. టి. సి. యంప్లాయిస్ యూనియన్ తెనాలి డిపో.

పాలకేంద్రాలు, చిమ్మచీకట్లు

అయ్యా

విజయవాడలో పాల కేంద్రాలు తెల్లవారుజామున 4, 4.30 గంటలకు తెరవబడుతున్నాయి. సరిగా అంతకుముందే పట్టణంలో అనేక ప్రాంతాలలో వీధి దీపాలు ఆర్పివేయడం జరుగుతూ వుంది.

చిమ్మచీకటిలో పసిపిల్లలు, స్త్రీలు, వృద్ధులు పాలకేంద్రాలక

కేరళ ప్రతిపక్షాల ఒప్పందం జాతీయస్థాయిలో ఐక్యతకు దోహదకారిగా వుండాలి

ఇందుకు భారతకమ్యూనిస్టుపార్టీ సిద్ధమేనని శ్రీ అచ్యుతమీనన్ ఉద్ఘాటన

కాలికట్, నవంబరు 13

కేరళలో ప్రతిపక్షపార్టీలు సాధించిన ఐక్యత, జాతీయస్థాయిలో అలాంటి ఐక్యత సాధింపబడడానికి దోహదకారిగా వుండాలి జాతీయ స్థాయిలో యిలాంటి ఐక్యతను సాధించడానికి మా పార్టీ అవసరమైన త్యాగాలను చేయడానికి సిద్ధంగా వుందని కేరళరాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ సి. అచ్యుతమీనన్ నేడిక్కడ అన్నారు.

శ్రీ అచ్యుతమీనన్ నేడిక్కడ జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ యిలాఅన్నారు.

జాతీయ స్థాయిలో యిలాంటి ఐక్యతను సాధించినప్పుడే కాంగ్రెస్ తప్పుడు విధానాలకు వ్యతిరేకంగా మనం తీవ్రంగా పోరాడగలం.

ముఖ్యంగా కాంగ్రెస్ తప్పుడు విధానాల కారణంగా, అనేక ప్రక్కలనుండి, దేశానికి ఆర్థిక క్లిష్టతలతోపాటు, స్వాతంత్ర్యానికి ప్రమాదం యేర్పడింది. ఈ సంక్షోభాన్నుండి దేశాన్ని తప్పించాలంటే, ప్రతిపక్ష పార్టీల ఐక్యతే శరణ్యం. జాతీయ స్థాయిలో ఐక్యత సాధించడానికి మా పార్టీ అవసరమైన త్యాగాలను చేయడానికి, సిద్ధంగా వున్నది. ఇందుకు యితర పార్టీలు గూడా సన్నద్ధం గావాలి.

బెంగాల్‌వామపక్షాల సంప్రదింపులు విఫలమయినందుకు శ్రీ అచ్యుతమీనన్ తీవ్ర విచారం తెలియజేశారు. ఇతరుల లొసుగులు కనిపెట్టడం మానుకొని, అన్నిపార్టీలు యిచ్చి పుచ్చుకొనే విధానాన్ని అనుసరిస్తే ఏ సమస్యనైనా, పరిష్కారమార్గం కనుగొనడం కష్టమేమీకాదని అన్నారు. విశాఖపట్నంలో ఉక్కు ఫ్యాక్టరీని నిర్మించాలన్న ఆంధ్రుల డిమాండ్‌నుబలపరుస్తూ,ప్రభుత్వం ఆ ప్రజల మనోభీష్టాలను గౌరవించగలదని అనుకొంటున్నామని అన్నారు.

పార్లమెంటు సీట్లపై చర్చలు వాయిదా

కాలికట్, నవంబరు 13

కేరళలో పార్లమెంటరీ స్థానాల కేటాయింపులకోసం జరుగుతున్న 7 ప్రతిపక్ష పార్టీల సమావేశం వాయిదాపడినట్లు నేడు కేరళ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ సి. అచ్యుతమీనన్ ప్రకటించారు.

13 పార్లమెంటు సీట్ల కేటాయింపులకు సంబంధించి, సాధారణ ఒప్పందం కుదిరిందని, ప్రతిపక్ష ఐక్యసంఘటన నాయకులు చెప్పారు. దీనిప్రకారం, మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీకి 6, భారత కమ్యూనిస్టుపార్టీకి 3, ముస్లిమ్‌లీగ్‌కు 2, యస్. యస్. పి., ఆర్. యస్. పి. లకు చెరి ఒకటి.

పలక్కాడ్‌లో రెండు సీట్లు కావాలని యస్. యస్. పి., ముస్లిమ్‌లీగ్ కోరుతున్నాయనీ, అలాగే దక్షిణ తిరువాన్కూరు ప్రాంతంలో యింకా కొన్నిసీట్లు కావాలని ఉభయ కమ్యూనిస్టుపార్టీలు కోరుతున్నాయని చెప్పారు. ఎర్నాకులంలో జరిగే సమావేశంలో ఈ సమస్యలపై వివరంగా చర్చింపగలమని అన్నారు. ఈ చిన్న సమస్యలపై చర్చల వైఫల్యం కాబోవని అన్నారు.

పార్లమెంటు స్థానాల కేటాయింపు తరువాత మీదటనే యే పార్టీకి ఎన్ని శాసనసభ స్థానాలు యిచ్చేదీ ప్రకటింపబడుతుందని అన్నారు.

గత రాత్రి జరిగిన ఒప్పందం ప్రకారం, మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీకి 63, భారత కమ్యూనిస్టుపార్టీకి 24, యస్. యస్. పి. 23 ముస్లిమ్‌లీగ్ 15, ఆర్. యస్. పి. 5, కర్షక లోక్‌దళాలపార్టీకి 3 వస్తాయని అన్నారు.

బహుశా పలక్కాడ్ ప్రాంతంలో ఒక స్థానాన్ని మార్క్సిస్టుపార్టీ కే, యస్. పి. కి యివ్వవచ్చునని అన్నారు.

ఆర్. యస్. పి. పోటీచేసే 5 స్థానాలలో ఒకస్థానం తిరువనంతపురం జిల్లాలో యస్. యస్. పి. యిస్తుందని మిగతావాటాలుగు స్థానాలకు కిస్లిన్‌తో పోటీచేస్తుందని అన్నారు.

మిహిర్‌సేన్ స్వదేశంరాక

కలకత్తాలో ఘన స్వాగతం

కలకత్తా, నవంబరు 13

ఇటీవల పెనామా కాలువను యీదిన భారతీయ గజ యీతగాడు శ్రీ మిహిర్‌సేన్, యీ రోజు ఉదయం హాంగ్‌కాంగ్‌నుండి, యిక్కడకు వచ్చాడు. దక్షిణ విమానాశ్రయంలో ఆయనకు వలుపుపుపుర ప్రముఖులు, పౌరులు ఘనస్వాగత మిచ్చారు.

సుదూరమైన సముద్రాల్లో యీదే కార్యక్రమాల్ని తాను ముగించుకున్నానని, ఇక తాను యిలాంటి కార్యక్రమం తలపెట్టబోవడంలేదనీ ఆయన పత్రికలవారికి చెప్పారు.ప్రస్తుతానికిహుమెన్ కాలువలో తాను దాటలనికూడా తాను అనుకొవడంలేదని ఆయన అన్నారు."నేను పెట్టుకున్నలక్ష్యంసాధించాను. ఇకనిప్పుడు నా దేశానికి, ప్రజలకు సేవ చేయాలనుకుంటున్నాను అని ఆయన తన భవిష్యత్కార్యక్రమం గురించి స్థూలంగా చెప్పారు.

రాజకీయాల్లో ప్రవేశించాలనుకుంటున్నారా! అని అడిగిన ఒక విలేకరి ప్రశ్నకు జవాబుగా ఆయన 'అవును, అది సంభవమే' అని జవాబిచ్చారు.

తాను పెనామా కాలువలో యీదినతీరుపై కొన్ని బ్రిటిష్ పత్రికలు చేసిన విమర్శల గురించి ప్రస్తావించి "మధ్యలో ఎక్కడా ఆగకుండా అకాలవను యీదటం ఎవరికీసాధ్యం కాదు "ఆ కాలవనుఎన్నో అరలు, లాకులు వున్నవి. వాటిగుండా, రెండుకోట్ల 60 లక్షం గ్యాలన్ల నీరు ప్రవహిస్తూంటుంది. అందుకని ఎవరైనానరే, మధ్యలో కొంత విరామం తీసుకోవడం తప్పదు." అని ఆయన అన్నారు.

ఈ నెలాఖరికి కాంగ్రెసు అభ్యర్థుల జాబితా

శ్రీ తిమ్మారెడ్డి ప్రకటన

హైదరాబాదు, నవంబరు 14

1967 లో జరగబోయే సాధారణ ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థుల జాబితాను ఈ నెల చివరి వారంలో తుదిరూపం యిస్తారని తెలుస్తోంది.

నవంబరు 27 నుండి కేంద్ర ఎన్నికల సంఘం ఆంధ్రకాంగ్రెసు అభ్యర్థులజాబితాపై చర్చలు ప్రారంభిస్తుందని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వి. తిమ్మారెడ్డి నేడు పత్రికలవారితో చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల సంఘం జాబితా యిదివరకే కేంద్ర ఎన్నికల సంఘానికి పంపబడింది. త్వరలోనే అభ్యర్థుల వివరాలు కూడా పంపబడతాయి.

ఇంతవరకు కేంద్ర ఎన్నికల సంఘానికి తమకు సంబంధించినంత వరకూ ఒకటే అభ్యర్థుల జాబితా పంపబడిందనీ, ప్రదేశ్ కాంగ్రెసుకి కాని, ప్రదేశ్ ఎన్నికల సంఘానికి కాని సంజీవరెడ్డి వర్గం ఎట్టి జాబితా పంపలేదనీ ఆయన తెలియజేశారు. కేంద్ర ఎన్నికల సంఘానికి జాబితా పంపడానికి ఎవరి అభ్యంతరం లేదని అన్నారు. నిజానికి సంజీవయ్య వర్గంతో బాటు మరికొంతమంది కూడా కేంద్ర ఎన్నికల సంఘానికి కొన్ని పేర్లు పంపుతున్నారని చెప్పారు.

కాంగ్రెసు అభ్యర్థులు ఎన్నికయే అవకాశాల్ని విచ్ఛిన్నంచేసే కాంగ్రెసువారిపై తీవ్రమైన చర్యలు తీసుకోడానికి ఆలోచించాలని కాంగ్రెసు అధ్యక్షుడు కామరాజుకి తాను సూచించినట్లుచెప్పారు. ఎన్నికల సమయంలో పరిస్థితులను గమనించడానికి పరిశీలకులను పంపవలసిందిగా కోరనున్నట్లు చెప్పారు.

అసమ్మతి వర్గాలపట్ల సంజీవరెడ్డి సానుభూతి ప్రకటిస్తున్నందున ఆంధ్ర అభ్యర్థులను ఎన్నిక చేయబడ్డారో ఆయనకు ఎట్టి అవకాశం యివ్వరాదని అగ్రనాయకత్వాన్ని అడుగుతారా అని విలేకరులు ప్రశ్నించారు.

సంజీవరెడ్డి కేంద్ర ఎన్నికలసంఘ సభ్యుడనీ, అభ్యర్థులను ఎన్నుకోడంలో వివిధ వ్యక్తులలో ఆయనకుగల పరిచయాలు ఉపయోగకరమని తిమ్మారెడ్డి చెప్పారు.

అభ్యర్థుల విషయంలో అవసరమైన సమాచారం తెలియజెయ్యడంకోసం తాను, ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి అభ్యర్థుల ఎన్నిక సమయంలో ఢిల్లీ వెడతామని చెప్పారు.

చీరాల కార్మిక వివాదం లేబర్‌కోర్టుకు నివేదన

హైదరాబాద్, నవంబరు 13

చీరాల కోఆపరేటివ్ స్పిన్నింగ్‌మిల్లు కార్మిక వివాదాన్ని గుంటూరులోని కార్మిక న్యాయస్థానానికి నివేదించారు.

ఆ మిల్లులోని ఆరుగురు కార్మికులను పనినుంచి తొలగించడంవల్ల ఈ వివాదం ఉత్పన్నమైంది.

ఆఫ్రికాను కబళించడానికి సామ్రాజ్యవాదుల కుట్ర

అప్రమత్తతతో వ్యవహరించాలని ఆఫ్రికా దేశాలకు ఒడింగా హెచ్చరిక

నైరోబీ, నవంబరు 13

ఆఫ్రికా ఖండాన్ని రాజకీయంగా, ఆర్థికంగా, సాంఘికంగా కబళించడానికి సామ్రాజ్యవాదులు చేస్తున్న అన్ని తరహాల ఎత్తులనూ, కుయుక్తులనూ ఒకకంట కనిపెట్టి అప్రమత్తతతో వ్యవహరించాలని కీన్యా ప్రీపుల్స్ యూనియన్‌పార్టీ నాయకుడు ఒజింగా ఒడింగా నేడు ఆఫ్రికా దేశాలను హెచ్చరించారు.

ఆయన ఇక్కడ ఒక పత్రికా సమావేశంలో మాట్లాడుతూ ఆఫ్రికా ఐక్యతాసంస్థ రొడీషియా సంక్షోభంపట్ల అనుసరించిన వైఖరిని విమర్శించారు.

ఆఫ్రికా నుండి వలస వాదాన్ని నిర్మూలించడానికి ఆఫ్రికా ఐక్యతాసంస్థచేసేకృషిని భగ్నంచేయడానికి సాధ్యమైన అన్నియత్నాలను అమెరికా చేస్తున్నదని ఆయన నిశితంగా విమర్శించారు.

రొడీషియాలో స్మిత్‌ముతో తిరుగుబాటును అణచడంలో బ్రిటన్ పూర్తిగా విఫలమైంది. స్మిత్ ముతాతో పోరాడడానికి సైనికులను, ప్రత్యక్ష సైనిక సామగ్రినీ సరఫరా చేయడానికి నిధుల కేటాయింపునకై ఆఫ్రికా ఐక్యతాసంస్థ ప్రస్తుతం సభ్యదేశాలకు పిలుపునివ్వవలసిన సమయం ఆసన్నమైంది. ఆఫ్రికా ఐక్యతాసంస్థ ఇలాంటి పంథాలో కార్యాచరణకు నిర్ణయిస్తే తమ పార్టీ దానిని పూర్తిగా బలపరచడానికి సంసిద్ధంగా వున్నదని ఆయన స్పష్టీకరించారు.

అణ్వాయుధ వ్యాప్తి నిరోధక ఒప్పందం అవశ్యకత

సోవియట్-కెనడాల సంయుక్త ప్రకటన

మాస్కో, నవంబరు 13

అణ్వాయుధ వ్యాప్తి నిరోధక ఒప్పందాన్ని త్వరగా రుమర్చుకోవాలని, సోవియట్ యూనియన్‌టో కెనడాలు నేడొకసంయుక్త ప్రకటనలో కోరాయి.

కెనడా విదేశాంగమంత్రి పార్‌హ్యార్డ్ అయిదురోజుల సోవియట్ పర్యటన అనంతరం యీ ప్రకటన వెలువడింది.

మార్షల్ యూరోజు ఇదివీకే బయలుదేరారు.

మార్షల్ ఆహ్వానాన్ని అంగీకరించి, కెనడాలో పర్యటించడానికి సోవియట్ విదేశాంగ మంత్రి గ్రోమికో సమ్మతించారు.

కెనడాలో కాన్సులేట్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడానికి సోవియట్ ప్రభుత్వం సమ్మతించింది.

ఐ.రా.స. భవిష్యత్ యూరప్ భద్రత గురించి కెనడా విదేశాంగమంత్రి, సోవియట్ మంత్రులతో చర్చలు జరిపారు.

వియత్నాం సమస్యగురించి సంయుక్త ప్రకటనలో ప్రస్తావన లేదు.

అంతర్జాతీయ పరిస్థితి గురించి పరస్పరం అభిప్రాయాలను తెల్పుకున్నారు.

11 జంటల వధూ వరుల దుర్మరణం

జపాన్ విమాన ప్రమాదంలో

టోకియో, నవంబరు 14

కొత్తగా పెండ్లి చేసుకొన్న 11 జంటల వధూవరులు జపానులో సంభవించిన విమాన ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు. సారంతా 'హనిమూన్'కు బయలుదేరారు.

వారితో పాటు ఆ విమానంలో మొత్తం 50 మంది ప్రయాణీకులు మరణించారు.

తొలి వార్తలు

టోక్యో, నవంబర్ 13

నిప్పన్ ఎయిర్ వేస్ (జపాన్)కు చెందిన ఒక విమానం తత్రోజు 51 మంది ప్రయాణీకులతో సహా నేలకూలింది.

జపాన్ ద్వీపసముదాయంలో దక్షిణ చివరనున్న షికోకూద్వీపానికి మధ్యయూపన విమానాశ్రయానికి చేరవలో యీ ప్రమాదం సంభవించినట్లు జపాన్ అధికార వార్తాసంస్థ తెలియజేసింది.

ప్రయాణీకులు మొత్తం మృతి చెందినట్లు భావించడము తున్నది.

రెండు ఇజ్రాయిల్ విమానాల కూల్చివేత

లండన్, నవంబర్ 13

జోర్డాన్ నేడు తన భూభాగంపై దాడికి వచ్చిన రెండు ఇజ్రాయిల్ యుద్ధ విమానాలను కూల్చివేసి, మరొకదానిని దెబ్బతీసింది. ఈ విమానం ఎక్కడో కూలిపోయి వుండవచ్చునని భావించబడుతున్నది.

ఈ విమాన యుద్ధంలో ఉభయపక్షాలు ఎవరికివారు తాము గెల్చినట్లు చెప్పుకొంటున్నారు. ఒక జోర్డాన్ యుద్ధ విమానాన్ని కూల్చివేసి తమ విమానాలన్నీ సురక్షితంగా తిరిగి వచ్చినట్లు ఇజ్రాయిల్ అధికారులు చెప్పుకొంటున్నారు.

టెల్ అవీవ్‌కు దక్షిణంగా 60 మైళ్ల దూరంలో ఇజ్రాయిల్, జోర్డాన్ సరిహద్దుపై నిన్న జరిగిన నిర్లక్ష్యదర్యలకు ప్రతిగా నేడు దాడిచేయడానికి వెళ్ళిన ఇజ్రాయిల్ సైనిక బలగాలపై జోర్డాన్ యుద్ధ విమానాలు దాడిచేసినట్లు ఇజ్రాయిల్ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడు టెల్‌అవీవ్‌లో ఆరోపించారు.

ఈ పోరాటంలో ఉభయ పక్షాలకూ చెందిన శతఘ్ని దళాలు టాంకు దళాలు, వైమానిక, కాల్బల దళాలు సైతం పాల్గొన్నాయి. జోర్డాన్ బలగాలు సామూ గ్రామం వద్ద ఇజ్రాయిల్ బలగాలను భారీ ఎత్తున నష్టపరిచి త్రిప్పి కొట్టాయి.

ఈ సంఘర్షణ సమరం దాదాపు 45 నిముషాలపాటు కొనసాగిందని అమ్మాన్ రేడియో ప్రకటించింది.

స్థానికకాలమానం ప్రకారం నేటి ఉదయం 8 గంటలకు ఈ పోరాటం విరమింపబడిందని, జోర్డాన్‌లోని కెహనాలెంలో ఐ.రా.స ప్రతినిధి ప్రకటించారు.

రాజధాని శివారు రైలు బళ్ళ రాకపోకల పునరుద్ధరణ

హైదరాబాద్, నవంబరు 14

సికింద్రాబాద్-బోలారమ్, సికింద్రాబాద్-పలక్‌నామాల మధ్య రైళ్ల రాకపోకలు నవంబరు 14 వ తేదీ నుంచి మళ్లీ యథాప్రకారం సాగుతాయని నేడిక్కడ అధికార రీత్యా ప్రకటించారు.

విజయవాడలో విద్యాలయాల పునః ప్రారంభం

విజయవాడ, నవంబరు 14

విశాఖ ఉక్కుఫ్యాక్టరీ ఆందోళన సందర్భంగా గత నెలలో 21 వ తేదీన విజయవాడలోని విద్యార్థులు సమ్మె ప్రారంభించిన పలితంగా అప్పటినుంచి నిన్నటి వరకు మూతబడ్డ విద్యాలయాల కార్యకలాపాలు నేడు తిరిగి ప్రారంభమయ్యాయి.

సమ్మెను తాత్కాలికంగా విరమిస్తూ నిన్నసాయంత్రం విద్యార్థి యూనియన్ల ప్రతినిధుల సమావేశం నిర్ణయించిన విషయం పాఠకులకు విదితమే.

నేడు విద్యార్థులు తిరిగి తమ తమ తరగతులకు హాజరుకావడంతో విద్యాలయాలలో యథాపూర్వ పరిస్థితి నెలకొన్నది.

గత 15 రోజులుగా విద్యార్థులు లేక మూగవోయిన విద్యాలయాలు నేడు విద్యార్థులు హాజరు కావడంతో కళకళలాడుతున్నాయి.

నవంబరు 21 యం. బి. బి. యస్. ప్రాక్టికల్ పరీక్షలు

విశాఖపట్నం, నవంబర్ 14

మొదటి, రెండవ, ఆఖరి సంవత్సరం యం. బి. బి. యస్. పరీక్షలో, మిగిలిపోయిన, సబ్జెక్టులకు ప్రాక్టికల్ పరీక్షలు, నవంబర్ 21 న గుంటూరు, కాకినాడ, విశాఖపట్నంలలో జరుగుతాయి. ఆయా ప్రాంతాలలో, విద్యార్థులు, ప్రాక్టికల్ పరీక్షలకు హాజరు కావలసిందిగా, ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రార్ శ్రీ వి. వి. వి. శేషగిరి తెలియచేశారు.

సోవియట్‌లో భారత చలన చిత్రోత్సవం

న్యూఢిల్లీ, నవంబరు 13

సోవియట్ యూనియన్‌లో భారత చలనచిత్రోత్సవం నవంబరు 15 వ తేదీ నుండి జరుగుతుంది. ఆ ఉత్సవం మొదట మాస్కోలోను, తర్వాత లెనిన్‌గ్రాడ్, బాకూ, మిన్స్క్ పరొకటట్టణంలోను జరుగుతుంది.

కేంద్ర సమాచారశాఖ డిప్యూటీమంత్రి శ్రీమతి నందినీశతపథి నాయకత్వం క్రింద చలన చిత్రోత్సవంలో పాల్గొనే సినిమాల ప్రొడ్యూసర్లు, దర్శకులు, ఆర్టిస్టుల ప్రతినిధి వర్గం వెళుతుంది.

ఈ చలనచిత్రోత్సవంలో మళయాళి చిత్రం చెమ్మీన్, హిందీచిత్రాలు షహీద్, భూపీ పేరీజిందగీ, ఆర్జూ, బెంగాలీచిత్రం అతిథి, తెలుగు చిత్రం పండంటిమనుషులు, మరో ఆరు వార్తాచిత్రాలు ప్రదర్శింపబడతాయి.

ప్రతినిధి వర్గంలో శ్రీపరుచూరి బి. వి. రాఘవాచార్, జమున, శ్రీయుతులు రాజేంద్రకుమార్, రాయుకరియాత్, బాబు, కేవల్ పి, కాళ్యప్, రామానందసాగర్‌లు వున్నారు. నవంబరు 15 ఉదయం ప్రతినిధివర్గం ఢిల్లీనుండి బయలుదేరుతుంది.

సాంస్కృతిక మార్పిడి కార్యక్రమం క్రింద మార్చి-ఏప్రిల్ మాసాల్లో సోవియట్ చలనచిత్రోత్సవం ఢిల్లీ, బొంబాయి, మద్రాసు, హైదరాబాద్, లక్నో నగరాల్లో జరిగింది.

ఐ.రా.స, నవంబరు 13

ఐ.రా.స.లో చైనా ప్రాతినిధ్య సమస్యను పరిష్కరించాలనే నెపంతో "రెండు చైనాల" సూత్రం ప్రాతిపదికపై ఒక తీర్మానాన్ని ఐ.రా.స. లో ఒప్పించడానికి కెనడా ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తున్నది.

కేరళవిద్యుత్‌బోర్డు ఉద్యోగుల ప్రత్యక్ష కార్యాచరణ

నవంబరు 14 నుండి సత్యాగ్రహాలు డిశెంబరు 6 నుండి నిరవధిక సమ్మె

కొట్టాయం, నవంబరు 13

వచ్చే డిసెంబర్ 6 అర్ధరాత్రి నుండి కేరళరాష్ట్ర విద్యుత్‌బోర్డుకు చెందిన 76 తరగతులకు సంబంధించిన 5 వేల మంది కార్యవర్గ ఉద్యోగులు, నిరవధిక సమ్మెను ప్రారంభిస్తారు.

ఈ విషయాన్ని పై ఉద్యోగుల సంస్థకు చెందిన ఒక ప్రతినిధి చెప్పారు. సమ్మెకు 95 శాతం ఉద్యోగులు సుముఖంగా వున్నట్లు నవంబర్ 9 న జరిపిన సమ్మె బ్యాలెట్లో వెల్లడయిందని అన్నారు.

వేతనాలు జాతీయ పద్ధతులలో పెంచాలనీ, బోనసచట్టం ప్రకారం, బోనసు యివ్వాలనీ, జీవనవ్యయ సూచీకో కరువు భత్యం జోడించాలనీ, ఒక సంవత్సరం సర్వీసు వున్నవారికి, ఉద్యోగం శాశ్వతం చేయాలని, తదితర డిమాండ్లపై గత జూలై 21 న ఒక మెమొరాండాన్ని విద్యుత్‌బోర్డుకు సమర్పించారని ఆయన అన్నారు.

సమ్మెను ప్రారంభించడానికి, ముందు, తాము జరపనున్న ఆందోళనను వివరిస్తూ ఆయన, నవంబరు 14 నుండి 10 రోజుల పాటు, విద్యుత్‌బోర్డు కార్యాలయం ముందు, రోజూ 300 మంది ఉద్యోగులు రోజూ సత్యాగ్రహం జరపుతారనీ, నవంబరు 18 నుండి, 23 వరకు సూపర్నెంటింగ్ యింజినీర్ కార్యాలయం ముందు, రోజూ, 5 మంది ఉద్యోగులు సత్యాగ్రహం చేస్తారనీ, నవంబరు 21 నుండి, ఎగ్జిక్యూటివు యింజనీరు కార్యాలయం ముందు మూడు రోజుల పాటు సత్యాగ్రహం చేస్తారని చెప్పారు.

డిసెంబరు 1న డీజిల్ నిరాకరణను పాటించాలని నిశ్చయించామని గూడా ఆయన చెప్పారు. డిసెంబరు 3, 4,5 సామూహిక సెలవుల పెట్టి, జరుపుతారని, డిసెంబరు 3న, విద్యుత్‌బోర్డు ముందు,సామూహిక నిరాహార వ్రతం చేస్తామని అన్నారు

ఈ సందర్భంలో ప్రత్యేకించి ప్రమాణ స్వీకారం వుండదు

గత సోమవారం నాడు హోంమంత్రి శ్రీ నందా రాజీనామా చేసినప్పటినుండి మంత్రివర్గ మార్పులగురించి శ్రీమతి ఇందిరా గాంధీ ప్రతినిత్యమూ తన సీనియర్ మంత్రులతోనూ, కాంగ్రెస్‌పార్టీ నాయకులతోనూ సమాలోచనలు సాగిస్తూనేవున్నారు.

రాష్ట్రపతితో శ్రీ కామరాజ్ భేటీ

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్ నేడిక్కడ రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి రాధాకృష్ణన్‌ను కలుసుకొని ఒక గంటకు పైగా చర్చలు జరిపారు.

అనంతరం ఆయన ప్రధాన మంత్రిని కలుసుకొని 45 నిమిషాలపాటు చర్చించారు. మంత్రివర్గ కూర్పులో మార్పులు గురించి ఈ చర్చలు సాగాయి.

ఎన్నికల పరకు మార్పులుండబోవట

వచ్చే సాధారణ ఎన్నిక లన్నింటవరకు కేంద్ర మంత్రివర్గంలో మార్పులు చేసే అవిప్రాయమేమీ లేదని అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తున్నది.

హోం మంత్రిగా, చవన్‌ను నియమించడంపట్ల, మైనారిటీల అభ్యంతరాలు వచ్చాయనీ, అయితే యీ అభ్యంతరాలు అంత తీవ్రమైనవి, చెప్పేగాదని యీ వర్గాలవారు తెలుపుతారు. గోవా సమస్య మహారాష్ట్ర మైనారిటీ సరిహద్దు సమస్యలపై మైనారిటీ ఆందోళన చెందుతున్నదని తెలుస్తున్నది.

గోవా, మైసూరు, మహారాష్ట్ర సరిహద్దు సమస్యపై మరాఠీ మధ్యమైన నిర్ణయాలు చేసవలసివస్తే, తాను ప్రధాన మంత్రితో సమాలోచిస్తానని, చవన్ చెప్పినట్లుగా తెలుస్తున్నది. ఈ హోం మైనారిటీ సంఘాలు తెలియచేశారనుగా తెలుస్తున్నది.

కేంద్ర మంత్రివర్గంలో శాఖల మార్పిడి

హోంమంత్రిగా చావన్; రక్షణమంత్రిగా స్వరణ్‌సింగ్; విదేశాంగమంత్రిగా చాగ్లా

న్యూఢిల్లీ, నవంబరు 13

కేంద్ర హోంమంత్రిగా శ్రీ వై. బి. చవన్, విదేశాంగ మంత్రిగా శ్రీ యం. సి. చాగ్లా; రక్షణమంత్రిగా స్వరణ్‌సింగ్‌లు నియమించబడినట్లు రాష్ట్రపతి భవనం నుండి నేటి రాత్రి ఒక ప్రకటన వెలువడింది.

శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహమ్మద్ విద్యాశాఖామంత్రిగా నియమితులైనారు. ప్రస్తుతం హోం మంత్రిత్వశాఖలో సహాయమంత్రిగా ఉన్న శ్రీ జైసుఖ్‌లాల్ హాథీ రక్షణ మంత్రిత్వశాఖ సహాయమంత్రిగా నియమించబడినారు.

ఈ మార్పుల గురించి ఇక నుండి డా॥ కె. ఎల్. రావు జలవిద్యుత్‌శాఖను పూర్తి బాధ్యత వహిస్తారు.

ప్రధాని సలహా గురించి కేంద్రమంత్రి వర్గంలో రాష్ట్రపతి ఈ మార్పులు చేసినట్లు ఈ నత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ మార్పులు తక్షణమే అమలులోకి వస్తాయి. ప్రస్తుతం మంత్రివర్గంలో వున్న వారి మధ్య శాఖల పునర్విభజన గురించి ఈ సందర్భంలో ప్రత్యేకించి ప్రమాణ స్వీకారం వుండదు

గత సోమవారం నాడు హోంమంత్రి శ్రీ నందా రాజీనామా చేసినప్పటినుండి మంత్రివర్గ మార్పులగురించి శ్రీమతి ఇందిరా గాంధీ ప్రతినిత్యమూ తన సీనియర్ మంత్రులతోనూ, కాంగ్రెస్‌పార్టీ నాయకులతోనూ సమాలోచనలు సాగిస్తూనేవున్నారు.

రాష్ట్రపతితో శ్రీ కామరాజ్ భేటీ

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్ నేడిక్కడ రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి రాధాకృష్ణన్‌ను కలుసుకొని ఒక గంటకు పైగా చర్చలు జరిపారు.

అనంతరం ఆయన ప్రధాన మంత్రిని కలుసుకొని 45 నిమిషాలపాటు చర్చించారు. మంత్రివర్గ కూర్పులో మార్పులు గురించి ఈ చర్చలు సాగాయి.

ఎన్నికల పరకు మార్పులుండబోవట

వచ్చే సాధారణ ఎన్నిక లన్నింటవరకు కేంద్ర మంత్రివర్గంలో మార్పులు చేసే అవిప్రాయమేమీ లేదని అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తున్నది.

హోం మంత్రిగా, చవన్‌ను నియమించడంపట్ల, మైనారిటీల అభ్యంతరాలు వచ్చాయనీ, అయితే యీ అభ్యంతరాలు అంత తీవ్రమైనవి, చెప్పేగాదని యీ వర్గాలవారు తెలుపుతారు. గోవా సమస్య మహారాష్ట్ర మైనారిటీ సరిహద్దు సమస్యలపై మైనారిటీ ఆందోళన చెందుతున్నదని తెలుస్తున్నది.

గోవా, మైసూరు, మహారాష్ట్ర సరిహద్దు సమస్యపై మరాఠీ మధ్యమైన నిర్ణయాలు చేసవలసివస్తే, తాను ప్రధాన మంత్రితో సమాలోచిస్తానని, చవన్ చెప్పినట్లుగా తెలుస్తున్నది. ఈ హోం మైనారిటీ సంఘాలు తెలియచేశారనుగా తెలుస్తున్నది.

బాలల చలనచిత్రోత్సవానికి ప్రధాని సందేశం

న్యూఢిల్లీ, నవంబరు 13

బాలల చలనచిత్ర సంఘం అధ్యర్థాన నవంబరు 14 నుండి దేశవ్యాపితంగా ఏర్పాటు చేయబడుతున్న బాలల చలనచిత్రోత్సవ సందర్భంగా ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ క్రింది సందేశం యిచ్చారు:

"బాలలను విద్యావంతులుగాచెయ్యడంలో సినిమా అతి శక్తివంతమైన, సంతోషాత్మకమైన సాధనగా ఉపయోగపడుతుంది. అయా పరిస్థితుల్లో అనేక స్వభావాలుకల పాత్రలతో బాలలు సంబంధం కల్పించడం ఫలితంగా, వారు ఆ పాత్రలలో లీనమైపోతారు.

చలనచిత్రాలు మంచి, చెడుపలితాలుకలగజేస్తాయనే విషయం మనందరికీ తెలుసు. అందుచేతనే పిల్లల మనస్తత్వంతో పూర్తిగా పరిచయం గలవారు బాగా ఆలోచించి, అతి జాగ్రత్తగా బాలల సినిమాలను తియ్యాలి.

దేశంలోని వివిధ ప్రాంతాల్లో బాలల చిత్రోత్సవం జరపాలనే ఆలోచన మంచిదే, పిల్లల భావాలను సంఘం, విద్యావేత్తలు అధ్యయనం చేయగలిగేటానికి, భావభవిష్యత్తులో జరిపే కృషికి ఆదేశసూత్రాలు లభించడానికి యీ వోత్సవాలు అవకాశం కలగజేస్తాయి"

గోంబాల్ బాంగ ఒంగారం కేసులో

ప్రధాన నిందితుడు గ్రేసే అర్జెంటా. ఆస్తిని బాంబులు ప్రెసెన్సీ మేజిస్ట్రేటు జప్తు చేశారు.

* * *

జగ్గయ్యపేటలో దుకాణాలు ప్రేలి మెన్న ఒకరు మరణించగా, అనేకమందికి గాయాలు తగిలాయి.

యుద్ధ వ్యతిరేక మహాసభ

(1 వ పేజీ తరువాయి)

వియత్నామ్ ప్రజలకు అందిందదానికి సోవియట్ యూనియన్ కృతనిశ్చయమైవుంది అని ఆయన చెప్పారు.

సోవియట్ యూనియన్, ఉత్తర వియత్నాం మధ్య యిటీవల కుదిరిన ఒప్పందంలో యీ విషయం నిర్దిష్టంగా పేర్కొనబడింది అని చెబుతూ, ఒప్పందంలోని కొన్ని వివరాలను ఆయన తెలియపరిచారు.

కొత్త యుద్ధకూటమి సృష్టి

అమెరికాఆధ్వర్యాన యిటీవల మనీలాలో జరిగిన 7 రాజ్యాల సభను ప్రస్తావించి, అప్రతిష్టపాలైన ఆగ్నేయాసియా సైనిక కూటమిస్థానే ఆసియాలో మరో కొత్తదురాక్రమణ కూటమి యేర్పాటుకు అమెరికా యత్నిస్తున్నది అని చెలిసెవ్ చెప్పారు.

'సంకుచిత జాతీయవాదం పోవాలి'

గాంధి శాంతి ఉద్యమ ప్రతినిధి, పార్లమెంటుసభ్యుడుఅయిన శ్రీరామచంద్ర ప్రసంగిస్తూ అన్నిదేశాల, అన్నిజాతుల ప్రజలు సంకుచిత జాతీయ మనస్తత్వాన్ని విసర్జించాలనీ, అంతర్జాతీయ దృష్టిని పెంపొందించుకోవాలనీ చెప్పాడు.

నెహ్రూకు జోహార్లు

కీ॥ శే॥ పండిత జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినోత్సవ సందర్భంగా ఈ మహాసభలో పాల్గొంటున్న ప్రతినిధులందరూ ఆయనకు జోహార్లు సమర్పించారు.

నెహ్రూ జయంతి సందర్భంగా మహాసభ ప్రతినిధులు నేటి సాయంత్రం ప్రత్యేక సమావేశం జరిపారు. ప్రపంచ బాలల శాంతికోసం నెహ్రూ తన జీవితకాలంలో చేసిన శాంతి కృషిని ఈ సమావేశంలో శ్లాఘించారు.

అరబ్‌లీగ్ ప్రతినిధి డా. క్లోవిస్ మాక్సేర్ ప్రసంగిస్తూ ప్రపంచశాంతి ఉద్యమం కొనసాగించే శాంతిమోహరు నెహ్రూకు శ్రద్ధాంజలి సమర్పించ

కొట్టాయంలో భారీ వర్షాలు

కొట్టాయం, నవంబరు 12

భారీవర్షాలవల్ల సంభవించిన వరదలవల్ల జిల్లాలోని 7 వేల ఎకరాల పంట భూములు ఇంతవరకు నీటిలోనే మునిగివున్నాయని ఆ నీటిని ఒక వారం రోజుల్లో గనక తోలగింపనట్లయితే పంట పూర్తిగా నాశనమౌతుందని అసిస్టెంటు కలక్టరు శ్రీ ఆర్. బి. వరక్ పి. టి. ఐ. ప్రతినిధికి చెప్పారు.

SINDOL
POWDERS
TABLETS
BALM
సిండాల్
పౌడర్లు, టాబ్లెట్లు, బామ్
నొప్పులు, వాపులు,
తలనొప్పి, జలుబుకు
శీఘ్ర నివారిణి
ASEPTICUS CO.
G.P.O. BOX-560 BOMBAY-1

టెండరు నోటీసు

1.12.1966 నుంచి 30.9.1967 వరకు దిగువ తెలియ పర్చబడినవి సప్లయి చేయుటకు సీలుచేసిన టెండర్లు, వార్డెన్, ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ హాస్టల్స్ (నాన్తుకాంపస్) వారిచే కోరబడుచున్నవి.

1. వంట చెరకు.
2. పాలు.
3. నేయి.
4. విస్తరాకులు.
5. పప్పులు, మిరపకాయలు, చింతపండు.
6. (ఎ) ఎముకలు లేని మాంసం (బి) ఎముకలతో మాంసం. (సి) చికెన్ డ్రస్డ్.
7. చేపలు.
8. కోడిగ్రుడ్లు.
9. కూరగాయలు.
10. ఇంగ్లీషు కూరగాయలు.

టెండర్లు 25.11.1966 సాయంత్రం 4 గంటల వరకు హాస్టలు ఆఫీసులో తీసుకోబడును.

వివరములతో కూడిన షెడ్యూళ్ళు మరియు వరతులకు రు. 1.50 పై. చెల్లించి హాస్టలు ఆఫీసు నుండి పొందవచ్చును.

డి. సీతాపతిరావు,
వార్డెన్
ఇంజనీరింగ్ హాస్టల్స్
ఆంధ్ర యూనివర్సిటీ, వాల్తేరు.

తిరుమల - తిరుపతి దేవస్థానములు, తిరుపతి

R.O.C. No. Adv. 21/EE/66 D. 2-11-66.

టెండరు నోటీసు

ఈ దిగువ తెల్పిన పనులకు తిరుపతి, తిరుమల తిరుపతి దేవస్థానముల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గారిచే సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, టి. టి. దేవస్థానములు, తిరుపతి గారికి 23—11—1966 సాయంత్రం 3 గంటల లోపున చేరునట్లు పంపవలెను. టెండరు డాక్యుమెంట్లు వాటి ఖరీదు స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాలోగాని, ఆంధ్ర బ్యాంక్ లిమిటెడ్‌లో గాని చెల్లించి చలానాను హాజరుపెట్టి, తిరుపతి టి.టి. దేవస్థానముల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గారి వద్దనుంచి టెండరు తీసుకొనుటకు నిర్ణయించబడిన కడపటి తేదీకి పూర్వము ఏ పనికినయినను టెండరు పొందవచ్చును. ఏ టెండరునుగాని, అన్నిటినిగాని ఎట్టి కారణములను తెల్పకయే నిరాకరించు హక్కును టెండరు అంగీకరించు అధికారి రిజర్వు చేసుకొని యున్నారు.

క్రమ సంఖ్య	పని పేరు	పనియొక్క విలువ	ధరావతు సొమ్ము డిపాజిటు	పని పూర్తి చేయవలసిన కాలము	టెండరు ఫారము వెల
		రు.	రు.		రు.
1.	టెండరు నెం. 94 తిరుపతి యందు అలిపిరి దగ్గర 'ఏ' టైప్‌క్వార్టర్ల 4 టెనెమెంట్లలో బ్లాక్ నెం. 4 నిర్మాణము.	64400/-	1560/-	6 నెలలు	10/-
2.	టెండరు నెం 95. తిరుపతి యందు 2వ సత్రం దగ్గర ఔట్‌స్కర్టులో 4 టెనెమెంటు గల 'బి' టైప్ క్వార్టర్ల బ్లాక్ నెం. 7 నిర్మాణము	51400/-	1235/-	6 నెలలు	10/-
3.	టెండరు నెం. 96 టికోబ్లాక్ నెం. 8 నిర్మాణము.	51400/-	1235/-	6 నెలలు	10/-
4.	టెండరు నెం. 97 తిరుమల, ATC ఫేరియూలో కాటేజ్ నెం. 36 నిర్మాణం.	20000/-	500/-	6 నెలలు	5/-
5.	టెండరు నెం. 98 తిరుమల, ATC ఫేరియూలో కాటేజ్ నెం 33 నిర్మాణం.	20000/-	500/-	6 నెలలు	5/-
6.	టెండరు నెం. 99 తిరుమల. ATC ఫేరియూలో కాటేజ్ నెం. 43 నిర్మాణం.	20000/-	500/-	6 నెలలు	5/-

[సం] ఎస్. చెంచ్ రాజు,
ఫర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

డేవిస్ కప్ డబుల్స్‌లో పశ్చిమజర్మనీ గెలుపు

న్యూఢిల్లీ, నవంబరు 13

ఈ రోజు ఢిల్లీలో జరిగిన డెవిస్‌కప్ ఇంటర్‌జోన్ సెమీఫైనల్సులో జర్మనీజట్టును చెందిన బంబర్స్, బర్జింగ్‌లు భారత జట్టుకు చెందిన ప్రేమ్‌జిత్ లాల్, జైదీప్‌ముఖర్జియాలను 6-1, 10-8, 6-4 స్కోరుతో ఓడించారు.

ఇప్పటికి భారత్ రెండు ఆటలను, పశ్చిమ జర్మనీ ఒకఆటను గెలుచుకున్నవి. రేపు జరిగే రెండు రివర్స్ సింగిల్స్‌లో ఫలితాలను నిర్ణయిస్తారు.

ముందు ప్రకటించినట్లుగాక రెండు జట్లలోని ఆటగాండ్రలోను మార్పులు జరిగాయి. హెరాల్డు స్థానంలో బుకెర్, రామనాథ్ కృష్ణన్ స్థానంలో ముఖర్జీయాలు ఆడారు.

డేవిస్‌కప్ రివర్స్ సింగిల్స్‌లో జైదీప్ ముఖర్జియా విజయం

న్యూఢిల్లీ, నవంబరు 14

డేవిస్‌కప్ ఇంటర్‌జోన్ సెమీఫైనల్సు రివర్సు సింగిల్స్ పోటీ తరోజు 12 గంటల నుండి ప్రారంభం అయినవి. జైదీప్ ముఖర్జియా, బంబర్గను 6-4, 8-6, 8-6, 6-3 స్కోరుతో ఓడించారు.

ఇప్పటికి భారత్ పశ్చిమ జర్మనీపై 3-1 ఆధిక్యతను సంపాదించింది.

కేరళ బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో తిరువనంతపురం గెలుపు

ఎర్నాకుళం, నవంబరు 13

11 వ కేరళ రాష్ట్ర బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పైనల్సు పోటీలలో గత ఆరు సంవత్సరములనుండి గెలుస్తున్న అలెప్పీ జిల్లా జట్టును తిరువనంతపురంజిల్లా జట్టు ఈ సంవత్సరం ఓడించి విజయం సాధించింది.

తిరువనంతపురం జట్టు 81 పాయింట్లు, అలెప్పీ జట్టు 71 పాయింట్లు సంపాదించుకున్నవి.

స్త్రీల పోటీలలో కొట్టాయం జిల్లా 8 పాయింట్లు సంపాదించి ఛాంపియన్‌షిప్‌ను గెల్చుకొన్నది. త్రిచూర్ జిల్లా 8 పాయింట్లు సంపాదించి 2 వ స్థానం పొందారు.

హైద్రాబాద్ - ఆంధ్ర రంజీట్రోఫీ పోటీ

అనంతపూర్, నవంబరు 13

ఇక్కడ సంజీవరెడ్డి స్టేడియంలో జరుగుతున్న రంజీట్రాఫీ పోటీలలో ఆంధ్ర హైద్రాబాదు జట్లమధ్య పోటీ డ్రా అయింది.

ఈ రెండవరోజు ఆటలో ఆంధ్ర 73 పరుగులు చేసింది. హైద్రాబాద్ జట్టు 5 వికెట్లు నష్టానికి 197 పరుగులు చేసింది.

కేరళ - ఆంధ్రల మధ్య విజయవాడలో రంజీట్రోఫీ పోటీలు

తిరువనంతపురం, నవంబరు 13

రంజీ పోటీలో ఆంధ్ర, హైద్రాబాద్‌లమధ్య కేరళజట్టు ఆడనున్నట్టు ఈరోజు ప్రకటించారు. ప్రదాయమేద ఆడిన 14 మంది ఆటగాండ్రలో ఒకరు మారుతున్నాడని తెలిపారు.

కేరళ-ఆంధ్ర టీములపోటీ విజయవాడలో నవంబరు 11, 20, 21 తేదీలలో జరుగుతుంది. కేరళ-హైద్రాబాద్‌లమధ్య పోటీ సిరిపురంలో నవంబరు 24, 25, 26 తేదీలలో జరుగనున్నది.

ఆల్కాలాయిడ్స్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన

కేంద్ర ఆర్థికమంత్రిచే మధ్యప్రదేశ్‌లో

నీముచ్ (మధ్యప్రదేశ్), నవంబరు 12

ఇక్కడ కొత్తగా నిర్మిస్తున్న ఆల్కాలాయిడ్స్ ఫ్యాక్టరీకి, కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ సి.డి.దేశ్‌ముఖ్ నే డిక్కడ శంకుస్థాపన చేశారు. ఈ ఫ్యాక్టరీని, కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నది. ఇక్కడ లభ్యమయ్యే నల్లమందును దీనికి ముడిపదార్థంగా ఉపయోగిస్తారు.

ఈ సందర్భంగా యేర్పాటు చేయబడిన సభలో ఆయన ప్రసంగిస్తూ యీ ఫ్యాక్టరీ వల్ల దేశంలోని అవసరాలతీరడమే కాకుండా విదేశీ మారక ద్రవ్యాన్ని గూడా సంపాదించగలదని చెప్పారు.

ఈ ఫ్యాక్టరీకి 53 లక్షల రూపాయలు ఖర్చవుతుంది. కొడైన్ మొదలగు మందులను ఉత్పత్తి చేస్తుంది.

కర్రీ వ్యాపారం చేసినందుకు మద్రాసులో శంకరన్ కానంబిసాల్ అనే వ్యక్తికి మద్రాసులో ఆరు మాసాల శిక్ష విధించారు.

అనుచిత వైఖరి

(2 వ పేజీ తరువాయి)

ఆయనకు శ్రీ ఉద్దరాజు రామం అల్లూరి సత్యనారాయణరాజులు పూర్తి తోడ్పాటు ఇచ్చారు. ఇంతా చేస్తే 180 మందితో సమావేశం జరిపారు. కమ్యూనిస్టుపార్టీ తరువాత ఆ ప్రాంతానికి చెందిన జనరల్‌బాడీని సమావేశపర్చింది. సుమారు 800 మంది పార్టీ సభ్యులు, సానుభూతిపరులు హాజరైనారు. అయినా ఆసీటునుకూడా వారుకోరుకూ వున్నారంటే దానికి కారణం ఉహించడం కష్టం కాదు. కమ్యూనిస్టుపార్టీకి బలమైన ఒక సీటును ఏదో విధంగా వారికి లేకుండాచేయాలనే దురుద్దేశం తప్ప మరొకటి కాదు.

వైఫల్యానికి కారకులెవరు ?

ఈ జిల్లాలో ఉభయపార్టీలమధ్య సబబైన ఒడంబడిక జరగాలని, అది రాష్ట్ర స్థాయిలో ఒడంబడికకు నాందిగా వుండాలని మా జిల్లా కమిటీ యత్నం. కమ్యూనిస్టుపార్టీ అంతరంగిక దర్పులలోను ఆ తర్వాత హర్నిస్టుపార్టీ వారితో జరిపిన సంభాషణల్లోను పోటీచేయగల 10 సీట్లలోను చెరి అయిదూ పోటీచేయడానికైనా అంగీకరించాలనుకున్నాం. రాష్ట్ర స్థాయిలో దరిమిలా జరిగిన దర్పులలో ఈవిషయాన్ని శ్రీ సంకు అప్పారావుగారు వారికి సూచించారు. ఈ విషయం ఆ పార్టీ వారికి తెలుసు. గతంలో పోటీచేసిన రెండు పార్లమెంటు స్థానాలలో ఏ ఒకటి తీసుకున్నా అభ్యంతరం లేదన్నాం. గతంలో పోటీచేసిన పది అసెంబ్లీ నియోజక వర్గాలలో చెరి ఐదు స్థానాలను తీసికుందాం అనే ప్రతిపాదన తిరస్కరించడం ఉభయ పార్టీల సభ్యులు, సానుభూతిపరుల దృష్టిలో బే సబబుగా ఉంటుందని గ్రహించిన మార్క్సిస్టు పార్టీవారు గెలిచిన ఐదు సీట్లకే చర్చ పరిమితం చేసి రాజీ భగ్నపరిచారు. ఐదు సీట్లలో తాము రెండే కోరుతున్నట్లు చూపించాలని మొత్తం పది స్థానాలనుగురించి చర్చించాలన్నదానిని తిరస్కరించారు. కమ్యూనిస్టుపార్టీ ఇంత ఉదారంగా వున్నా త్యాగాన్ని ప్రదర్శించినా దానిని కాలదన్నిన మార్క్సిస్టు పార్టీవారు ప్రతికలకెక్కి అసత్యాలను ప్రచారం చేయడంలోగల అంతర్యం విజ్ఞులందరికీ తేలిగ్గా అర్థం కాగలదు.

శ్రీ సుందరయ్య ప్రకటన

మార్క్సిస్టు పార్టీ అఖిలభారత కార్యదర్శి శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య భోపాల్‌లో 6-11-66 న పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఆంధ్రలో కమ్యూనిస్టుపార్టీలో రాజీ కుదుర్చుకునే అవకాశాలు లేవని ప్రకటించారు. వారి అనుయాయుల ప్రవర్తన యిందుకు చిన్నదిగా ఎందుకుంటుంది? సుందరయ్యగారి యొక్క, ఆ పార్టీవారియొక్క లక్ష్యం అందరూ ఎరిగినదే. ఆంధ్రప్రదేశ్‌లోను, మన జిల్లాలోను పోటీ పార్టీయే మెజారిటీ పార్టియని, వాస్తవానికి విరుద్ధంగా నిరూపించాలని తమ శక్తియుక్తులన్నీ ప్రదర్శిస్తున్నారు. దీనికి అనుగుణ్యంగా యుండేనే రాజీ పడతారు. లేకపోతే నేరాన్ని కమ్యూనిస్టుపార్టీమీద త్రోయడానికి ప్రయత్నిస్తున్నారు.

ఉభయపార్టీలమధ్య సంభాషణలు ఆ పార్టీవారి వైఖరివల్లనే విఫలమైనట్లు స్పష్టంగానే కనిపిస్తుంది. కమ్యూనిస్టుపార్టీ మీద నిందమోపేయడం, ఆంధ్ర ముఖ్యమంత్రిని ఈ సందర్భంలో తడపటం అనుచితం. ముఖ్యమంత్రి గ్రూపుతో కమ్యూనిస్టు పార్టీ ముందే ఒడంబడిక జరిగిందని వ్రాశారు. దీనికి ఆధారంగా జిల్లాపరిషత్ ఎన్నికల్లో కమ్యూనిస్టుపార్టీ బలపరచిన అభ్యర్థియైన శ్రీ హరిబాబు ముఖ్యమంత్రి వర్గానికి చెందినవాడు కనుక ముఖ్యమంత్రితోనే కమ్యూనిస్టు పార్టీని ముడిపేస్తే బాగుంటుందని ఉటంకించారు. ఈ అప్రస్తుత విషయం ఎందుకు వ్రాసారో సహృదయులు ఆలోచించాలి.

ఎప్పుడు గోదావరిజిల్లా పరిషత్తు గతంలో జరిగిన ఎన్నికల్లో శ్రీ మూర్తిరాజు గ్రూపుకు చెందిన శ్రీ కనకరాజుగారిని కమ్యూనిస్టుపార్టీ బలపరచింది. గత 2½ సంవత్సరాల జిల్లా పరిషత్ పరిపాలనలోనూ శ్రీ మూర్తిరాజు గ్రూపు కమ్యూనిస్టుపార్టీకి చేసిన వాగ్దానాలను భంగపరచింది. అంతే కాదు. పరిషత్ పరిపాలన పటిష్టంగా జరగలేదు. అధికార దుర్వినియోగం చేసే ఉద్యోగులు పెత్తనం నాగింది. దీనిని అరికట్టటానికై కమ్యూనిస్టుపార్టీ ఎన్ని సన్నాయిలు వారి దృష్టికి తెచ్చినా ఫలితం శూన్యం. చివరకు శ్రీ కనకరాజుగారు చైర్మన్ పదవికి రాజీనామా ఇచ్చారు. కొత్త చైర్మన్‌ను ఎన్నుకోవలసివచ్చింది.

జిల్లా పరిషత్ అధ్యక్షుని కిస్తుక

ఈ సందర్భంలో శ్రీ మూర్తిరాజుగారు తనదిగా చెప్పబడుతూవున్న గ్రూపుకు చెందిన వ్యక్తిని చైర్మన్‌చేయటానికై మంతనాలు జరిపాయ కమ్యూనిస్టుపార్టీనిసంప్రదించడమనాని వేశారుకూడా. జిల్లాలో ఆయనగ్రూపుతోవుంటూ, రాష్ట్రరాజకీయాలలో ముఖ్యమంత్రి గ్రూపుతో లంకెవేసుకున్న శ్రీ గోకరాజు రంగరాజు, వరకాల శేషావతారం వగైరాలు అనుసరించిన పద్ధతులవల్ల సతమతమై తిరిగి కమ్యూనిస్టు పార్టీ తోడ్పాటును అర్థించారు. అప్పటికి ముళ్ళపూడి హరిశ్చంద్రప్రసాద్ శ్రీ మూర్తిరాజుగారి గ్రూపులో ప్రవేశించడం, ప్రముఖ పాత్రధారి కావడం శ్రీ దాట్ల సూర్యనారాయణరాజు తోడ్పాటును స్వీకరించడం, ఏదోవిధంగా మరిముగ్గురు పరిషత్ సభ్యులను నేకరించుకుని శ్రీమూర్తిరాజుగారి గ్రూపునుపెంచి కమ్యూనిస్టుపార్టీతో నిమిత్తం లేకుండా తన అల్లుని పరిషత్ చైర్మనుగా చేయ తలపెట్టడం జరిగింది. ఈ గ్రూపుతో చేరిపోయినాడు శ్రీ దాట్ల సూర్యనారాయణ రాజు.

ప్రముఖ పారిశ్రామికవేత్త, కోటీశ్వరుడైన హరిశ్చంద్రప్రసాద్ శ్రీ మూర్తిరాజుగారి గ్రూపులో కలిశాక ఆ గ్రూపుయొక్క స్వభావంలో వచ్చిన మార్పులను గమనించలేనంత అమాయకులు కాదు మార్క్సిస్టుపార్టీవారు. బహ అ గ్రూపులోనే శ్రీహరిశ్చంద్రప్రసాద్ సరసనేఉండిపోవడానికినిర్ణయించుకోవడంలో గల బలీయమైన కారణాలు వారికే తెలియాలి. ఛైర్మన్ ఎన్నిక 15 వ తేదీన జరిగింది. 12 వ తేదీనాటికే శ్రీ దాట్ల మూర్తిరాజు శ్రీ హరిశ్చంద్రప్రసాదులు ఒకే గ్రూపుగా పుండటానికి భాయమైందని ఆ గ్రూపు నాయకులే రూఢి చేశారు. ఇట్లా తామే ముందుగానే ఒక గ్రూపులో మారిపోయి కమ్యూనిస్టుపార్టీతో సంప్రదించడంలేదని వాపోవడం ఎందుకు? అత్తిలి నియోజకవర్గంలో పోటీచేయాలని తహ తహలాడే శ్రీ దాట్ల ఆ నియోజకవర్గంలోకొత్తగాకలిసిన గణపవరం ఫిర్కాలో శ్రీ మూర్తిరాజుగారి అండదండలు లభిస్తవనే ధీరాసతో ఆ గ్రూపులో చేరిన సంగతి దాచినంతమాత్రాన దాగుతుందా? మార్క్సిస్టుపార్టీవారు సంజీవరెడ్డి మరారు చెందినవారితో ముందుగానే జనరల్ ఎన్నికలు గూర్చి ఏవైనా ఒడంబడికలు చేసుకోలేదనడానికి అవకాశంవున్నదా? వాస్తవం అతి స్పష్టంగా కనిపిస్తూవుంటే కమ్యూనిస్టుపార్టీమీద నిందలు వేయడం ఎందుకు? ఈ రహస్య ఒడంబడికలవల్లనే ఎన్నికల సన్నాహాలను జరిగిన సంభాషణలో వీరు మొండిపై ఖరిని ప్రదర్శించి ఐక్యతకు విచ్ఛిన్నం చేసినట్లు తోస్తూంది.

జిల్లా పరిషత్ చైర్మన్ పదవికి పోటీ చేసిన రెండు గ్రూపులలోనూ ముఖ్యమంత్రి వర్గీయులున్నారు. శ్రీ గోకరాజు రంగరాజు, శ్రీ వరకాల శేషావతారం వగైరాలు ముఖ్యమంత్రి వర్గీయులుగానే వ్యవహరించినట్లు చున్నారు. శ్రీ హరిబాబును బలపరచినవారు మాత్రమే ముఖ్యమంత్రి వర్గీయులు వారు. ఇరువైపులలోను ముఖ్యమంత్రి వర్గీయులుండగా ఒకగ్రూపునే ముఖ్యమంత్రి వర్గీయులనడం ఎందుకూ? గతంలో తాము శ్రీ మూర్తిరాజు గ్రూపులోవున్నట్లు ఇప్పుడుకూడా అదే కొనసాగిస్తున్నట్లు వ్రాయుచున్నారు. శ్రీ దాట్ల సూర్యనారాయణరాజు గతంలో శ్రీ మూర్తిరాజు గ్రూపును ఓటుచేసినట్లు వారు విశ్వసించారా? ఉమ్మడిపక్షంగా ఓటు చేశారని అమూర్తిరాజుపాలించిన సంగతి. శ్రీదాట్లపై విశ్వాసం వుందని సంగతి వారెరుగనిదా? శ్రీ మూర్తిరాజుగారి గ్రూపువారికి, దాట్ల సూర్యనారాయణరాజుకి పెద్ద ఆప్యాయత గతంనుండి వున్నట్లు నటించడం ఎందుకు?

చైర్మన్ పదవికి కమ్యూనిస్టుపార్టీ బలపరచిన శ్రీ హరిబాబుగారు మొగలితు ప్రసంగాయతీ సమితి అధ్యక్షులుగా ఎన్నికవటంలో ఆ పార్టీవారు కూడా తోడ్పడ్డారు. ఆయనతో వారెప్పుడూ విబేధపడలేదు. పరస్పరాలను గురించి అధికంగా మాట్లాడే ఉద్దేశంతులను కోటీశ్వరుడైన శ్రీహరిశ్చంద్రప్రసాద్‌గారి స్నేహహస్తం లభించేపనికి గతం అంతాపరచి హరిబాబుగార్ని పదవి పేరుతో, ఇదివర్గ పోరాటమో లేకవర్గ సామరస్యమో గమనించలేక పోయారా? ఏవో ప్రలోభాలు ఆశించి కొన్ని వర్గాలు తీసికోవడం వాటిని సమర్థించుకోవడానికి ఎదుటి వాళ్ళపై పడడం ఏమినబుద్ధి సహృదయులు గమనించకపోరు.

హరిబాబుగారిని పరిషత్ చైర్మన్‌గా బలపర్చాలని నిర్ణయం తీసుకోడానికి ముందు జరిగిన సంప్రదింపులలో ఏ స్థానాలను ఆ పార్టీకి యిస్తామని కమ్యూనిస్టుపార్టీ చెప్పిందో దానికే కట్టుబడియుండడమే కాక, అప్పుడు కోరిన ఆరు స్థానాలలోను మరియొక స్థానం వి డి చి పెట్టడాన్కి అంగీకరిస్తున్నప్పుడు, ముఖ్యమంత్రితో జరిగిన అంగీకారంమూలంగా సంభాషణలు భగ్నమైనవని శ్రీ నెక్కలపూడి వ్రాయడం అసలు విషయాన్ని మసిపూసి మారేడుకాయగా చిత్రించడం తప్ప మరియొకటి కాదని ఏమాత్రం ఆలోచన యున్నవారైనా తెలిసికోగలరు.

కామ్రేడ్ సంకు అప్పారావుగారేదో ఉద్ధృతంగా ప్రచారం చేశారని శ్రీ నెక్కలపూడి వ్రాశారు. కామ్రేడ్ సంకు చేసినదల్లా సంభాషణలలో ఆ పార్టీ చేసిన ప్రతిపాదన లనుగూర్చి వున్నదున్నట్లు చెప్పడమే. అది ఒక్క అప్పారావుగారే చెప్పారా? అందరూ చెప్పినదదే. అయినా వారు అప్పారావుగారి పేరు మాత్రమే ప్రత్యేకంగా యెందుకు పేర్కొనాలి? ఏదో ఒక వంకను ఆయన పేరెత్తి ఆయనకేదో అభిప్రాయం అంటగట్టాలనే దురుద్దేశ్యంతప్ప మరొక్కటికాదు. పార్టీ ఐక్యంగా వున్నప్పుడు 1962 ఎన్నికలప్పుడే అత్తిలి నియోజకవర్గంలో కామ్రేడ్ సంకు అప్పారావు, శ్రీ దాట్ల సూర్యనారాయణ రాజుకంటే బలమైన అభ్యర్థి యనేది అప్పటి జిల్లాకమిటీలో మెజార్టీ అభిప్రాయం. అయినా ప్రత్యేక పరిస్థితులను పురస్కరించుకుని శ్రీ దాట్లను అభ్యర్థిగా నిర్ణయించడం జరిగింది. ఈ పరిస్థితుల్లో రానున్న ఎన్నికల్లో అత్తిలి నియోజకవర్గంలో కమ్యూనిస్టుపార్టీ పోటీచేస్తే కామ్రేడ్ అప్పారావుగారే అభ్యర్థి అవుతారనే భావంతో ఆయనపై కొన్ని విమర్శన వినాలనే దురాలోచన తప్ప ఆయన వ్యక్తి తేవటానికి మరో కారణం కనిపించదు. ఈ కుయుక్తులు పెద్దమనిషి తరహా అనిపించుకోవు.

సహృదయులకు మనవి

కాంగ్రెస్ గుత్తాధికారాన్ని దెబ్బ గొట్టడానికి, వచ్చే ఎన్నికలు సక్రమంగా వినియోగించుకోవాలంటే ప్రజాతంత్ర ప్రతిపక్షాల మధ్య ఐక్యత సాధించడం అవసరమని కమ్యూనిస్టు పార్టీ భావిస్తున్నది. తదనుగుణంగానే పశ్చిమ గోదావరి జిల్లా కమ్యూనిస్టు సమితి వ్యవహరించింది. కాని ప్రతిపక్షాల మధ్య సత్సంబంధాలు నెలకొనడానికి, ఐక్యత సాధించడానికి విఘాతంకలగిందనడమేమాత్రమైనా పెద్దమనుషులే, ప్రజలకు ద్రోహమే తలపెట్టినవారవుతారు. వారనుసరిస్తూ వున్న పద్ధతులు ప్రతిపక్షాలను బలహీనపరచి కాంగ్రెసు అభ్యర్థులను గెలిపించడానికే తోడ్పడుతాయి. ఆ వార్త అఖిల భారత కార్యదర్శి సుందరయ్య శ్రీ నెక్కలపూడి మరూ ప్రదర్శిస్తూవున్న వైఖరి ఐక్యతా స్ఫూర్తికి పరిహాసంగా నడుస్తూంది. కమ్యూనిస్టు పార్టీపై గుడ్డి ద్వేషంతో సాగించే ఈ పద్ధతులను సహృదయులు గమనించాలని కోరుతున్నాము. సహేతుకమైన కమ్యూనిస్టుపార్టీ సూచనలను బలపరుస్తారని ఆశిస్తున్నాం.

దేశవ్యాపితంగా, సెకండరీ టీచర్ల బైఠాయింపు ప్రదర్శన

డిసెంబర్ 18 న జరుపడానికి నిశ్చయించినట్లు శ్రీ ప్రకాష్ గుప్తా వెల్లడి

కలకత్తా, నవంబరు 13

తమ ఉద్యోగ పరిస్థితులు, దేశ విద్యా విధానం మెరుగుపరచాలని డిమాండ్ చేస్తూ దేశ వ్యాపితంగా, సెకండరీ పాఠశాలల ఉపాధ్యాయులు, అన్ని రాష్ట్రాల రాజధానులలోనూ, యితర ముఖ్య ప్రదేశాలలోనూ, డిసెంబరు 18 న 12 గంటలపాటు, బైఠాయింపు ప్రదర్శన జరుపుతారని, అఖిల భారత సెకండరీ పాఠశాలల ఉపాధ్యాయుల ప్రధాన కార్యదర్శి, శ్రీ రామ్‌ప్రకాష్ గుప్తా నే డిక్కడ పత్రికలవారికి చెప్పారు.

ఉపాధ్యాయుల సహాయ్య, కార్యవర్గ కమిటీ, సమావేశంలో ఈ నిర్ణయం చేశారని ఆయన చెప్పారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న నిర్లక్ష్యవైఖరి ఫలితంగా. దేశంలోని ఉపాధ్యాయులలో నిస్పృహాభావం తలెత్తిందని తమ విద్యా వ్యతిరేక విధానాల కారణంగా ఉపాధ్యాయులు పిల్చాన్ని కోల్పోయారని అన్నారు.

జనవరి 11 న రాష్ట్రాలలోని సెకండరీ పాఠశాలల ఉపాధ్యాయులందరూ సామూహికంగా సెలవులు పెట్టడంగూడా ఈ ఉద్యమంలో భాగమని ఆయన అన్నారు.

తమడిమాండ్లను గుర్తించడానికి రాజకీయ వత్తిడులు ఉపయోగిస్తామని డిసెంబరు అఖరులో రాజస్థాన్‌లో జరిగే ఉపాధ్యాయుల సమాఖ్య వార్షిక మహాసభలో ఈ రాజకీయ వత్తిడుల ప్రభావంపై వివరమైన కార్యక్రమాన్ని తయారు చేస్తామని అన్నారు.

పంతెన కూలి నలుగురి దుర్మరణం

అంబ్‌వెర్స్, నవంబరు 13

ఆంబ్‌వెర్స్, లీజ్‌ల మధ్య ప్రయాణికార్యార్థం నిర్మించబడిన ఒకవంతెన కూలిపోయిన సందర్భంగా నలుగురు మరణించారు. మరి నలుగురు తీవ్రంగా గాయపడ్డారు.

150 మీటర్ల పొడవుగల ఈ వంతెనమీద ఇరువైపులనుంచి 7 కార్లు ఒకేసారి ప్రయాణం చేస్తుండగా ఈ ఘటన జరిగింది. కాలువలో పడిపోయిన ఒక కారులోని ప్రయాణికులు దాని టాపుమీద ఎక్కి వారి ప్రాణాలు రక్షించుకున్నారు.

ఉద్దేశ పూర్వకంగా చైనా యుద్ధ పరిస్థితిని తేబోదని బ్రిటన్

లండన్, నవంబరు 13

పెద్ద యుద్ధానికి దారితీసే పరిస్థితిని చైనా ఉద్దేశ్య పూర్వకంగా సృష్టించుతుందని తాను నమ్మటం లేదని బ్రిటిష్ విదేశాంగ మంత్రి డెవిస్ హెలీ నే డిక్కడ పెర్లిమెంట్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ అన్నారు.

ఏక పక్షంగా క్లిష్ట పరిస్థితిని చైనా ఏమేరకు సృష్టించగలదనే విషయాలలో ఆతిశయోక్తులు సంభవమని ఆయనఅన్నారు.

అమెరికా, బ్రిటన్ల శక్తిసామర్థ్యాలు ఎంత? అనే విషయంతోపాటు, సోవియట్ శక్తి సామర్థ్యాలు ఎంత? అన్న విషయం కూడా చైనా నాయకుల మనస్సులో వుండక తప్పదని చెప్పారు.

ఢిల్లీ ఘటనలపై న్యాయ విచారణకు జనసంఘం డిమాండు

మద్రాసు, నవంబరు 12

ఇటీవల ఢిల్లీలో జరిగిన గోవధ వ్యతిరేక ఆందోళన ప్రదర్శనలపై పోలీసులు జరిపిన అత్యాచారాలపై వెంటనే న్యాయ విచారణ జరపాలని తమిళనాడు జనసంఘ పార్టీ ఒక పత్రికా ప్రకటనలో కోరింది.

గోవధ వ్యతిరేక ప్రదర్శనల సందర్భంలో అర్రెస్టుచేసిన రాజకీయ నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండు చేశారు.

వరదలవల్ల పుదుచ్చేరికి అపారనష్టం

పాండిచ్చేరి, నవంబరు 13

ఇటీవల తుఫాను ఫలితంగా సంభవించిన వరదలలో దెబ్బతిన్న వారికి ధన, వస్తు రూపేణా సహాయ పడవలసినదిగా పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నరు టి. శివశంకర్ వివిధ సంస్థలను, ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు.

ఎంతోమందిని సంరక్షించవలసి వుంది. కావున ప్రభుత్వ సంపదనుండి అంత మొత్తము కేటాయించుట సంభవం కానందున ప్రజ లెల్లరూ సహకరించాలని ఆయన కోరారు.

ఈ వరదలవల్ల దాదాపు నూటికి 50 శాతం ప్రజానీకానికి గృహాలు లేకుండా పోయినవి మరియూ నూటికి 50 శాతం నష్టపడింది.

వరదలతో అనేకరహదారి ప్రయాణాలు ఆగిపోయి, ఒకచోటినుండి మరొకచోటికి సంబంధాలు లేకుండా పోయిందని. ఇంతవరకు అవి పునరుద్ధరింపబడలేదని పుదుచ్చేరి అభివృద్ధి శాఖామంత్రి శ్రీ పి. షణ్ముగం పి. టి. ఐ. విలేకరికి తెలియజేశారు.

గత 50 సంవత్సరాలలో ఇంత పెద్ద వరదలు ఎప్పుడూ సంభవించలేదని కూడా అన్నారు.

షణ్ముగం కేంద్రప్రభుత్వంతో చర్చించటానికి ఈ రోజు ఢిల్లీ బయలుదేరుతున్నారు.

శాంతికి భంగం కలిగించడాన్ని అనుమతించను

హరియానా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ శర్మ వెల్లడి

అంబాలా, నవంబరు 12

హరియానా రాష్ట్రంలో, శాంతికి భంగం కలిగించడానికి, తాను మతతత్వశక్తులనూ, యే ఉద్యమములనూ అవకాశం కల్పించనని హరియానా ముఖ్యమంత్రి శ్రీ భగవత్‌దయాళ్ శర్మ నే డిక్కడ నన్నారు.

ప్రభుత్వ సహకారసంస్థ యేర్పాటుచేసిన ఉత్సవంలో ప్రసంగిస్తూ, ఆయన పంజాబ్ రాష్ట్రాన్ని విభజించడం తనకు అంగీకార యోగ్యం కాకపోయినా, హరియానా ప్రజలు పంజాబ్ రాష్ట్ర విభజనీకరణకు, అంగీకరించారనీ ఆయన అన్నారు.

ఇండోనేషియాకు చైనా నిరసన

హాంకాంగ్, నవంబరు 13

స్వదేశం తిరిగి రావడానికి సమాయత్తమౌతున్న 400 మంది చైనా జాతీయులపై మెడాన్‌లో ఇండోనేషియాలో పొంచివున్న బందిపోటు గూండాలు మారణాయుధాలతో దాడిచేసి 80 మందిని గాయపరచారని, పెకింగ్‌లోని, ఇండోనేషియా, రాయబార కార్యాలయానికి, చైనా, ఒక పత్రం పంపిస్తూ తెలియచేసింది. నవంబరు 9 న జరిగిన ఈ సంఘటన మెడాన్, నైనికాదిశారి ప్రయ